ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 307, పేజీలు : 12 వెల : 6.50


## వారసత్వ రాజకీయ చతురత అలవడని రాహుల్!

డైరీలో ప్రణబ్ ముఖర్జీ రాసిన విషయం తన పుస్తకంలో ప్రస్తావించిన కుమార్తె శర్మిష్ఠ

5లో

ఇసుక, ఐఆర్‌ఆర్ కేసులు:

## చంద్రబాబు బెయిలుపై విచారణ 12కు వాయిదా

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక రవాణా వ్యవస్థలో అక్రమాలకు పాల్పడ్డారన్న అభియోగాలతో సిఐడి నమోదు చేసిన కేసులో విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. చంద్రబాబు సిఎంగా ఉన్న సమయంలో అమలు చేసిన ఇసుక విధానం నేపథ్యంలో అవినీతికి పాల్పడ్డారని సిఐడి ఆరోపిస్తుంది. ఆయనను ఈ కేసులో నిందితుడిని చేస్తూ కేసు నమోదు చేసింది. దీనిపై ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో గత నెలల్లో హైకోర్టు విచారణ నిర్వహించింది. చంద్రబాబును ఉద్దేశపూర్వకంగానే సిఐడి ఈ కేసులో ఇరికించిందని చంద్రబాబు తరపు న్యాయ వాదులు హైకోర్టులో వాదించారు. ఈ క్రమంలో చంద్రబాబుపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు సిఐడీని ఆదేశించింది. ఆ సందర్భంలోనే సిఐడి తరపున వాదనలు విన్పించేందుకు కొంత సమయం కావాలని అడ్వోకేట్ జనరల్(ఏజీ) శ్రీరామ్ కోరారు. దాంతో హైకోర్టు విచారణను నేటికివాయిదా వేసింది. ≫2



కృష్ణా జిల్లాలో నీటమునిగిన వరిపంట



శ్రీకాకుళం జిల్లాలో పంట నష్టాన్ని చూపుతున్న రైతు

# చేతికొచ్చిన పంట నీటిపాలు

- మిచౌంగ్ తుపానుతో రైతులకు భారీ నష్టం
- వాయుగుండంగా బలహీనపడినా తప్పని వర్షాలు
- వేల ఎకరాల్లో మునిగిన పంటచేలు
- చురుకుగా సాగుతున్న సహాయ కార్యక్రమాలు

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** రైతాంగం పాలిటి శాపంగా మిచౌంగ్ తుఫాను విలయతాండవం చేసింది. వరి, పత్తి, పొగాకు, శనగ, మిర్చి, పసుపు, మొక్క జొన్న,అరటి తదితర పంటలకు తీరని నష్టం వాటిల్లింది. పంట నష్టం భారీగా ఉంది. ప్రాథమిక అంచనాలను అనుసరించి దాదాపు రూ. రెండువేల కోట్లకుపైగా పంటనష్టం జరిగి ఉంటుందని అధికారులు, రైతులు అంచనా వేస్తున్నారు. రోడ్లు, విద్యుత్తు స్తంభాలు ఒరగడంతో రవాణా వ్యవస్థకు తీవ్ర ఇబ్బందులతో పాటు, కరెంటు కోత పరిస్థితులు ఏర్పడ్డాయి. పలు గ్రామాల్లో గాఢ అంధకార పరిస్థితులు ఏర్పడాయి. తుఫాను నిన్న బాపట్ల- ఒంగోలుకు సమీపంలో తీరందాటి వాయుగుండంగా బలహీనపడింది. తుఫాను బుధవారం మధ్యాహ్నానికి అల్పపీడనంగా మారి అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ ప్రభావంతో మరో 24 గంటల పాటు కోస్తాంధ్ర, రాయలసీమతో పాటు మన పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడులో పలు ప్రాంతాల్లో ≫2

## గిట్టుబాటు ధరకు ధాన్యం కొంటాం - మంత్రి కారుమూరు

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్త ప్రతినిధి:** తుపాను కారణంగా కురిసన వర్షాలకు దెబ్బతిన్న ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు స్పష్టం చేసారు. ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరకు తేమతో సంబంధం లేకుండా ధాన్య కొనుగోలు చేస్తామన్నారు. ఈ విషయంలో సిఎం జగన్ కచ్చితమైన స్పష్టత నిచ్చారన్నారు. మంత్రి కారుమూరి నాగేశ్వరరావు బుధవారం రాత్రి పెడన, పామర్రు. గూడూరు, మచిలీపట్టణం, బంటుమిల్లి గ్రామాల్లో మిచౌంగ్ తుఫానుతో దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించారు. ఎవ్వరు జరిగిన నష్టం చూసి కంగారు పడవద్దు ధాన్యం ఏ స్థితిలో ఉన్నా కొనుగోలు చేస్తామని స్పష్టం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రారంభించామన్నారు.

అన్‌లైన్ ద్వారా 1,37లక్షల మెట్రిక్ టన్నులు ఆఫ్ లైన్‌ల్లో 1.10లక్షల మెట్రిక్ టన్నులుధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రూ.1070 కోట్లు చెల్లింపులు చేసినట్లు తెలిపారు. రైతులకు కొనుగోలు చేసిన రెండు మూడు రోజుల్లో చెల్లింపులు చేసామన్నారు. ≫2

# పంట నష్టానికి తగిన పరిహారం

## తుఫాన్‌తాకిడికి దెబ్బతిన్న రైతులకు సిఎం జగన్ హామీ

## పరిస్థితిని సమీక్షించిన ముఖ్యమంత్రి

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు ధైర్యంగా ఉండాలి. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని సిఎం జగన్ పునరుద్ఘాటించారు. జరిగిన నష్టం తలుచుకుంటేనే ఆవేదన కలిగిస్తుందన్నారు. అయితే నష్టం వచ్చిందని ఎవ్వరు కంగారు పడవద్దు, మీకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ విషయంలో క్షేత్రస్థాయి నుంచి ఉన్నత అధికారుల వరకు బాధితులకు భరోసా ఇవ్వాలన్నారు. వారికి పూర్తి సహాయాన్ని అందించాలన్నారు. విద్యుత్తును పునరుద్ధరించాలన్నారు. తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లుతో సిఎం జగన్ బుధవారం తన మజిలీ కార్యాలయం నుంచి వర్చువల్ మాట్లాడారు. ఈ సందర్భంగా తుఫాను ప్రభావిత ప్రాంతాలు, పునరావాస చర్యలు, నష్టం అంచనాలు తదితరంశాలపై అధికారులతో సిఎం జగన్ సమీక్షను నిర్వహించారు. పంట నష్టపోయిన ప్రతిరైతుకు పరిహారం అందాలన్నారు. నిర్వాశితులకు, ఆస్తినష్ట ≫2



# నేడే రేవంత్ ప్రమాణం



**హైదరాబాద్, డిసెంబర్ 6,ప్రభాతవార్త :** తెలంగాణలో గురువారం కొత్తసర్కార్ కొలువుదీరనున్నది. మధ్యాహ్నం ఒంటి గంట నాలుగు నిమిషాలకు మూడవ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. గురువారం ఉదయం 10:28కి ప్రమాణస్వీకారం చేయాల్సివుండగా అది మధ్యాహ్నం 1:04కు వాయిదా పడింది. ఎల్‌బి స్టేడియంలో ఆయన ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగబోతున్నది. రేవంత్‌తో పాటు పదకొండు మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని తెలపడానికి తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం గవర్నరర్ తమిళసైని బుధవారం మధ్యాహ్నం కలిసింది. సిఎల్‌పి నేతగా రేవంత్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు ఉన్న లేఖను అందజేశారు. నూతన ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా గవర్నర్‌ను కాంగ్రెస్ నేతలు కోరారు. తెలంగాణ నూతన సిఎం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చకచక కొనసాగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డిజిపి రవిగుప్తా ఇతర శాఖల ఉన్నతాధికారులు స్టేడియంకు చేరుకొని ఏర్పాటు పరిశీలించారు.






అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిఎం జగన్

# అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు

**విజయవాడ, డిసెంబరు6, ప్రభాతవార్త ప్రతినిధి:** సర్వజనహితమైన రాజ్యాంగరచన ద్వారా భారత ప్రజాస్వామిక వ్యవస్థకు గుర్తింపు తెచ్చిన అంబేద్కర్ చిరస్మరణీయులని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శ్లాఘించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని వర్గాలు శోభిల్లాలనే లక్ష్యం ఆయనదన్నారు. రాజ్యాంగం ద్వారా భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారని అన్నారు. చదువు ప్రయోజనాన్ని తన స్వయం వ్యక్తిత్వ నిర్మాణం, ఎదుగుదల ద్వారా నిరూపించారన్నారు. రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు. కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకోల్పేందుకు బాబా సాహేబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితోనే పేదరికం అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. భారతరత్న బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం తన కార్యాలయంలోని బాబా సాహేబ్ అంబేద్కర్ చిత్రపటానికి సీఎం జగన్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తానేటి వనిత, మెరుగ నాగార్జున. ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ సలహాదారుడు జూపూడి ప్రభాకర్ పాల్గొన్నారు. ఇక అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా "వై"(ట్వీటరు) సామాజిక మాధ్యమంలో ఆయన ట్వీట్ చేస్తూ అంబేద్కర్ మహోన్నత వ్యక్తిత్వం అందరికి ఆదర్శమన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్ని ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు.

రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. విద్యావ్యవస్థను పేదలకు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విజయవాడ నగరంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని, స్మృతి వనాన్ని, అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. జనవరి 26 నాటికి ఇవి జాతికి అంకితమిస్తామన్నారు. అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా ఈ ప్రదేశాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయంగా ఈ విగ్రహం రూపుదిద్దుకుంటున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశించినట్లుగానే మహిళాభ్యున్నతికి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు అక్షర సాయుధంగా ఉండే విధంగా విద్యను అందిస్తున్నామన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఉన్నత విద్యవరకు అత్యున్నత విద్యను పేదలకు అందుబాటులోకి తెచ్చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాముసాయిదాను తీసుకుని వచ్చినట్లు తెలిపారు. ఆరు కేటగిరిలుగా అమలు చేస్తున్న నూతన విద్యావిధానంలో పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకుని వచ్చామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, మహిళలకు ప్రభుత్వంలోను, స్థానిక సంస్థల్లోను అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు.

# పంట నష్టానికి తగిన పరిహారం

≫ పోయిన వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ప్రతి కుటుంబానికి నిర్దేశిత రేషన్‌ను తప్పని సరిగా అందించాలన్నారు. రేషన్ నాణ్యంగా ఉండాలి, మళ్లీ పంటసాగుకు రాయితీపై విత్తనాలు అందించాలన్నారు. పంట నష్టంపై పరిహారం చెల్లింపుకు వెంటనే ఎన్యూమరేట్ చేయాలన్నారు, బాధితుల పట్ల మానవత్వంతో సానుభూతితో వ్యవహరించాలన్నారు. కోసిన ధాన్యాన్ని వెంటనే సేకరించడంపై అధికారులు దృష్టిపెట్టాలి. యుద్ధప్రాతిపదికన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయడంపై అధికారులు శ్రద్ధపెట్టాలన్నారు. తేమ, రంగులాంటి అంశాలను పట్టించుకోకుండా రైతులకు అండగా నిలవాలన్నారు. తుఫాను దృష్ట్యా రైతులకు తోడుగా నిలవాల్సి ఉందన్నారు. అన్ని రకాలుగా రైతులకు తోడుగా నిలవడం అన్నది అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశంగా భావించాలన్నారు. అవసరమైన ప్రతి చోట పునారావాస శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే 5 ఎన్డీఆర్ఎఫ్ టీమ్స్, 5ఎస్డీఆర్ఎఫ్‌టీమ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఇతర రాష్ట్రాలకు లేని, మనకు మాత్రమేఉన్న మరో బలం ఏంటంటే గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ అన్నారు. విలేజీ క్లినిక్స్ అర్బీకేలు కూడా మనకు ఉన్నాయన్నారు. ఇది మనకు ఉన్న పటిష్టమైన బలమన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇటువంటి వ్యవస్థలేదన్నారు. అందువలన ఈ యంత్రాంగాన్ని బాగా వినియోగించుకోవాలన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించడంలో, తుఫాను వల్ల భారీ వర్షాల వల్ల దెబ్బతినే అవకాశాలున్న ప్రాంతాల్లో వీరి సేవలను వినియోగించుకోవాలన్నారు. సహాయక శిబిరాల్లో వచ్చే ప్రజలకు మంచి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. మనం ఉంటే ఎలాంటి సదుపాయాలు కోరుకుంటామో, అలాంటి సదుపాయాలుఉండాలన్నారు. మందులు, మంచినీరు, మంచి ఆహారం అందించాల న్నారు. కాస్త డబ్బు ఖర్చైనా పర్వాలేదు, సదుపాయాల విషయంలో ఎలాంటి లోటూ రాకూడదన్నారు. క్యాంపు నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు చిరునవ్వుతో వారు ఇంటికి వెళ్లాలన్నారు. ప్రతి కుటుంబానికి గతంలో మాదిరిగా కాకుండా రూ.2500లు ఇవ్వాలన్నారు. క్యాంపులకు రాకుండా ఇళ్లలోకి నీళ్లు చేరిన కుటుంబాల వారి 25 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, లీటరు నూనె, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళా దుంపలు ఇవ్వాలన్నారు. ఈ రేషన్ వారికి సక్రమంగా అందించాలన్నారు. గాలులు, వర్షాలు వల్ల గుడిసెలు వంటివి దెబ్బతింటే తక్షణం రూ.10వేలు ఇవ్వాలన్నారు. తుఫాను తగ్గుముఖం పట్టిన 24 గంటల్లో వీటిని అందించాలన్నారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థను వినియోగించుకుని బాధితులను గుర్తించి వెంటనే వారికి ఇవ్వాలన్నారు. ఎమర్జెన్సీ సర్వీసులు నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గర్భిణీలను ఆస్పత్రులకు తరలించాలన్నారు. తుఫాను వల్ల వచ్చే వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత వ్యాధులు ప్రబల కుండా ఆరోగ్యశిబిరాలు నిర్వహించాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు యుద్ద ప్రాతిపదికన నిర్వహించాలన్నారు. తుఫాను, వర్షాలు తగ్గాక పంటలకు జరిగిన నష్టంపై వెంటనే ఎన్యుమరేషన్ పూర్తి చేయాలన్నారు. విద్యుత్తు రవాణాసౌకర్యాలకు అంతరాయం ఏర్పడితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన వాటిని సరిచేయాలన్నారు, సాధారణపరిస్థితులను తీసుకురావడంపై ప్రత్యేకాధికారులు దృష్టి పెట్టాలన్నారు. తాను కుడా ప్రజల దగ్గరకు వెళ్లి, కలెక్టర్లు బాగా చేసారా? లేదా; అని అడుగుతానన్నారు. బాగానే చేసారని ప్రజలు సంతోషంగా తనకు చెప్పాలన్నారు. తుఫాను బాధిత ప్రాంతాలో తిరుగుతాను, ప్రభుత్వ యంత్రాంగం పనితీరు అడిగి తెలుసుకుంటాను, సహాయం అందలేదు, బాగా చూసుకోలేదన్నా మాట బాధితుల నుంచి వినిపించకూడదన్నారు. సంతృప్తకరస్థాయిలో తుఫాను బాధితులందరికి సహాయం అందాలన్నారు. హోంమంత్రి తానేటి వనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డిజిపి కెవి రాజేంద్రనాద్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, విపత్తుల నిర్వాహణ సంస్థ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి, సాయిప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఎస్ఎస్ రావత్, బి.రాజశేఖర్, వి.విజయానంద్, మువ్వా తిరుమల కృష్ణబాబు, గోపాలకృష్ణ ద్వివేది, ప్రదుమ్న, అరుణ్ కుమార్, జి, వీరపాండియన్, ఎస్.సురేష్‌కుమార్, ఎండీ బీఎండీ.దివాస్.సూర్యకుమారి, పూనం మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# విచారణ 12కు వాయిదా

≫ నేడు మరల ఈ కేసు విచారణను 12వ తేదికి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు వాయిదా వేసారు. ఇక ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో నేడు విచారణ జకిగింది. తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల 12కు వాయిదా వేసింది.

**అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయంటూ దాఖలైన పిటిషన్‌ను డిస్పోజ్ చేసిన హైకోర్టు**

ఎపిలో అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నాయంటూ దాఖలైన పిటిషన్ హైకోర్టు డిస్పోజ్ చేసింది. దండ నాగేంద్ర అనేవ్యక్తి ఈ అంశంపై హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. న్యాయవాది లక్ష్మీనారాయణ హైకోర్టులో వాదనలను విన్పించారు. నాగేంద్ర పిటిషన్‌ను అనుమతించాలని కోరారు. ఈ కేసులో ప్రభుత్వం తరపున కోర్టుకు హాజరైన అడ్వకేట్ జనరల్ శ్రీరామ్ అక్రమ తవ్వకాలకు అనుమతి ఇవ్వబోమని స్పష్టం చేసారు. పిటిషన్ అనుమతించవద్దని హైకోర్టును కోరారు. అనుమతుల ఉల్లంఘనపై ఇప్పటికే ఎన్జీటీలో విచారణ జరుగుతోందని హైకోర్టుకు తెలిపారు. దీంతో నాగేంద్ర పిటిషన్‌ను హైకోర్టు డిస్పోజ్ చేసింది

**విశాఖకు ప్రభుత్వ కార్యాలయాల తరలింపు అంశంపై హైకోర్టులో విచారణ**

విశాఖపట్టణానికి ప్రత్యేక జీవో ద్వారా ప్రభుత్వ కార్యాలయాలను తరలించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందంటూ దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. విశాఖలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందంటూ అమరావతి రైతులు ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేసారు. పిటిషన్‌పై బుధవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ప్రభుత్వం క్యాంపు కార్యాలయాల ముసుగులో వాటిని పూర్తిగా విశాఖకు తరలించేందుకు ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. సంబందిత ఉత్తర్వులు కొట్టివేయాలని కోరారు. ప్రజా ప్రయోజన వ్యాజ్యం కింద వేయాల్సిన పిటిషన్‌ను రిట్ పిటిషన్‌గా ఏ విధంగా వేస్తారని విచారణ సందర్భంలో అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ తన వాదనలో ప్రశ్నించారు. ఫోరమ్ షాపింగ్ కిందకు ఇది వస్తుందన్నారు. వాద. ప్రతివాదనలు విన్న తరువాత హైకోర్టు తదుపరి విచారణను ఈ నెల 8వ తేదికి వాయిదా వేసింది.



వర్షాలకు దెబ్బతిన్న ధాన్యం పరిశీలిస్తున్న మంత్రి కారుమూరు నాగేశ్వరరావు

# గిట్టుబాటు ధరకు ధాన్యం కొంటాం

≫ రవాణా, హమాలీ చార్జీలు మాత్రం సత్వరమే చెల్లిసామన్నారు. కౌలుదారి రైతులు సొసైటీల ద్వారా ధాన్యం విక్రయించాలని మంత్రి సూచించారు. అట్టివారి సొసైటీద్వారా చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు. ఎవ్వరు ఈ విషయంలో భయపడవద్దు, రైతుకు సబ్సీడీపై విత్తనాలు, ఇతర సహాయక చర్యలు అందిస్తామన్నారు. గూడురు ఎంపిపి సంఘం మధుసూదన్‌రావు, జెడ్పీటీసీ వేముల సురేష్, రంగబాబులు మంత్రికి రైతుల సమస్యలను వివరించారు.

ఉయ్యూరి ఆర్డీఓ, జిల్లా పౌరసరఫరాల సంస్ద జిల్లా మేనేజర్ ఇంచార్జ్‌రాజు, డిఎస్ఒ పార్వతి ఆయా మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది మంత్రిని అనుసరించి ఉన్నారు.

# చేతికొచ్చిన పంట నీటిపాలు

≫ మోస్తరు వర్షాలు కురుస్తాయని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇంకా తుఫాను ప్రభావిత జిల్లాలు అయిదింటిలో ఆరెంజ్ అలెర్ట్ ఉందన్నారు. తుఫాను కారణంగా కురిసిన వర్షాలు, ఈదురు గాలులతో పలు జిల్లాలో పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా రైతుకు కొలుకోలేని దెబ్బ తగిలించింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మాగాణికి భారీనష్టం జరిగింది. రైతుల అంచనాలను అనుసరించి 55వేల టన్నుల ధాన్యం తడిసిపోయింది. కొన్ని ప్రాంతాల్లో మొలకలు వస్తున్నాయి. కోతకు సిద్ధంగా ఉన్న లక్షన్నర ఎకరాల వరి చేలు నీట మునిగాయి. 20వేలకుపైగా పత్తిపంట వాన నీటికి తడిసి, నల్లబడింది. పత్తి దిగుబడిపై తుఫాను తీవ్ర ప్రభావం చూపించింది. ప్రకాశం జిల్లాలో పొగాకు, మిర్చి, వరి, శనగపంటలు నీట మునిగాయి. అన్ని పంటలను పరిగణనలోకి తీసుకుంటే ఈ జిల్లా రూ.100కోట్లు వరకు జరిగిందంటున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ. కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో ప్రాథమిక అంచనాలను అనుసరించి సుమారు 27వేల ఎకరాల్లో పంటకు నష్టం జరిగింది. అనకాపల్లి జిల్లాలో ఎస్.రాయవరం, కోటవరపు మండలాల్లో భారీ వర్షం కురిసింది. వాగులు, గెడ్డలు, వంకలు పొంగిపొర్లాయి. మాగాణి చేలలో మొక్కలు వాన నీట మునిగాయి. కోసిన పనలు నీటిలో కొట్టుకుని పోయాయి. అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని అనుసరించి 4వేల ఎకరాల్లో వరిపైరు దెబ్బతింది. అన్నమయ్య జిల్లా రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో అరటి బొప్పాయి తోటలన్ని నేలవాలాయి. కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, బద్వేలు, కమలాపురం మండలాల్లో వరిపంట నేల వాలడంతో గింజలు మొలకెత్తాయి. అన్నమయ్య, వైఎస్ఆర్ కడప జిల్లాలో వరి 30వేల ఎకరాలు, అరటి 12వేల ఎకరాల్లో నష్టం జరిగింది. కృష్ణా. పశ్చిమ డెల్టాలో గుంటూరు. బాపట్ల జిల్లాల పరిధిలో సుమారు 3లక్షల ఎకరాల్లో వరి పంట వర్షానికి బాగా నష్టపోయింది. ఈ రెండు జిల్లాల్లోనే ఒక్క వరి పంటకు ధాన్యానికి ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరను అనుసరించి, రూ.1732కోట్ల మేర నష్టం వాటిల్లింది. గుంటూరు జిల్లా మూడు వేల ఎకరాల్లో మినుము, 10వేల ఎకరాల్లో శనగపంట, 30,295 ఎకరాల్లో మిర్చి, బాపట్ల జిల్లాలో 8820 ఎకరాల్లో మిర్చి, 8000 ఎకరాల్లో శనగ, 5000 ఎకరాల్లో పొగాకు, 2000 ఎకరాల్లో అపరాలు, 1515 ఎకరాల్లో అరటి తోటలు, 3000 ఎకరాల్లో వేరుశనగా దెబ్బతిన్నాయి. అన్నమయ్య జిల్లా రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో అరటి, బొప్పాయి తోటలన్ని నేలవాలాయి. కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, బద్వేలు, కమలాపురం మండలాల్లో వరపంట నేల వాలడంతో గింజలు మొలకెత్తాయి. తుఫాను ప్రభావం సామాన్య జీవనం మీద, రవాణా వ్యవస్ద పైన తీవ్రంగా ఉంది. ఆస్తినష్టం తీవ్ర స్థాయిలో జరిగింది. వాగులు, వంకలు, కాల్వలు పొంగి పోర్లుతున్నాయి. పలు ప్రాంతాల్లో రవాణా వ్యవస్ద దెబ్బతింది. వానలు కారణంగా రోజువారి వేతన జీవుల పరిస్దితి క్లిష్టంగా మారింది. విజయవాడ, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు. మచిలీపట్టణం, గుంటూరు తదితర నగరాల్లో వాన ప్రభావం తీవ్రంగానే ఉంది. లోతట్టు ప్రాంతాలన్ని పొంగి ప్రవహిస్తున్నాయి. విజయవాడ నగరంలో కుంభవృష్టి కురవడంతో జనం ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. ప్రధాన రహదారులు సైతం కాల్వలు మాదిరిగా మారి, ఇటు వాహన చోదకులకు, అటు బాటసారులకు ఇబ్బంది కలిగించాయి. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగి ప్రవహిస్తున్నాయి. జాతీయ రహదారులపైన వాన నీరు చేరాయి, వాహానాలు రెండున్నర, మూడు అడుగుల లోతుకు చేరాయి.

రాష్ట్ర మంతటా తుఫాను ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో వరద సహాయక శిబిరా లను ఏర్పాటు చేసారు. దగ్గర, దగ్గర 240వరకు సహాయక శిబిరాల్లో రమారమీ 20వేల మందికి పైగా బాధితులకు ఆశ్రయం కల్పించి, ఆహారం, పాలు, పండ్లు ఇతరసదుపాయాలు ఏర్పాటు చేసారు. ఇంతటి తుఫానులో వర్షం తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు బాధితులకు సహాయక చర్యలు అందించారు. ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, వైద్యులు సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వరద సహాయక చర్యలను క్షేత్రస్దాయినుంచి అధికారులు, ప్రజా ప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 07-12-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
దశమి తె.5.08, హస్త పూర్తి,
వ.మ.3.43-5.29, దు.ఉ.10.07-10.51,
2) మ.2.34-3.19
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఋణాలకు సంబంధించిన విషయాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**వృషభం :** మనసుకు తోచిందే చేయడం తప్ప ఇతరుల మాటను లెక్క పెట్టరు. దైవ సందర్శనం.

**మిథునం :** చిన్నచిన్న అవసరాలకు గాను అధికంగా శ్రమించవలసి రావడం వలన వత్తిడి అధికంగా ఉంటుంది.

**కర్కాటకం :** మీ పరపతిని ఉపయోగించి అతిముఖ్యమైన వ్యవహారాలను సానుకూల పరచుకోగలుగుతారు.

**సింహం :** రచనా వ్యాసంగాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. అదృష్టానికి దగ్గరగా రోజులు నడుస్తున్నట్లు భావిస్తారు.

**కన్య :** హోదాలను పెంచే ఒకానొక సంస్థలో సభ్యత్వాన్ని తీసుకుంటారు. ఉమ్మడి కొనుగోళ్ళను సాగిస్తారు.

**తుల :** ట్రాఫిక్ రూల్స్ పాటించడంలో మెలకువలు పాటించండి. లిఖిత పూర్వక వ్యవహారాలను సాగిస్తారు.

**వృశ్చికం :** మొహమాటాలకుపపోయి కొన్ని కార్యక్రమాలను నిర్వహించవలసి వస్తుంది.

**ధనుస్సు :** కుటుంబంలో ఇతరుల జోక్యం అప్రశాంత వాతావరణానికి కారణమవుతుంది. ధనలాభం.

**మకరం :** కాంట్రాక్టుదారులకు శ్రమ మీద ఫలితాలు సానుకూల పడతాయి. దైవదర్శనం చేసుకుంటారు.

**కుంభం :** ఉన్నత విద్యాభ్యాసానికి గాను బ్యాంక్ ఋణాలు మంజూరవుతాయి. ధన లాభం.

**మీనం :** రహస్యమైన ఆలోచనలు ప్రణాళికలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమలలో ముగ్గురు విద్యార్థులు అదృశ్యం

## పాఠశాల నుండి మధ్యాహ్నమే బయటకు




**తిరుమల, డిసెంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు చెందిన స్థానిక ముగ్గురు విద్యార్థులు పాఠశాలకు వెళ్లి అదృశ్యమయ్యారు. పాఠశాల నుండి సాయంత్రం ఇంటికి చేరుకోకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనతో తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగుచూసింది. ముగ్గురు విద్యార్థులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో పాఠశాల నుండి వెలుపలకు వచ్చి మధ్యాహ్నం 12.50-1.30గంటల ప్రాంతంలో తిరుమల బస్టాండ్‌లో తిరుగాడినట్లు సిసి కెమెరా పుటేజీల్లో నమోదైంది. విద్యార్థులు ముగ్గురూ కలసి పథకం ప్రకారం తిరుపతిలోగానీ, బయటిప్రాంతాలకు వెళ్లారనేది పోలీసులు అనుమానం. తిరుమలలో ఆర్‌బిసెంటర్‌లో నివాసముంటున్న ఎస్.కృష్ణ, ఎస్.లక్ష్మిల కుమారుడు ఎస్, చంద్రశేఖర్(13), పోలీసు విశ్రాంతి భవనం వెనుకవైపు ఉంటున్న యోగేశ్ కుమారుడు వైభవ్(13), శ్రీవర్ధన్(13)లు ముగ్గురూ బుధవారం ఉదయం ఇళ్లనుండి తిరుమలలోనేఉన్న ఎస్వీహైస్కూల్‌కు వెళ్లారు. ముగ్గురు విద్యార్థులు టిటిడి ఎస్వీ ఉన్నత పాఠశాలలో 7వతరగతి చదువుతున్నారు. చదువు ఇష్టంలేక పోవడంతో కొంత భయపడి ముగ్గురూ పథకం ప్రకారం మధ్యాహ్నం నుండి కనిపించ కుండా పోయారు. మధ్యాహ్నం 1.30గంటల ప్రాంతంలో తిరుమల రాంభగీచా అతిధిగృహాల బస్టాండు నుండి ఆర్టీసి బస్సులో తిరుపతికి దిగినట్లు సిసి కెమెరాల పుటేజీ కనుగొన్నారు. ముగ్గురు విద్యార్థులు అదృశ్యంతో తిరుమలలో ఒకింత సంచలనంగా మారింది.

బాధిత తల్లిదండ్రులు చిరు వ్యాపారాలు చేసుకుని జీవనం సాగించేవారు. పిల్లలు కనిపించక పోవడంతో కన్నీటిపర్యంత మవుతున్నారు. బాధితుల ఫిర్యాదుతో తిరుమల 2టౌన్ సిఐ కె.చంద్రశేఖర్, ఎస్ఐ సాయినాధచౌదరి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థుల ఆచూకీకోసం ప్రత్యేక బృందాలు తిరుపతి, పరిసరాల్లో గాలింపు చేపడుతున్నారు. విద్యార్థుల ఆచూకీ తెలిసినవారు 9440796772, 9393530352, పోలీసు కంట్రోల్‌రూమ్ 100 నంబర్లకు సమాచారం అందించాలని సిఐ చంద్రశేఖర్ కోరారు.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 952838
2nd Prize Rs.7000/- 87726
3rd Prize Rs.3500/-
04191 48692 49180 51062 53183
56397 60838 71982 82160 91364
4th Prize Rs.200/-
1963 2746 3480 3490 4015 4207 4376
5815 6502 9955
5th Prize Rs.100/-
1396 1513 2692 5378 5885 7409 7793
7951 8679 9179
6th Prize Rs.50/-
0048 1664 2407 3533 4630 6279 9198
0079 1675 2410 3634 4943 6446 9209
0215 1686 2496 3638 5035 6487 9237
0287 1695 2501 3784 5064 6812 9355
0327 1726 2539 3949 5087 7064 9366
0556 1734 2574 4065 5238 7316 9503
0604 1738 2629 4081 5331 7452 9642
0751 1809 2750 4166 5468 7459 9669
0932 1810 3004 4197 5493 7498 9944
0936 1860 3178 4210 5527 7705 9962
0943 1867 3283 4284 5590 8102
0961 1875 3290 4414 5796 8261
0978 2165 3356 4435 5928 8443
1115 2298 3415 4465 6129 8752
1517 2375 3475 4545 6264 8789

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 221337
2nd Prize Rs.7000/- 30082
3rd Prize Rs.3500/-
07036 15622 17528 21257 30197
38379 52197 57136 64313 81853
4th Prize Rs.200/-
1691 2111 2661 4129 4745 5291 6614
8419 8918 9664
5th Prize Rs.100/-
1055 1073 2676 4476 4592 7097 7983
8659 8921 9045
6th Prize Rs.50/-
0121 2167 3603 4833 6368 7751 9120
0253 2299 3650 4847 6463 7753 9121
0718 2379 3659 5050 6510 7905 9195
0763 2507 3726 5060 6514 7937 9383
0838 2512 3835 5119 6643 7967 9387
0936 2863 3865 5242 6657 8035 9456
1297 3197 3966 5329 6834 8096 9516
1449 3200 4106 5505 6916 8150 9569
1501 3201 4251 5730 6947 8523 9606
1723 3222 4334 5804 7288 8585 9815
1729 3261 4372 5829 7428 8602
1971 3367 4505 6144 7459 8757
1994 3533 4615 6146 7498 8882
2018 3557 4659 6342 7672 9001
2077 3565 4715 6345 7705 9095

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 675340
2nd Prize Rs.7000/- 02812
3rd Prize Rs.3500/-
12353 28971 39436 40547 48476
81849 87322 93312 96954 98134
4th Prize Rs.200/-
1968 2005 4180 4628 5453 5949 6945
8453 9247 9299
5th Prize Rs.100/-
1493 2152 3184 4692 4870 5869 6066
8061 8075 8808
6th Prize Rs.50/-
0008 2096 3456 5163 6411 8196 8856
0032 2228 3511 5337 6423 8201 8893
0242 2286 3780 5588 6442 8215 9022
0318 2478 3843 5682 6551 8217 9027
0388 2497 4063 5745 6669 8224 9133
0429 2666 4112 5891 6760 8250 9347
0494 2773 4113 5902 6832 8292 9500
0685 3044 4336 5908 7441 8428 9599
0759 3128 4400 5920 7483 8471 9711
0951 3135 4489 5968 7520 8552 9814
1171 3171 4514 6028 7640 8562
1176 3201 4709 6087 7833 8672
1512 3300 4753 6121 7989 8759
1519 3372 4959 6367 8006 8801
2093 3394 5055 6396 8164 8802

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 122877
2nd Prize Rs.7000/- 73413
3rd Prize Rs.3500/-
04406 06479 21221 24517 27321
44931 47513 51035 70829 97938
4th Prize Rs.200/-
1209 1670 2043 3001 3156 4580 5292
5981 8278 8355
5th Prize Rs.100/-
0299 1313 2759 3328 3479 3572 4391
5308 7192 7591
6th Prize Rs.50/-
0002 0844 2062 3857 5620 7800 8953
0030 0856 2197 3901 5714 7814 8981
0374 1038 2331 4036 5957 7820 9088
0422 1111 2468 4095 5958 7845 9314
0424 1276 2501 4157 5983 7870 9364
0478 1339 2826 4161 6020 7915 9440
0557 1375 2845 4564 6035 8081 9501
0656 1431 2998 4569 6312 8331 9650
0681 1640 3105 4582 6606 8344 9663
0697 1673 3230 4627 6629 8425 9827
0702 1728 3262 4702 7057 8430
0745 1756 3320 4876 7401 8443
0765 1815 3437 5007 7583 8499
0802 1840 3444 5060 7592 8725
0824 1897 3523 5242 7649 8764

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 318144
2nd Prize Rs.7000/- 06507
3rd Prize Rs.3500/-
11589 17323 22547 24088 36039
37208 73064 75424 89855 96476
4th Prize Rs.200/-
0232 0983 1137 3362 4107 4396 5041
5652 6047 8058
5th Prize Rs.100/-
1007 1600 3067 3436 4807 6983 7270
8826 8955 9665
6th Prize Rs.50/-
0028 0854 2418 3824 5287 6622 9033
0051 0889 2639 3868 5355 6674 9063
0054 0909 2737 3971 5531 6860 9154
0122 1057 2818 4037 5666 6906 9329
0173 1058 2975 4122 5799 7203 9384
0212 1379 3062 4318 5843 7343 9620
0244 1469 3214 4381 5951 7730 9810
0316 1472 3227 4485 6005 7737 9816
0559 1493 3251 4704 6036 8024 9955
0570 1729 3415 4922 6071 8397 9993
0605 1861 3486 4982 6150 8654
0624 1968 3603 4996 6172 8800
0643 2059 3709 5029 6361 8848
0720 2106 3719 5035 6385 8951
0723 2177 3793 5057 6394 8986

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 824967
2nd Prize Rs.7000/- 28547
3rd Prize Rs.3500/-
04721 22737 27205 29109 34449
38598 40171 51733 52078 95098
4th Prize Rs.200/-
2459 3201 3471 5124 6398 7073 7644
7840 8069 8495
5th Prize Rs.100/-
1011 1373 1847 4528 7191 7793 7809
7909 8585 9231
6th Prize Rs.50/-
0050 2055 3777 5336 6636 8123 9639
0373 2072 3795 5342 6652 8205 9674
0462 2123 3902 5345 6882 8208 9782
0490 2470 3948 5361 6987 8227 9805
0698 2538 3967 5423 7160 8358 9862
0743 2660 4143 5426 7314 8365 9868
0759 2690 4155 5552 7403 8614 9871
0785 2994 4384 5577 7441 8778 9873
0796 3011 4787 5613 7554 9178 9917
0916 3051 4865 5649 7583 9266 9950
0991 3081 4986 5841 7669 9319
1085 3236 5021 5865 7745 9343
1413 3310 5186 6024 7817 9357
1530 3541 5226 6405 7869 9477
1957 3767 5257 6597 8092 9604

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 435196
2nd Prize Rs.7000/- 20106
3rd Prize Rs.3500/-
26104 37656 38392 42481 60653
71255 72672 78881 79157 98318
4th Prize Rs.200/-
1722 2368 3682 4818 4935 5214 5968
6968 7616 8588
5th Prize Rs.100/-
0148 2561 2859 3099 4357 5005 5143
5585 6548 7128
6th Prize Rs.50/-
0016 1466 2655 4664 6291 7523 9080
0049 1481 2759 4770 6356 7554 9205
0155 1659 2866 4822 6447 7919 9347
0157 1834 3151 4986 6486 7957 9521
0269 1943 3230 5092 6606 7997 9581
0311 1960 3245 5306 6696 8088 9595
0420 2015 3472 5314 6762 8114 9790
0518 2218 3721 5487 6898 8305 9825
0616 2229 3751 5651 7184 8315 9858
0751 2251 3988 5775 7257 8494 9916
0954 2386 4018 5885 7262 8579
1090 2427 4040 5890 7298 8629
1117 2435 4175 6137 7322 8644
1228 2579 4188 6145 7389 8667
1231 2581 4632 6210 7482 8873

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 532894
2nd Prize Rs.7000/- 14055
3rd Prize Rs.3500/-
02141 03608 11183 11917 13103
23153 24827 63311 71300 88051
4th Prize Rs.200/-
0227 0379 1718 2251 2459 5437 5701
7849 9050 9420
5th Prize Rs.100/-
3091 3656 5478 5654 6960 6977 8359
8744 8863 9554
6th Prize Rs.50/-
0258 1283 2762 4337 5920 7445 8830
0265 1324 2936 4418 6179 7489 8921
0550 1550 3141 4630 6230 7537 9035
0612 1750 3249 4745 6352 7662 9236
0678 1751 3320 4758 6369 7749 9260
0690 1927 3466 4824 6450 8073 9383
0696 1950 3530 4895 6475 8076 9399
0941 1955 3732 5220 6576 8145 9704
0946 2118 3737 5262 6705 8307 9843
1012 2219 3869 5328 6796 8380 9942
1046 2365 3880 5379 6910 8489
1121 2446 3925 5457 6950 8529
1213 2465 4035 5555 7043 8567
1262 2568 4092 5744 7373 8590
1280 2587 4174 5844 7438 8614

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 732628
2nd Prize Rs.7000/- 66780
3rd Prize Rs.3500/-
09215 09919 13292 22425 28757
29645 31094 58174 62403 86607
4th Prize Rs.200/-
2504 2621 2693 3900 4747 4952 6895
7183 8255 9386
5th Prize Rs.100/-
0176 0974 3080 4002 4336 4520 5348
5924 7679 9320
6th Prize Rs.50/-
0184 1432 2971 4404 6474 8286 9349
0314 1460 3062 4911 6644 8329 9357
0399 1546 3163 5200 6650 8385 9362
0444 1738 3210 5367 6676 8436 9363
0470 1932 3260 5421 6710 8458 9686
0540 2270 3302 5545 6941 8570 9744
0567 2516 3321 5546 7001 8713 9768
0586 2545 3497 5609 7061 8745 9808
0794 2657 3559 5857 7472 8877 9817
0855 2668 3609 6044 7526 8889 9832
0981 2681 3645 6157 7611 8897
1089 2696 3825 6257 7824 8972
1131 2927 3931 6297 7868 8989
1240 2958 4097 6350 8166 9233
1328 2967 4362 6386 8277 9282

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 836441
2nd Prize Rs.7000/- 56451
3rd Prize Rs.3500/-
07200 44640 44914 59192 59969
72507 73868 74152 94657 96411
4th Prize Rs.200/-
1192 2619 3407 4270 5160 5242 6843
7219 7627 8984
5th Prize Rs.100/-
0966 1729 2632 3905 4984 6096 6437
7305 7957 9130
6th Prize Rs.50/-
0011 1781 3481 4843 5997 6846 8626
0092 1830 3559 4924 6058 7000 8747
0164 1889 3568 4967 6137 7142 8844
0370 1893 3632 4978 6240 7154 8961
0441 1926 3789 4987 6266 7511 9184
0519 2006 3962 5095 6384 7557 9185
0676 2038 3978 5122 6393 7586 9198
0739 2241 4058 5134 6409 7661 9223
0755 2479 4147 5182 6426 7759 9411
0913 2494 4253 5446 6500 7870 9699
0930 2552 4418 5450 6526 7915
1215 2814 4435 5787 6599 7917
1239 2842 4496 5827 6694 7991
1273 3055 4580 5859 6725 8210
1680 3074 4767 5949 6839 8605

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:06/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 971385
2nd Prize Rs.7000/- 93587
3rd Prize Rs.3500/-
14173 25103 36406 47199 47890
58577 58889 69718 71898 82658
4th Prize Rs.200/-
0709 4214 4689 5467 5944 6209 7080
7718 7840 7900
5th Prize Rs.100/-
0327 0347 1582 1805 2042 4950 5204
5665 7105 7198
6th Prize Rs.50/-
0076 1437 3133 4570 5841 7242 9075
0329 1658 3195 4623 5854 7307 9107
0393 1699 3238 4630 5915 7378 9132
0558 1837 3312 4669 5991 7398 9287
0609 1949 3342 4912 6103 7610 9358
0689 2243 3439 4919 6419 7618 9392
0753 2268 3473 5035 6563 7639 9731
0829 2330 3758 5151 6568 7739 9810
0891 2430 3866 5158 6662 7771 9847
0902 2723 3908 5227 6879 7791 9949
1008 2830 4183 5323 6893 7879
1106 2909 4265 5477 6905 7935
1167 2977 4348 5522 7053 8314
1200 3021 4420 5785 7067 8738
1240 3044 4510 5802 7228 9029

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 824761
2nd Prize Rs.7000/- 68755
3rd Prize Rs.3500/-
13382 24530 35542 46105 46909
57814 68349 79489 81910 92145
4th Prize Rs.200/-
0128 0266 0723 1966 3658 5126 6111
6184 8253 8536
5th Prize Rs.100/-
0157 0391 1635 4018 4495 5712 6260
7482 8458 9682
6th Prize Rs.50/-
0003 2309 4073 5067 6080 7724 8873
0027 2356 4108 5149 6282 7740 9193
0079 2485 4117 5272 6334 7769 9309
0086 2569 4253 5324 6583 7802 9367
0102 2711 4255 5344 6684 7944 9386
0377 2747 4324 5393 6766 8065 9597
1144 2838 4393 5439 6900 8116 9625
1189 2876 4664 5480 6902 8198 9702
1298 2892 4747 5587 6967 8206 9856
1665 2917 4754 5754 7012 8279 9868
1707 2953 4789 5826 7083 8315
1760 3017 4893 5864 7117 8322
1777 3470 4966 5898 7328 8483
2005 3565 5021 6027 7622 8528
2255 3789 5028 6048 7703 8769

# రైతన్నకు కన్నీరు మిగిల్చిన తుఫాన్

## ఆంక్షలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయండి

## పరిహారం కోసం రైతుల వేడుకోలు



నీటిలో మునిగిన వరిని కట్టలు కడుతున్న రైతులు

పొన్నూరు (బాపట్ల జిల్లా), డిసెంబరు 6,ప్రభాతవార్త: మిచౌంగ్ తుఫాన్ కారణంగా కురిసిన అతి భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పలువురు రైతులు కోరుతున్నారు. సంవత్సరం పాటు కష్టపడి, కంటికి రెప్పలాగా కాపాడిన వరిపైరు నీటి పాలు కావడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇదే విధంగా ప్రకృతి ఉండేటట్లయితే వ్యవసాయం చేయడం కూడా కష్టమేనని పలువురు రైతులు చెప్తున్నారు. వ్యవసాయంలో నష్టాలు, కష్టాలు ఉన్నప్పటికీ సాగును వదిలేయకూడదనే ఉద్దేశంతోనే సాగు చేస్తున్నట్లు పలువురు రైతులు వారి భావన వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుత పరిస్థితిలో వ్యవసాయం చేయడం చాలా కష్టంగా మారిందన్నారు. సకాలంలో వర్షాలు పడవు, సాగునీరు అందదు, ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చు, కౌలు ఎక్కువగా చెల్లించాల్సి వస్తుండడంతో వ్యవసాయం మానేయాల్సిన పరిస్థితులు వచ్చే అవకాశం ఉందని పలువురు వ్యవసాయ నిపుణులు చెప్తున్నారు. రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని నిపుణులు సూచిస్తున్నారు. రైతులు క్రాప్ హాలిడే ప్రకటిస్తే దేశంలోని ప్రజలకు తినడానికి తిండి దొరకని పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. పొన్నూరు మండలంలో వివిధ గ్రామాల్లో సుమారు 15వేల ఎకరాల్లో పంట నీటిపాలైందని అధికారిక లెక్కలు చెప్తున్నాయి. అదే విధంగా 244ఎకరాల్లో తమలపాకుల తోటలకు నష్టం వాటిల్లింది. 26ఎకరాల్లో వేసిన అరటి నీటి పాలైంది. 15ఎకరాల్లో వివిధ రకాల కూరగాయల తోటలకు నష్టం వాటిల్లినట్లు ఉద్యానశాఖాధికారులు చెప్తున్నారు. ఆరు ఎకరాల్లో బొప్పాయి పంటలకు నష్టం వాటిల్లినట్లు అధికారులు చెప్తున్నారు. వర్షపు నీటిలో తడిసిన వరి పనలను కట్టలు కట్టి కాపాడుకునేందుకు రైతులు చేస్తున్న ప్రయత్నాలు కూడా సత్ఫలితాలు ఇవ్వడం లేదని చెప్తున్నారు. కూలి కూడా అధిక మొత్తంలో చెల్లించాల్సి వస్తుందని చెప్తున్నారు.కొన్ని పొలాల్లో వరిపైరు నీటిలో తేలియాడుతుండడంతో, గింజలు తాలుగా మారడం, మొలకెత్తడం వంటివి జరుగుతుండడంతో ఏ కొంచెం పంట కూడా రైతులకు దక్కే అవకాశం లేదని రైతన్నలు చెప్తున్నారు. ప్రభుత్వాలు ఈ తుఫాన్‌ను ప్రత్యేకంగా పరిగణించి పెద్ద మొత్తంలో రైతులకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం అందించే సాయం రానున్న కాలంలో రైతులు వ్యవసాయం చేసినా నష్టమేమి ఉండదు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరిగినా ప్రభుత్వం ఆదుకొంటుందనే భరోసా ఇవ్వాలిసన అవసరం ఎంతైనా ఉందని పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, నష్టపరిహారం తక్షణమే అందించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని రైతులు కోరుతున్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న సేవలో విద్యేశతీర్థశ్రీపాదురు

**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఉడిపి బండారకేరిమఠం పీఠాధిపతి విద్యేశతీర్థశ్రీపాదురు శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో 17నుండి సుప్రభాతం రద్దు తిరుప్పావైతో గోవిందుని మేల్కొలుపు

**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున వైఖానస ఆగమోక్తంగా నిద్రనుండి మేల్కొలిపేందుకు నిర్వహించే సుప్రభాతసేవ ధనుర్మాసం ఆరంభంతో రద్దవుతుంది. సుప్రభాతం స్థానంలో పవిత్రమైన ధనుర్మాసంలో గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ళ ప్రవచనంతో ఆలయ అర్చకులు ,జీయంగార్లు మేల్కొలపడం ఆనవాయితీ. ఈనెల 16వతేదీ వరకు వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ నిర్వహిస్తారు. 17వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభం కానుండటంతో తిరుప్పావై ప్రవచనాలు చేయ నున్నారు. నెలరోజులపాటు రోజుకో తిరుప్పావై ప్రవచనంతో స్వామివారిని మేల్కొలపనున్నారు. 2024 జనవరి 14వరకు



తిరుమలేశుని ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి,భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు.



## తిరుపతిలో మిచౌంగ్ తుఫాన్ అతలాకుతలం 29మండలాలు, 546 గ్రామాలపై ప్రభావం

**తిరుపతి,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ మూడురోజులు తిరుపతి జిల్లాపై తీవ్ర ప్రభావం చూపి,అతలాకుతలం చేసింది. జనజీవనం అస్తవ్యస్థంగా మారి,వరదనీరు భారీగా పలు గ్రామాలు,పట్టణాల్లో ఇళ్ళలోకి చేరాయి. మిచౌంగ్ తుఫాన్ ప్రభావం తిరుపతి జిల్లావ్యాప్తంగా 29 మండలాల్లో, 546గ్రామాలపై చూపింది. తుఫాన్‌తో భారీ వర్షాలకు తోడు ప్రధానంగా బలమైన గాలులు వీచాయి. గత శనివారం ఉదయం నుండి మొదలైన వర్షాలు సోమవారం రాత్రి వరకు నదులు, చెరువులు, కుంటలు నిండుకున్నాయి.ప్రధాన జాతీయ రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. వాహనాల రాకపోలకు తీవ్ర అంతరాయం కలిగింది. రోడ్లుభవనాలశాఖకు సంబంధించి 97కిలోమీటర్లు, పంచాయతీరాజ్ 87కిలోమీటర్లు వరకు దెబ్బతిన్నాయి.ఇరిగేషన్‌కు సంబంధించి 244 కాలువలు దెబ్బతిన్నాయి. 7,126 హెక్టార్లలో వరిపంట, హార్టికల్చర్‌కు సంబంధించి మిరప,పూలతోటలు సుమారు 246 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది. ఎక్కువసంఖ్యలో పశువులు, దూడలు, గొర్రెలు,మేకలు వరదనీటిలో మృతిచెందాయి. మూడురోజులపాటు తిరుపతి జిల్లావ్యాప్తంగా 6,242మిల్లీమీటర్లు వర్షపాతం రెండురోజుల్లో నమోదైంది. 9మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదవగా 24మండలాల్లో మోస్తరు వర్షం తుఫాన్‌తో కురిసింది. మూడురోజులు కురిసిన మిచౌంగ్ తుఫాన్‌తో సత్యవేడు, తిరుపతి, పుత్తూరు, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు, నాయుడుపేట,సూళ్ళూరుపేట మండలాల్లో అతలాకుతలంచేసింది. మంగళవారం ఉదయానికి పూర్తిగా తుఫాన్ ప్రభావం తొలగిపోవడంతో సూర్యుడు కనిపించాడు. మంగళ, బుధ వారాల్లో రెండురోజులు పూర్తిగా వర్షం నమోదు కాలేదు.

**-తుఫాన్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ:** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మూడురోజులు కురిసిన భారీ వర్షాలకు తిరుపతి జిల్లాలో తీవ్రంగా ఇళ్ళు కోల్పోయిన, పంట నష్టం సంభవించిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లా యంత్రాంగంతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి జిల్లాకలెక్టర్ వెంకటరమణారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి,తుఫాన్ ప్రభావిత ప్రాంతాలకు జిల్లా ప్రత్యేక అధికారిగా నియమితులైన శ్యామలరావు పాల్గొని జిల్లాలో చేపట్టిన సహాయక కార్యక్రమాలు, తుఫాన్ తీవ్రత, బాధితులను ఆదుకున్న విధానం వివరించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ముందుజాగ్రత్తగా తిరుపతి జిల్లా అధికారయంత్రాంగం అప్రమత్తమై 84 పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి 6,478మందికి ఆశ్రయం కల్పించామన్నారు. వారికి సకాలంలో భోజనం ఏర్పాట్లు చేసి సురక్షితంగా ఉంచామన్నారు. తుఫాన్ పూర్తిగా తగ్గడంతో ఇళ్ళకు వెళ్ళే సమయంలో ఒక్కొక్కరికి వెయ్యిరూపాయలు, కుటుంబానికి 2,500 రూపాయలు లెక్కన అందించేలా ఆర్‌డిఒలకు నిధులు విడుదల చేశామన్నారు. తుఫాన్ ప్రభావిత 22,635మంది కుటుంబాలకు 25కిలోల బియ్యం, ఒకలీటర్ వంటనూనె, కందిపప్పు, ఉల్లి,బంగాళాదుంపలు ఒక్కోకిలో అందిస్తున్నట్లు తెలిపారు. గాలుల నేపథ్యంలో 496గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే 291 గ్రామాలకు విద్యుత్ పునరుద్దరణ చేశామన్నారు.

## యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

### - గృహా,తాగునీటి విద్యుత్ సర్వీసులకు ప్రాధాన్యత



**తిరుపతి,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్‌తో అతలాకుతలమై గాలులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన తిరుపతిజిల్లాతోబాటు నెల్లూరు జిల్లాలో విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అధికారులు, సిబ్బంది నిర్విరామంగా కృషి చేస్తున్నారని ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. విద్యుత్ సరఫరాను పునరుద్దరించేందుకు స్వయంగా సిఎండి సంతోషరావు గత రెండురోజులుగా నెల్లూరు జిల్లాలోనే ఉండి విద్యుత్ అధికారులు, సిబ్బందితో మమేకమై నీటి ప్రవాహాన్ని లెక్కచేయకుండా పలు వరద ప్రాంతాల్లో కలియతిరుగుతూ అధికారులు, సిబ్బందికి సూచనలిస్తున్నారు. వీలైనంత తక్కువ సమయంలో సరఫరాను పునరుద్దరించాలని ఆదేశించారు. వరదలు కొనసాగుతున్న ప్రాంతాల్లో కూడా స్థానిక అధికారులు, సిబ్బందితో కలసి కర్నూలు, కడప సర్కిళ్ళ నుండి విచ్చేసిన అధికారులు, సిబ్బంది రాత్రింబవళ్ళు కష్టపడిపని చేస్తున్నారని పేర్కొన్నారు. మిచౌంగ్‌తో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో సరఫరా పునరుద్దరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ పనులకోసం అవసరమైన పరికరాలు, వస్తువులు అందుబాటులో ఉంచామన్నారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా, గృహావసరాలకు విద్యుత్ సర్వీసులను యుద్ధప్రాతిపదికన పునరుద్దరించే చర్యలు చేపట్టామన్నారు. భారీ వర్షాలకు సబ్‌స్టేషన్లు నీటమునగడం, విద్యుత్ స్తంభాలు, లైన్లు నేలకూలడం, పలుచోట్ల వంతెనలు కూలిపోవడంతో శాశ్వత ప్రాతిపకదిన మరమ్మతులు చేపడుతున్నామన్నారు. లైన్లు లాగలేని ప్రాంతాల్లో కేబుళ్ళను ఏర్పాటుచేసి తాత్కాలికంగా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు చూస్తున్నామన్నారు. బుధవారం సాయంత్రానికి 11.27లక్షల విద్యుత్ సర్వీసులు, 42వేల విద్యుత్ సర్వీసులకు సరఫరాను పునరుద్దరించడం జరిగిందని సిఎండి తెలిపారు. విద్యుత్ అంతరాయం ఏర్పడిన చిత్తూరుజిల్లాలోని ,నెల్లూరుజిల్లాలోని 7 పట్టణాలకు, 1,132 గ్రామాలకు బుధవారం సాయంత్రానికి విద్యుత్ సరఫరాను పునరుద్దరించామన్నారు.

వినియోగదారులు ఎక్కడైనా తుఫాన్ ప్రాంతాల్లో సమస్యలు ఉంటే 1912కుగానీ ,18004251553333 నంబర్‌కు కాల్‌చేసి సమాచారం అందించాలని ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు కోరారు.

## ఎపిలో పంటనష్టం అపారం

### - రూ.5వేల కోట్లు తక్షణమే విడుదల చేయాలి

### - పార్లమెంట్‌లో గుంటూరు ఎంపి 'గల్లా' గళం



**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్‌లోనష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు రూ.5వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ కోరారు. ఎపిలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్రబృందాన్ని పంపి మధ్యంతర ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాని కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు.. బుధవారం పార్లమెంట్‌లో ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్రం దృష్టికి ఆయన ఈవిషయాలను తీసుకొచ్చారు.. దక్షిణ ఎపి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుఫాన్ కారణంగా గత రెండు రోజులుగా చాలా భారీ వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. దిగువ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల, మచిలీపట్నం మధ్య ఎక్కడో మిచౌంగ్ తీరం దాటుతుందని భారత వాతావరణశాఖ ప్రకటించిందని, భారీ వర్షాల కారణంత కోస్తా, ఆంధ్రాలో ఇతర జిల్లాల్లో వేలాది హెక్టార్లలో నిలిచిన పంట నాశనమైందన్నారు. ఈ తుఫాన్ రైతులకు కన్నీళ్లు తెప్పించి, కోతకు సిద్ధంగా ఉన్న పంట కళ్లముందే పోతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నష్టాన్ని గుర్తించి అంచనావేసే పనిలోఉందన్నారు. పంట, ప్రాణ, ఆస్తి నష్టం గురించి కొంత నిర్ధారణకు రావటానికి కొంత సమయం పట్టవచ్చన్నారు. భారీ వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతిన్నాయని, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. ప్రజలు ఎందుర్కొంటున్న ఇతర సమస్యలతోపాటు నిత్యావసరాలు తెచ్చుకోలేకపోతున్నారని గల్లా పేర్కొన్నారు. పై విషయాల దృష్ట్యా తాను విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. పంటలు, రోడ్లు, భవనాలు, విద్యుత్ సరఫరా , ఇతర మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయటానికి , కేంద్ర సహాయం విడుదల కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పించటానికి వర్షం తగ్గుముఖం పట్టిన వెంటనే కేంద్ర బృందాన్ని పంపటం కోసం, ప్రధానమంత్రి, హోంమంత్రిని అభ్యర్థిస్తున్నానని అన్నారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా సహాయ, పునరావాస పనులను ఎదుర్కోవటానికి తక్షణయే మధ్యంతర ఉపశమనంలా ఎపికి రూ.5వేల కోట్లు విడుదల చేయాలని పార్లమెంట్‌ద్వారా కోరుతున్నానని ఎంపి జయదేవ్ మాట్లాడారు.

## ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు



**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో ఉభయ తెలుగురాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.ఈ ప్రభావంతో ఉభయ రాష్ట్రాల పరిధిలో కృష్ణానదికి వరద నీరు వెల్లువలా వచ్చి చేరుతుంది.ఎగువ ప్రాంతాలనుంచి వచ్చి చేరుతున్న వరద నీటితో విజయవాడ వద్ద ప్రకాశం బ్యారేజీ జలశయం కలకలలాడుతుంది.కృష్ణకు ఉప నదులైన మున్నేరు.పాలేరు,.కట్టలేరు,వైరాలకు భారీ వర్షాలు కారణంగా వరద నీటి ఉధృతి పెరుగుతుంది.వీటికి తోడు వాగులు,వంకలనుంచి వస్తున్న వరద నీరు చేరుతుంది.ఈ నీరంతా దిగువకు తరలి రావడంతో విజయవాడ వద్ద కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది. ప్రకాశం బ్యారేజీ నిల్వ సామర్ద్యం 3.09 టీఎంసీలు మించి వరద నీరు జలశయాని చేరింది.దాంతో అధికారులు బ్యారేజీ గేట్లును నాలుగు గేట్లును అడుగు మేరకు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తునా న్నరు.బుధవారం ఉదయం 10గంటల సమయంలో బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటి నిల్వను ఉంచుతూ దిగువకు సుమారు 7వేల క్యూసెక్కుల నీటిపి విడుదల చేసారు.ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ ఇన్‌ఫ్లో 2903 క్యూసెక్కులుండగా.అవుట్ ఫ్లో 7వేల క్యూసెక్కులుగా ఉంది.గత కొద్ది రోజులుగా భారీ వర్షాలు ఆయకట్టు ప్రాంతంలో కురియడంతో కుడి,ఎడమ కాల్వలకు ఆనకట్టు జలశయం నుంచి నీరు విడుదల చేయడం లేదు.ప్రస్తుతం బ్యారేజీకి ఎగువ ప్రాంతాలనుంచి వరద నీరు వచ్చి చేరుతుంది.బ్యారేజీ నుంచి నీటిని కిందకు విడుదల చేసిన నేపథ్యంలో దిగువప్రాంతాల ప్రజలను ఇరిగేషన్ అధికారులు అప్రమత్తం చేసారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల అభివృద్ధి, సంక్షేమానికి మరింత కృషి:చంద్రబాబు



**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత రాజ్యాంగ రచయిత, బడుగువర్గాల్లో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాలను రగిలించిన బహుముఖ వికాసానికి బాటలు వేసిన నవభారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు నివాళులర్పించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. ఆ మహనీయుని స్మృతికి నివాళి అని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల అభివృద్ధి, సంక్షేమానికి మన కృషిని మరింత దీక్షతో కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

## రేవంత్‌రెడ్డికి అచ్చెన్నాయుడు అభినందన



**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ సిఎంగా ఎంపికైన రేవంత్‌రెడ్డికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అభినందనలు తెలిపారు.. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ అంచెలంచెలుగాఎదిగి ప్రజల ఆశీర్వాదంతో సిఎం స్థాయికి చేరిన అనుముల రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు, కష్టాలు, ఎదురుదెబ్బలు, గెలుపోటములు ఎదుర్కొని నేడు సిఎం పీఠాన్ని అధిష్టించనున్న తీరు అనిర్వచనీయమని పేర్కొన్నారు.. ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృదద్ధి సాధించాలని, ప్రజల జీనవ ప్రమాణాలు మెరుగయ్యేలా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆశిస్తున్నాని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



## అంతర్జాతీయ తెలుగు మహాసభలకు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

### కేంద్రమంత్రి పసుపతి కుమార్ పరాస్

### ఒబిసి జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్

### - పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రమేవ జయతే అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా జనవరి 5, 6, 7 తేదీల్లో శ్రీ రాజ రాజనరేంద్రుల పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, మహాసభల ముఖ్య సమన్వయ కర్త కేశిరాజు రామ్‌ప్రసాద్, సలహాదారు తాతా సాయిబాబా కలిసి హైదరాబాద్‌లో దిల్ ఖుష్ అతిథి గృహం ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు.

## తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి



**విజయవాడ,డిసెంబర్6,ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏపీ భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి డిమాండ్ చేసారు.బుదవారం మీడియాతో ఆమె మాట్లాడుతూ ఆహర ధాన్యాలతో పాటు ఉద్యాన, వాణిజ్య పంట లకు తుఫాను ప్రభా వంతో కురిస భారీ వర్షా లకు నష్టం వాటిల్లిం దన్నారు. పంటకు బీమా చేసిన రైతులు ఎంత మంది. లేనివారు ఎంత మంది అనే గణాంకాలను ప్రభుత్వం వెంటనే బహిరంగ పరచాలని కోరారు.వరి పంట చేతికి అందుతున్న దశలో తుఫాను వారి ఆశలను చిదిమేసిందన్నారు. ఎకరానికి సుమారు రూ.40వేల వరకు పెట్టుబడి పెట్టిన తరువాత పంట ఇంటికి కాదని తెలిసి రైతులు పడే బాధను ప్రభుత్వం అర్థం చేసు కోవాలన్నారు. వెంటనే నష్టపరిహారం విడుదల చేయాలన్నారు.

## ముందస్తు చర్యల్లో ప్రభుత్వం విఫలం

### ప్రజలు, రైతుల గోడుపట్టని వ్యవసాయ, ఇరిగేషన్ మంత్రులు

### 8 జిల్లాలో తుఫాన్ ప్రభావం, భారీగా నష్టపోయిన రైతులు

### శాసన మండలి ప్రతిపక్ష నేత 'యనమల'



**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్‌పై ముందస్తు చర్యలు చేపట్టటంలో జగన్‌రెడ్డి విఫలం అయ్యారని, తుఫాన్ ప్రభావంతో లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నా ఆయన తాడేపల్లి ప్యాలెస్‌ను వదలటం లేదని శాసన మండలి ప్రతిపక్ష నేతయనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో లక్షలాది ఎకరాల్లో పంట నష్టం సంభవించిందన్నారు.. రైతులు ఆందోళనలో ఉన్నా, జగన్‌రెడ్డి ప్యాలెస్ వీడి బయటకురావటం లేదన్నారు.. తుఫాన్‌పై వారం నుంచే హెచ్చరికలు ఉన్నా అధికార యంత్రాంగాన్ని , ప్రజలను అప్రమత్తం చేయటంలో జగన్‌రెడ్డి విఫలమయ్యారన్నారు.. బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన ఆహారం, పునరావాసంతో పాటు చివరకు మంచినీరు కూడ సరఫరా చేయలేక చేతులెత్తేశారన్నారు.. తుఫాన్‌పై తూతూమంత్రంగా సమీక్ష చేసి జగన్‌రెడ్డి చేతులు దులుపుకున్నారన్నారు.. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వ్యవసాయశాఖ మంత్రిగానీ, సాగునీటి శాఖ మంత్రిగానీ, ప్రజలు, రైతుల గోడు పట్టలేదన్నారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయన్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు రూ.7వేల కోట్ల విలువైన పంట ఉత్పత్తులను రైతులు కోల్పోయారన్నారు.. ముఖ్యంగా కోతదశలో ఉన్న వరి కుప్పలపైన, ఆరబోసిన వరి తీవ్రంగా దెబ్బతిందన్నారు. కోత కోసిన చోట వరిపనలు నీటిలో తేలియాడుతూ రైతులనుకన్నీటిలో ముంచాయన్నారు.. పొగాకు, పత్తి, మిర్చి, శనగ, అరటి, బొప్పాయి, మినుము, అపరాల పంటలకు తీవ్రనష్టం వాటిల్లిం దన్నారు. 8 జిల్లాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం.381/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేదీ: 30.11.2023
కార్యనిర్వాహణ ఇంజనీర్, ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్, కాకినాడ పరిధిలో జల జీవన్ మిషన్ నిధుల క్రింద జగనన్న కాలనీలో నీటి సౌకర్యాలు కొరకు ఒక పని అంచనా విలువ: రూ.35.41 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు తేదీ: 11.12.2023 మ.3 గం.వరకు www.eprocurement.gov.in లో డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఫోన్ నెం.9100121134.
సం/-. కార్యనిర్వాహణ ఇంజనీర్, ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్, కాకినాడ.
DIPR.No. 11923/CL/Advt/1/1/2022-23 తేదీ: 06.12.2023

వార్త

స్నేహితుల్ని ఎన్నుకోడానికి వెనుకా ముందు ఆలోచించు. ఎన్నుకున్న తర్వాత వారితో స్నేహం దృఢంగా కొనసాగేటట్టు చూడు.

-సోక్రటీస్

# తుఫాన్‌లతో అల్లాడుతున్న అన్నదాతలు

సాంకేతికంగా ఎంత అభివృద్ధిచెందినా మరెన్నో కొత్త విషయాలు కనుగొన్నా, కనుగొంటున్నా ప్రకృతి ముందు మానవుడు తలవంచక తప్పని పరిస్థితుల నుండి బయటపడలేకపోతున్నాడు. వాన రాకడ, ప్రాణం పోకడ తెలియదనేవారు పెద్దలు. ఈ పరిస్థితి నుంచి కొంత ముందుకు వెళ్లినా వర్షాలు, తుఫాన్‌లు వరదలకు సంబంధించిన ఒక నిర్దిష్టమైన, స్పష్టమైన సమాచారం ముందుగా అందివ్వలేకపోతున్నారు. అమెరికా లాంటి పాశ్చాత్య దేశాల్లో కొంతమేరకైనా వాన రాకడా పోకడ గూర్చి ముందస్తుగా సమాచారం అందివ్వగలుగుతున్నా మనదేశ వాతావారణ శాస్త్రజ్ఞులు ఇంకా ఆ స్థాయికి చేరుకోలేదనే విమర్శలున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా సమాచారం అటుంచి జరుగుతున్న నష్టాన్ని కట్టడి చేయలేకపోతున్నారు. తుఫాన్‌లు,వర్షాలు, వరదల కారణంగా ముఖ్యంగా నష్టపోయేది రైతులనేది నిర్వివాదం. మిగిలిన వర్గాలపై తుఫాన్‌లు, వరదల ప్రభావం చూపినా ప్రత్యక్షంగా కోలుకోలేని దెబ్బతగిలేది వ్యవసాయ రంగానికి మాత్రమే.అయితే ఆ రంగంపైపడిన ఆ ప్రకృతి విలయ ప్రభావం వల్ల పరోక్షంగా భారమంతా ప్రజలపై పడక తప్పదు.ప్రస్తుతం అటు తమిళనాడు, ఇటు తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న మిచాంగ్ తుఫాన్ భారీ నష్టాన్నే చేకూర్చిందని చెప్పొచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాల్లో దాదాపు జనజీవనమే స్తంభించిపోయింది. రికార్డు స్థాయిలో కురిసిన వర్షాలు 80నుంచి 100కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదుర గాలులు పట్టణాలు, పల్లెలు చిగురుటాకుల్లా వణికిపోయాయి. నాలుగురోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రధాన రోడ్లపై వర్షపు నీరు పొంగి పొర్లడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. నెల్లూరు జిల్లాతోపాటు పొరుగు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రకాశం, బాపట్ల, గోదావరి జిల్లాలు కాకినాడ తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి.ఇక తమిళనాడు రాజధాని చెన్నై నగరంలో ఈ తుఫాన్ భారీ బీభత్సమే సృష్టించింది. లోతట్టు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. ట్రాక్టర్లతోపాటు పడవలు, ఇతర రవాణా వాహనాల్లో దాదాపు ఐదువేల మంది సిబ్బంది పలు ప్రాంతాల్లో జరుగుతున్న సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇప్పటివరకు తుఫాన్‌వల్ల ఒక హెడ్‌కానిస్టేబుల్ తోసహా పన్నెండు మంది మృతిచెందినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. మరో డజన్‌మంది వరకు గాయపడ్డారు. తెలంగాణలో కూడా ఈ తుఫాన్‌తో ఏర్పడ్డ వర్షాల వల్ల వ్యవసాయరంగానికి భారీ నష్టమే కలిగింది. వేలాది టన్నుల ధాన్యం తడిసిపోయింది.మరొకపక్క పత్తి, మిర్చి లాంటి పంటలకు భారీగానే నష్టం వాటిల్లింది.మొత్తం మీద ఈ తుఫాన్‌ల వల్ల జరుగుతున్న నష్టాలను కొంత మేరకు నివారించగలుగుతున్నా ప్రణాళికబద్ధంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. వాతావరణంలో వచ్చే మార్పులతో తుఫాన్‌లు ఏర్పడుతున్నా వాటిని అడ్డుకోలేకపోయినా జరుగుతున్న నష్టాలకు అడ్డుకట్టవేయడంలో పాలకులు అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. అయితే ముందుగా సమాచారం ఇచ్చి ప్రాణనష్టాన్ని గతంలో కంటే గణనీయంగా తగ్గించగలిగారు.తుఫాన్‌ల గూర్చి అధ్యయనం యాభైయేళ్ల కింద ఆరంభమైనా రాకడా,పోకడా గూర్చి కొంత సమాచారం అందించగలుగుతున్నా నియంత్రించి నష్టాలకు అడ్డుకట్ట వేయలేని పరిస్థితి నేటికీ కొనసాగుతున్నది. అంతేకాదు తుఫాన్ గూర్చి ముందుగా హెచ్చరిస్తున్నారే తప్ప వాటి ప్రభావం ప్రజాజీవనంపై పడకుండా వాటి దిశను మార్చే శక్తి ఇంకా మన శాస్త్రవేత్తలు కనుగొనలేదు. 1961 నుంచి కృత్రిమ ఉపగ్రహాలు, శాటిలైట్లు అందుబాటులోకి వచ్చినా వాతావరణాన్ని అవగాహన చేసుకొని రాకపోకల రహస్యాలను కొంతమేరకు కనుగొంటున్నారు. తుఫాన్‌లు ఎక్కువగా బంగాళాఖాతంలోనే ఆవిర్భవిస్తున్నట్లు వాతావరణ రికార్డులే వెల్లడిస్తున్నాయి. అరేబియా సముద్రంలో ఒక తుఫాన్ వస్తే బంగాళాఖాతంలో నాలుగుతుఫాన్‌లు వస్తున్నాయి.అయితే ఆ తుఫాన్‌లు తీరం దాటేటప్పుడు వీస్తున్న గాలులతో సృష్టిస్తున్న బీభత్సం అంతాఇంతాకాదు. అంతేకాక కొన్ని తుఫాన్‌ల కాలపరిమితి సగటు ఐదారు రోజులు మించి ఉండదు.కానీ శాస్త్రవేత్తలు ఊహించని విధంగా 31రోజులకు మించిపోయింది. 1994లో వచ్చిన టైఫూన్‌జాన్ తుఫాన్ 31రోజులుండగా 1971లో వచ్చిన తుఫాన్ హరికేన్‌జింజర్ 28రోజులు ఉంది.ఇక తుఫాన్‌లతో వీస్తున్నగాలులు పరిశీలిస్తే ఎంతటిబీభత్సం సృష్టిస్తున్నాయో తెలుస్తుంది.1977నవంబర్ 19న వచ్చినతుఫాన్ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మరిచిపోలేనిది. అది సృష్టించిన బీభత్సం నుండి దివిసీమ ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. అప్పుడుగంటకు 260కిలోమీటర్ల వేగంలో గాలులు వీయడంతో సముద్రం ఉప్పొంగి ఊర్లకు ఊర్లనే ముంచేసింది. ఒకరకంగా చెప్పాలంటే ఆ తుఫాన్ ఉన్నప్రాంతాల్లో జనజీవనం స్తంభించిపోతుంది.ఇక 200మీటర్లు దాటితే పరిస్థితి ఎలాఉంటుందో చెప్పక్కర్లేదు. తుఫాన్‌లు సృష్టిస్తున్న బీభత్సంతో సిరిసంపదలతో తులతూగే పల్లెసీమలు మరుభూమిగా మారిపోతున్నాయి. మానవజాతిమీద పగతో ప్రకృతి పిచ్చిబట్టిపంతంబూని దెబ్బగొడుతున్నట్టుగా ఉంటుంది.ఈ తుఫాన్‌లను కట్టడిచేయలేకపోయినా వాటివల్ల జరిగే బీభత్సాన్ని అడ్డుకునేందుకు కొన్నిదేశాలు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాయి.తీరప్రాంతాల్లో దట్టమైనచెట్లను పెంచడం,ఇతర కార్యక్రమాలద్వారా ప్రాణ,ఆస్తి నష్టం తగ్గించేందుకు చర్యలుచేపట్టాల్సిన అవసరం ఉంది.



చదరంగంలో వలెనే, జీవితంలో కూడా ముందుచూపే జయిస్తుంది.

బెంజమిన్ డిజ్రాయిలీ



ప్రమాదాన్ని ముందుగా ఊహిస్తే సగం అధిగమించినట్లే.

థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



## ప్రగతి భవన్ ఇక ప్రజాభవన్

తెలంగాణ రాష్ట్ర ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా పేరు మార్చడం సంతోషం. ప్రతిరోజు రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలపై రాష్ట్రముఖ్యమంత్రి ??గారిని అధికారులను, ప్రజాప్రతినిధులను కలవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణీత సమయంలో వినతి పత్రాలు స్వీకరించి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలి. ప్రతి వినతి పత్రానికి తగిన పరిష్కారం సమాధానం సామాన్య మానవులకు కూడా లభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు,వరంగల్‌జిల్లా

## ట్రైబల్ యూనివర్సిటీ

తెలంగాణ రాష్ట్రంలోని మేడారంలో ఉన్నటువంటి సమ్మక్క, సారలమ్మ జాతర రెండుసంవత్సరాలకి ఒకసారి అంగరంగ వైభవంగా జరుగుతుంది. మన రాష్ట్రంలో జరిగే అతి పెద్ద జాతర ఇదే. అయితే ఇక్కడున్న గిరిజనుల ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. సోమవారం పార్లమెంటులో జరిగిన లోక్‌సభ సమావేశాల్లో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ బిల్లును ప్రవేశపెట్టడం హర్షనీయం. సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడి ప్రజలకుమంచి ఉన్నతవిద్య అందుబాటులోకి వస్తుంది. అలాగే వారి కళలు,సంస్కృతి, సంప్రదాయాలపై పరిశోధనలుచేయడానికి, ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడానికి బంగారు బాటలు పడనున్నాయి. కేంద్ర విశ్వవిద్యాలయం చేసే ఇతర కార్యకలాపాలు ఈ యూనివర్సిటీ నిర్వహిస్తుంది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## రైతులను ఆదుకోవాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు ఎంతో మంది నష్టపోతున్నారు. పండించిన పంటలు చేతికి అందకుండానే నీటిపాలు కావడంతో రైతులు కృంగిపోతున్నారు.ఎన్నో ఇళ్లు కూలిపోవడంతో ప్రజల పరిస్థితి అయోమయంగా ఆందోళనగా ఉంది.ఎవరు ఆదుకుంటారాఅన్నట్లుగా ఉన్నారు. రైతుల పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే అంచనా వేసి అందచేయాలి.

-ఎన్.రామకృష్ణ,ఖమ్మం జిల్లా

## పెరుగుతున్న సైబర్ నేరాలు

ప్రస్తుతం అత్యధిక సంఖ్యలో సైబర్ నేరాలు జరుగుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో ఉందని జాతీయ నేరాల నమోదు సంస్థ (ఎన్.సి.ఆర్.బి) తమ నివేదికలో సోమవరాం వెల్లడించింది. దీంతో పాటు ఆర్థిక నేరాల్లోను మన రాష్ట్రం ముందుంది. మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం కొంత మెరుగ్గానే ఉంది. కావునా ఇటువంటి సైబర్ నేరాలు జరగకుండా సంబంధిత అధికారులుకృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు అందరికీ స్మార్ట్‌ఫోన్లు అందుబాటులో ఉండడం వలన కొంతమంది నకిలీ వార్తలను వ్యాప్తి చేస్తున్నారు. దీనివల్ల చాలామంది నష్టపోతున్నారు.కావునా అందరూసైబర్ నేరాలు బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

-గొట్టిముఖ్ఖల ప్రియాంక, ములుగు జిల్లా

## ఎన్నికల గంట మోగింది

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల గంట మోగింది. ఇది రిటైర్డ్ ఉద్యోగులకు ఒక సదవావకాశమని భావిస్తున్నారు. ఎందుకంటే ప్రతి రిటైర్డ్ ఉద్యోగులు స్థిర నివాసం ఏర్పరుచుకొని ఉన్నారు.వీరి సంతానం డిపెండెండ్ ఉద్యోగాలు కూడా చేస్తూ ఉంటారు. కూడా కావున పెన్షన్ పెంపుదల, ఉచిత అపరిమిత వైద్య సౌకర్యాల కోసం ఓట్ల కోసం వచ్చే కార్మిక సంఘాల విజ్ఞప్తిచేసి వారిపై ఒత్తిడి పెంచాలి.అంతేకాక పనిచేస్తున్న ఉద్యో గులు కూడా సమస్యలు అర్థం చేసుకొని సాధించుటకు బాధ్య తగా సహకరించాలి. దాదాపు అన్ని సంఘాల నాయకులు అందరూ రిటైర్డ్ అయిన వారే.

-దండంరాజు రాంచందర్‌రావు, రాంగుండం

## కాంగ్రెస్‌వైపు మళ్లిన ప్రజలు

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగరవేసింది. రాష్ట్ర ప్రజల గాలి ఈసారి కాంగ్రెస్ వైపు మళ్లింది. మార్పు కోరుకుంటున్నాం అని బల్లగుద్ది ఓట్లు వేశారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ పరిపాలనకు దూరం అయిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన నాటి నుండి కూడా ఇక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేయలేకపోయింది. కానీ ఇన్నాళ్లకు ఆ అవకాశం తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కి అందించారు.

-గిరిపట్ల, యాదాద్రి భువనగిరిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఈ గెలుపు మరో మలుపు కావాలి..

**కాంగ్రెస్ కూడా ఎంతో బాధ్యతతో పాలన సాగించాలి. మేనిఫెస్టో సంపూర్ణంగా చిత్తశుద్ధితో అమలుపరచాలి. ఇందిరమ్మ రాజ్యం తెస్తామని బడుగు బలహీనవర్గాల్లో వారొక ఆశను రేకెత్తించారు.అదే ఇందిరమ్మ కాలంలో లాగానే నాయకులు ఒకరితో మరొకరు అంతర్గతంగా కుమ్ములాడుకోకూడదు. నిజమైన అవినీతిరహిత తెలంగాణ తెస్తామన్న రేవంత్‌రెడ్డి తనమాటకు కట్టుబడి పాలన సాగించాలి. దక్షిణాదిన దాదాపు కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడం జాతీయస్థాయిలో ఆపార్టీకి చాలా శుభసూచకం.**

డా.యస్.విజయ కుమార్

హోరాహోరీగా జరిగిన తెలంగాణ ఎన్నికల సమయంలో చివరికి కాంగ్రెస్ పార్టీనే విజయం సాధించింది. వాస్తవానికి ఈ పోటీ ప్రధానంగా కెసిఆర్, రేవంత్‌రెడ్డి మధ్యనే నడిచిందని చెప్పవచ్చు. బిఆర్‌యస్‌లో కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులను ప్రధాన బ్యాట్స్‌మన్‌లుగా చెప్పవచ్చు. పోతే కాంగ్రెస్‌లో బ్యాట్స్‌మెన్ అందరూ 'సూపర్'లే అయినా క్రెడిట్ మాత్రం టీం కెప్టెన్ రేవంత్ రెడ్డికే దక్కుతుంది. ఇప్పటివరకు కెసిఆర్ నోరే ఆ పార్టీకి విజయం చేకూరుస్తూ వచ్చింది. ఈసారి ఆ గొంతుపై రేవంత్ నోరే విజయం సాధించింది. ఎందుకో ఈసారి కెసిఆర్ మాటల తూటాలు అసలు ప్రేలలేదు. ఆ మాటల్లో కరుకుదనం లేదు. రెచ్చగొట్టే పిచ్ లేదు. ప్రసంగాలన్నీ చప్పగానే సాగాయి. మరి కాంగ్రెస్‌కు ప్రధాన సారధులు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీలే. కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్ ఠాగూర్ కూడా చక్కగా సమన్వయం చేశారు. పోతే ఈసారి కాంగ్రెస్ ప్రధాన అంశంగా కెసిఆర్, కెటిఆర్,హరీష్, కవితలపై అవినీతి ఆరోపణలే ఎక్కువగా సంధించారు. ఎన్ని ఆరోపణలున్నా ఎన్నికల ప్రచారంలో మాత్రం కెసిఆర్ కుటుంబం అంతా తమ శక్తి మేరకష్టపడ్డారు. అందులో ఏ మాత్రం సందేహం లేదు. కాకుంటే జనాల్ని ఎక్కువగా రేవంతే ఆకర్షించాడు. కెసిఆర్,పార్టీపై నిప్పుల్నే కురిపించారు.రేవంత్ సభలకు జనం తండోప తండాలుగారావడం, రేవంత్ ప్రసంగాన్ని చివరివరకు ఆసక్తిగా వినడం మనం దరం చూశాం. బిఆర్‌యస్ అపజయాలకు అనేక కారణాలు తోడ్పడ్డాయి. ఆ మైనస్‌లే కెసిఆర్ సంక్షేమ పథకాల్ని కూడా మైనస్‌గా మార్చేశాయి. అవినీతి ఆరోపణలే చాలా విస్తృతంగా జనంలోకి ప్రాకిపోయాయి.అందువల్ల రైతుబంధు, దళిత బంధు లాంటి ఎన్నో మంచి పథకాల్ని కూడా ఓటర్లు తిప్పికొట్టారు. బిఆర్‌యస్ పార్టీని బంగాళాఖాతలంలో పడేస్తానన్న రేవంత్ శపథం నెరవేరింది. ప్రభుత్వాన్ని కాపాడుకోవాలన్న కెసిఆర్ కుటుంబ ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరే అయింది. కెసిఆర్ దొరతనం, ఎవర్నీ కలవకపోవడం, మంత్రులకు కూడా దర్శనం ఇవ్వకపోవడం, ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం, జాతీయ పార్టీగా టి.ఆర్.యస్‌ను మార్చాక అవినీతి డబ్బంతా అన్ని రాష్ట్రాలకు పంపిస్తున్నాడన్న విమర్శ,కవితపై మద్యం కుంభకోణం, భూ సెటిల్మెంట్స్‌లో అధికార పార్టీ నేతలు వేల కోట్లు సంపాదించారన్న ఆరోణలు, బంగారు తెలంగాణ కేవలం నానుడిగానే మిగిలిపోవడం, నిరుద్యోగ సమస్య పెరిగిపోవడం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల స్కాం,వేల కోట్లు ఖర్చు చేసి కట్టుకున్న సెక్రెటేరియట్‌కు కెసిఆర్, రాకపోవడం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పరచిన 'ధరణి'లో కూడా లొసుగులు తలెత్తడం, కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్దఎత్తున అవినీతి జరిగిందన్న ప్రచారం మేడికొండ రిజర్వాయర్ కుంగిపోవడం లాంటి అనేక అనేక కారణాలు బియర్‌ఎస్‌ను దెబ్బతీశాయి. పెద్ద ఓటమి కాకపోయినా అధికారాన్ని కోల్పోయేలా చేశాయి. కెసిఆర్‌గారు గతంలో చంద్రబాబు నాయుడు, వైయస్ ఎస్ రాజశేఖర్‌రెడ్డి గార్ల లాగా రోజూ ఓ గంట ప్రజల్ని కలుస్తూ వారి సమస్యల్ని పరిష్కరిస్తూ ప్రజాభిమానం ఆకాశాన్నందుకొంటున్నాయి. ఇది సామాన్యులకు చాలా ఆగ్రహాన్నే తెప్పించింది. రియల్‌ఎస్టేట్ పెరిగిందని అన్ని సభల్లో గొప్పగా చెప్పుకోవడం సామాన్యులకు, మధ్యతరగతి వారికి అసలు నచ్చలేదు. కెసిఆర్ కుటుంబంలో అంతో ఇంతో జనాలకు అందుబాటులో ఉంటూ మాస్ లీడర్‌గా పేరొందిన వ్యక్తిగా హరీష్‌రావు గారినే చెప్పవచ్చు. ప్రెస్ మీట్స్‌లో కెసిఆర్‌ను పాత్రికేయులు ప్రశ్నిస్తే వారిని గద్దించడం కూడా పాత్రికేయుల్లో కాస్తా వ్యతిరేకత కనిపించింది. ఇక హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో గెలిచిన సీట్లు బిఆర్‌ఎస్‌కు కొద్దిగా ఊరట నిచ్చిందనే చెప్పవచ్చు. ఇందుకు భిన్నంగా రాష్ట్రమంతటా కాంగ్రెస్ గాలే కనిపించింది. కాంగ్రెస్‌కు తొలిగెలుపునిచ్చిన అశ్వారావుపేటలో 30వేలకు పైగా ఆధిక్యత రావడం ఆ పార్టీకి మంచి భోణిఅనే చెప్ప



వచ్చు. కొండా సురేఖ, సీతక్క, లాంటి వాళ్ల ఫలితాల అనంతరం చాలా ఘాటుగా కెసిఆర్ దొరల పాలన పోయిందంటూ విమర్శించారు. కాంగ్రెస్ విజయ కిరీట ధారణ ముమ్మాటికీ రేవంత్‌దే! కాంగ్రెస్‌లో సీనియర్ నాయకులు ఎంతోమంది ఎన్ని అడ్డంకులు సృష్టించినా, మనోవేదన కలిగించినా అన్నింటికి తట్టుకొని కొండంత నిబ్బరంతో చివరి వరకు నిలవగలిగాడు. పార్టీని విజయంవైపు నడపగలిగాడు. అసలు కాంగ్రెస్ పార్టీకి ఒకప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రాణంపోయగా, నేడు రేవంత్‌రెడ్డే ప్రాణం పోశాడు. రేవంత్ ఒక్క చేత్తో అశ్వాల్ని పరిగెత్తించాడు. గెలుపే ధ్యేయంగా అభ్యర్థుల్ని తన వారైనా పక్కన పెట్టేశాడు. చిత్తశుద్ధితో అందరి గెలుపుకోసం శ్రమించాడు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు అంతర్గతంగా చేసినా ధైర్యంగా ఎదరొడ్డి నిలిచాడు. కాంగ్రెస్ అధిష్టానం పంపిన పరిశీలకులందరూ కూడా రేవంత్‌రెడ్డికి అండదండలందించారు. తన కుమార్తె పెళ్లి సమయంలో తనను కెసిఆర్ ఓటుకు నోటు కేసులో అరెస్టు చేయించాడన్నకోపం, కసి,రేవంత్‌ను బెబ్బులిగా మార్చాయి. వాస్తవంగా కెసిఆర్ భూ కుంభకోణాల, టెండర్లలో అవకతవకలు గూర్చి రేవంత్‌రెడ్డి అనేక సందర్భాల్లో జి.ఓలతో సహా ప్రెస్‌మీట్స్ పెట్టి బహిరంగ పరిచాడు. పత్రికల్లో పూర్తిగా అవి ప్రచురించకపోయినా టీవీలో వస్తున్నప్పుడు వీక్షకులు చాలా ఆసక్తిగా చూసేవారు. రేవంత్ మాటలకు బహిరంగ సభల్లో పెద్దఎత్తున విజిల్స్, చప్పట్లు జనాల్లో కనిపించేవి. బిఆర్‌యస్ బహిరంగ సభల్లో ఎందుకో ఆ ఉత్సాహం కనిపించేవి కావు. అప్పుడే జనం నాడి కొద్దిగా తెలిసిపోయింది.కెసిఆర్ తన పథకాలే తమని గెలిపిస్తాయన్న ధీమాతో కెసిఆర్ పోరాడాడు. కానీ విజయం తన నమ్మకాన్ని వెక్కిరించింది. కేవలం సంక్షేమ పథకాలే పాలకుల్ని తిరిగి గద్దె నెక్కిస్తాయన్న నమ్మకం ఈ ఎన్నికల్లో తప్పని తేలింది. రావుల చంద్రశేఖర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, నాగం జనార్ధన్ రెడ్డి లాంటి వారు చివరిగా తెలుగుదేశాన్ని వదలి బిఆర్‌యస్‌లో చేరడం వాళ్లను నైరాశ్యంలో పడేసుంటుంది. త్వరలో జరిగే అన్ని రాష్ట్రాల్లోనూ సంక్షేమ పథకాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ఉన్నంత కాలం ఆ పార్టీ తెలంగాణలో రెండవ స్థానంలో ఉందన్న విషయం అందరూ అంగీకరించాల్సిందే. మరి దురదృష్టం ఆ బిజెపి, అధిష్టానం ఉన్న పళంగా రాష్ట్ర అధ్యక్షునిగా బండి సంజయ్ స్థానంలో కిషన్ రెడ్డిని నియమించి తమ గొయ్యి తామే తవ్వకున్నారు.అంతేవేగంగా ఆ పార్టీ గ్రాఫ్‌పడిపోయింది. ఇదే అదునుగా రేవంత్‌పార్టీని పరుగులెత్తించాడు. అటు బిజెపిని ఇటు టిఆర్‌యస్‌ను రెండింటినీ తొక్కుకెళ్లాడు. బిజెపి పతనానికి ఇంకా చాలా కారణాలే ఉన్నాయి. లిక్కర్‌స్కాంలో కవితను అరెస్టు చేయకపోవడం వెనుక బిజెపి పై ఓటర్లలో అనుమానాలు తలెత్తాయి. ఆ రెండు పార్టీలు కుమ్మక్కు అయ్యాయని రేవంత్ కూడా చెప్తుతూ రావడం వాస్తవానికి దగ్గర అనిపించాయి. దీనికి జోడీగా ఫామ్‌హౌస్‌లో కెసిఆర్ ఆడిన స్వాముల కథకూడా అటకెక్కించిన కెసిఆర్ బిజెపిలపై తిరిగి విమర్శలు చేయకపోవడం అందర్ని ఆశ్చర్యపరిచింది.వాళ్లిద్దరి మైత్రి బహుళ ప్రాచుర్యంలోకి తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ. వీటన్నింటి కారణంగా బిజెపి పరిస్థితి అత్యంత దయనీయమైన స్థితికి చేరుకొంది. అందుకే బెంగళూరులోలాగా మోడీరోడ్‌షో చేసినా, ఊరూరూ తిరిగినా, చెడ్డా, స్మృతీ ఇరానీ, అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్ లాంటి బిజెపి హేమాహేమీలు తెలంగాణలో బలపం కట్టుకుని తిరిగినా ఆ పార్టీ చతికిలపడింది.కాంగ్రెస్ నాయకులు ముఖ్యంగా రేవంత్‌రెడ్డి, బట్టి విక్రమార్క మొదలగు వారి పాదయాత్రలు కూడా కాంగ్రెస్ విజయానికిఎంతో తోడ్పడ్డాయి.ఆరు గ్యారంటీలంటూ కాంగ్రెస్ పథకాలు కూడా జనం ఆమోదించారు.గ్యాస్ సిలిండర్ ధర రూ.500 మహిళలకు బస్సుల్లోఉచిత ప్రయాణం లాంటి పథకాలు మహిళల్ని ఎక్కువగా ఆకర్షించినట్లుఉన్నాయి. కాంగ్రెస్‌పార్టీ యాడ్ ఫిల్మ్ చాలా చక్కగా అందర్నీ ఆలోచించేలా ఉండి ఓటర్లను చైతన్యపరిచాయి. ఫలితాలు వెలువడ్డాయి. బిఆర్‌యస్ మరీ కృంగిపోకుండా,కాడె పడేయకుండా నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర వహించాల్సి ఉంటుంది.ఇకనైనా తమలోనిలోపాల్ని దిద్దుకొని ముందుకు నడవాలి. కాంగ్రెస్ కూడా ఎంతో బాధ్యతతో పాలన సాగించాలి. మేనిఫెస్టో సంపూర్ణంగా చిత్తశుద్ధితో అమలుపరచాలి. ఇందిరమ్మ రాజ్యం తెస్తామని బడుగుబలహీనవర్గాల్లో వారొక ఆశను రేకెత్తించారు.అదే ఇందిరమ్మ కాలంలో లాగానే నాయకులు ఒకరితో మరొకరు అంతర్గతంగా కుమ్ములాడుకోకూడదు.నిజమైన అవినీతిరహిత తెలంగాణ తెస్తామన్న రేవంత్‌రెడ్డి తనమాటకు కట్టుబడిపాలన సాగించాలి.దక్షిణాదిన దాదాపు కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడం జాతీయస్థాయిలో ఆపార్టీకి చాలాశుభసూచకం. ◆

# దేశభద్రతలో పౌర విమానయాన పాత్ర

రామకిష్టయ్య సంగనభట్ల

ప్రతి సంవత్సరం డిసెంబరు 7న ప్రపంచదేశాలన్నీ అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం జరుపుకుంటాయి. ఈ రోజున ప్రపంచ దేశాల్లో పౌర విమానయాన రంగం విమాన రవాణా, ప్రపంచ అభివృద్ధిలో విమాన రంగం పాత్ర వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు జరుపుతారు. అయితే చాలా మందికి ఇలాంటి రోజు ఒకటి ఉంటుందని తెలియదు. ముఖ్యంగా భారత్ లాంటి వర్ధమాన దేశాల్లో పౌరవిమానయాన దినంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అంతంత మాత్రమే. విద్యార్థులు, ప్రజలకు ఈ రోజు చరిత్రలో ఉన్న ప్రాధాన్యం ఎందుకో తెలిసే అవకాశం ఉండడం లేదు. అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవాన్ని యేటా డిసెంబరు 7న ప్రపంచ వ్యాప్తంగా సామాజిక,ఆర్థికాభివృద్ధి కొరకు పౌరవిమానయానం ప్రాముఖ్యతను హైలైట్ చేయాలనే లక్ష్యంతో జరుపుకుంటారు. వాయు రవాణా భద్రత, సమర్థతను ప్రోత్సహించడానికి వాయు రవాణాలో అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ పాత్ర గురించి అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం జరుపుకుంటారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ఇంటర్నేషనల్ ఫర్ ఏవియేషన్ సేఫ్టీ ప్రమాణాలను అభివృద్ధి చేసే బాధ్యత ఐక్యరాజ్యసమితిపై ఉంది.పౌర విమారామకిష్టయ్య సంగనభట్ల సహకారం, విమానయాన సంస్థ 1947 ఏప్రిల్ 4న ఏర్పాటైంది. దీని ప్రధాన కార్యాలయం కెనడాలో ఏర్పాటుచేశారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ కన్నా ముందు ఇంటర్నేషనల్




కమిషన్ ఫర్ ఎయిర్ నావిగేషన్ ఉండేది. దీని మొదటి సదస్సు 1903లో జర్మనీ దేశ రాజధాని బెర్లిన్‌లో జరిగిన రెండవ సదస్సులో 27 దేశాలు హాజరయ్యాయి. 1912లో లండన్‌లో జరిగిన మూడవ సదస్సులో విమానాల ఉపయోగం కోసం మొదటి రేడియో కాల్‌సైన్‌లను కేటాయించింది. 1944 డిసెంబరు 7న చికాగోలో జరిగిన సదస్సులో అంతర్జాతీయ పౌర విమానయాన ఒప్పందం కుదిరి, చికాగో సదస్సు ఒప్పందంపై 52 దేశాలు సంతకం చేశాయి. 26వ దేశం 1947 మార్చి 5న సదస్సును ఆమోదించింది. దీని ఫలితంగా పిఐసిఎఒ స్థానంలో 1947 ఏప్రిల్ 4న ఐసిఎఓ శాశ్వత సంస్థగా స్థాపించబడింది. 26దేశాలు ఈ సమావేశాన్ని ఆమోదించినప్పుడు శాశ్వత సంస్థ ఏర్పడుతుందనే ఒప్పందం ప్రకారం 1945 జూన్ 6న ఐసిఎఎన్ స్థానంలో పిఐసిఓఎ పని చేయడం ప్రారంభించింది. 50వ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. వైమానిక భద్రత విషయంలో ఐసిఎఓ నాయకత్వ పాత్ర పోషిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వైమానిక భద్రతను పెంపొందించడం ఈ సంస్థ పూర్తిస్థాయి లక్ష్యం. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రపంచ వాతావరణ సంస్థ, ఇంటర్నేషనల్ టెలి కమ్యూనికేషన్స్ యూనియన్, యూనివర్సల్ పోస్టల్ యూనియన్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్‌తోసహా ఇతర యుఎన్ సభ్యులతో కలిసి పనిచేస్తుంది.2020 నుండి 2023 వరకు ప్రపంచ పౌర విమానయాన రంగ అభివృద్ధికి సరికొత్త కల్పనను జోడించడం ప్రధాన థీమ్‌గా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ◆

# సమ్మిళిత ఆర్థికాభివృద్ధా? సంక్షేమ పథకాలా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

సంక్షేమపథకాలతోనే మేంమంత్రులు, ముఖ్యమంత్రులు,ప్రధాన మంత్రులు కూడా అయిపోతామంటే కుదరదని మన పాలకులు తెలుసుకుంటున్నారు. సంక్షేమ పథకాలు పేదలందరినీ కలుపుకొని పోలేవు అందరికీ అందవు అదే ఆర్థికాభివృద్ధి అయితే ఏదో ఒక రూపంలో పేదలు ఉద్యోగులు ప్రజలందరూ మమేకంకాగలరు. అప్పుడు ప్రభు త్వాలు దేశాభివృద్ధిని అభిలాషణీయ స్థాయిలో వృద్ధిని సాధిం చి పాలించవచ్చు. అలా లేని ప్రభుత్వాల బలహీనతలే వాటి పరాజయానికి కారణాలవుతున్నాయి. ఆర్థికాభివృద్ధిని సాధిం చేందుకు దానిని నడిపించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఉండాలి. వారే ప్రభుత్వ ఉద్యోగులు. ప్రభుత్వ అదుపు ఆజ్ఞలలో పనిచేసేవారు భయం, భద్రతతో కూడా ఉండేవారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలవారు. కార్యనిర్వాహక దక్షత ఉన్నవారు.వాళ్లు లేకుండా నాయకులే పాలన సాగిస్తామంటే వారి సంక్షేమపథకాలే అలా మరల వారిని గెలిపించేస్తాయంటే అలా కుదరడం లేదు. ప్రజలకు తామే దేశాభివృద్ధిలో పాలు పంచుకుంటున్నామని ఉపాధి ఆదాయాలు అభివృద్ధి అంతా మేమే చేస్తున్నామని తల ఎత్తుకొని తిరిగే వ్యవస్థ ఉండాలి. తలదించుకొని ఉచితాలు పొందేవారు దేశం లో వాళ్లకి వారు ఎక్కడున్నారో తెలియదు ఏమి చేయాలో తెలియదు. అప్పుడప్పుడు పాలకులు కూడా పరాయజయం పొందాల్సిందే. తరచుగా ప్రభుత్వాలు మారుతుంటాయి. ఇటువంటి పరిస్థితులలో సంతులిత వృద్ధి లేదు సమ్మిళిత వృద్ధి లేదు నిరంతర వృద్ధి అసలే లేదు. ఎందుకంటే దేశా భివృద్ధి వ్యూహంలో అందరిపాత్ర లేదు.తెలంగాణలో ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన 9 సంవత్సరాలపైగా లక్షల కొలదీ లబ్ధిదారులు పథకాలు అనుభవించినా ఆ ప్రభుత్వం ఓడిపోయింది. 43.70 లక్షల పెన్షన్లు, 68.9 లక్షల మందికి రైతుబంధు పథకం, నాలుగు లక్షల మందికి గొర్రెల కుటుంబాలకు సహాయం 38,000 మందికి దళిత బంధు పథకం 1.20 లక్షల మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు ఇంత మంది లబ్ధి పొందినా ఇంకా ఎంతో మంది వాటిని పొందలేదని తెలుస్తుననది. వాళ్లు ఎవరికిడాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడుకుతెరువు ఎలా? అందుకే సంక్షేమ పథకాల ద్వారా అందరూ అభివృద్ధి పథంలో ఉండరు. అప్పుడు ప్రభుత్వాలు కూలిపోతాయి, దేశాభివృద్ధి ఒడిదుడుకులకు గురై సమాజం అస్తవ్యస్తమవుతుంది. శాంతి సౌఖ్యంతో సమాజం అభివృద్ధి జరగాలి దానికి కావాల్సిన ప్రభుత్వం యంత్రాంగం ఉండాలి. స్టేట్ సమర్థవంతంగా పని చేయాలి. అలాపని చేయాలంటే ప్రభుత్వాలు తమ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అభివృద్ధి పరచుకుంటూ ఉండాలి. ప్రభుత్వ యంత్రాంగం అంటే ముఖ్యంగా సివిల్ సర్వెంట్స్ టెక్నోకార్డ్స్ ఇంజినీర్స్ ప్రణాళికా నిపుణులు మొదలైనవారు. మన దేశంలో ఒక మిలియన్ జనాభాకు 1600మంది మాత్ర మే సివిల్ సర్వెంట్స్ ఉండగా అమెరికాలో 7500 మంది ఉన్నారు. జి20 దేశాలలో తక్కువగా సివిల్ సర్వెంట్స్ ఉన్న దేశం మనది. మొత్తం ఉద్యోగులలో మన దేశంలో ప్రభుత్వ రంగంలో ఉన్న ఉద్యోగస్తులు కేవలం5.77మాత్రమే ఇండోనేషియాలో అయితే 8.7 శాతం, చైనాలో 28 శాతం, ఫ్రాన్స్‌లో 20 శాతం, ఇరాక్‌లో 15 శాతం, అమెరికాలో 19 శాతం, ఇరాన్‌లో 37 శాతం, యునైటెడ్ కింగ్డమ్‌లో 24 శాతం ఇలా ప్రభుత్వ యంత్రాంగంలో పని చేసేవారు మన దేశంలో స్వలనపంగా ఉన్నారు. అదేవిధంగా డాక్టర్లు ఉపాధ్యాయులు పోలీస్ జడ్జెస్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్స్ ఇతర ప్రభుత్వ ఉద్యో గులు ఒక మిలియన్ జనాభాకు తక్కువ ఉద్యోగస్తులు ఉన్నది మన దేశంలోనే. ప్రభుత్వాలు దీనివలన నిస్సహాయతతో ఉండి ప్రైవేట్ సేవలను వాడుకోవడం జరుగుతున్నది. గత ఐదు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం 500 కోట్ల రూపాయలు కన్సల్టెనఈఅ్స సేవలపై ఖర్చుపెట్టింది. దీనికి కారణం ప్రభుత్వాల నిరుద్యోగులకు ఉద్యోగులకు ఇచ్చి పర్మనెంట్‌గా నియమించుకొని వారి సేవలను ఉపయోగించుకోలేనందున ఈ దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వ ఉద్యోగస్తులు అంటూ ఉంటే ప్రభుత్వాలు బలంగా ఉండేవి. ఉదాహరణకు మన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ఇండియాలో 7000మంది మాత్రమే ప్రొఫెషనల్ పని చేస్తుండగా యూఎస్ ఫెడరల్ రిజర్వ్ బ్యాంకులో 22000 మంది ప్రొఫెషనల్ తమ సేవలను అందిస్తున్నారు. అలాంటప్పుడే ప్రభుత్వాలు దేశాభివృద్ధిని ఎలా చేపట్టగలవు. ప్రజలకు ఉచితాలు ఇచ్చుకుంటూపోతే ఆర్థికాభివృద్ధి విధానాలను రూపొందించుకోకుండా తాము పాలకులమని భ్రమలో ఉంటే ప్రభుత్వాలు కుప్పకూలక ఏమవుతుంది? అంతేకాకుండా మనదేశంలో జిడిపిలో పనుల శాతం కానీ జిడిపిలో ప్రభుత్వవ్యయం శాతంగానీ అతితక్కువగా ఉన్నదేశంమనది. పన్నులు వసూలుచేయడంలోనో వైఫల్యం ఫలితంగా ప్రభుత్వాలు ప్రజా శ్రేయస్సురీత్యా ఆర్థిక కార్యమ్రాలు చేపట్ట లేక ఆర్థికాభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టలేకపోతున్న దేశం మనది.దీనికికారణం దేశంలో గుడ్ గవర్నెన్స్ లేకపోవడమే. గుడ్ గవర్నెన్స్ ఉండాలంటే ప్రభుత్వ యంత్రాంగం బలంగా ఉండాలి. దాని కోసం కావలసిన మేరకు ఉద్యోగ కల్పన జరగాలి. అన్ని రంగాలలో ఉద్యోగస్తులు పని చేయడం వలన తద్వారా అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగాలు భర్తీ చేయకుండా కొంతమంది సలహాదారులతో పాల కులే పాలించాలంటే ఇది ఏమీరాచరిక వ్యవస్థకాదు. ప్రజాస్వామ్యం లో పాలకులు ఎంతో ఉద్యోగస్తులు అంతే. ఇరువురు కలిసి సమాజాభివృద్ధికి పనిచేయాలి వీరిద్దరూ పరస్పర పూరకాలు. ప్రత్నామ్యాయం కాదు.పనిచేసేదిఉద్యోగస్తులు దిశానిర్దేశం చేసేది పాలకులు. ఇరువురు కలిస్తేనే సమాజ శ్రేయస్సును పెంపొందించుకోవచ్చు. అలా లేదంటే ఇటు ప్రభుత్వాలకు అటు ప్రజలకు సంక్షోభాలే. ◆

# రాజకీయ చతురత అలవడని రాహుల్!






## డైరీలో ప్రణబ్ ముఖర్జీ రాసిన విషయం ప్రసావించిన కుమార్తె

**న్యూఢిల్లీ,డిసెంబరు6:** రాహుల్ గాంధీ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే వ్యక్తి రాజకీయాలపై ఆయన పరిణతి సాధించలేదని మాజీరాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ అభిప్రాయపడ్డారట. ఈ విషయాలను ఆయన కుమార్తె తన పుస్తకంలో ప్రస్తావించారు. గాంధీ-నెహ్రూ కుటుంబాల వారసుడిగా రాజకీయాల్లోకి అడుగు పెట్టిన రాహుల్‌గాంధీకి రాజకీయ చతురత మాత్రం అబ్బలేదని మాజీ రాష్ట్రపతి, కాంగ్రెస్ నేత ప్రణబ్ ముఖర్జీ అభిప్రాయపడ్డారని.ఇదే విషయాన్ని ఆయన కొన్నేళ్ల క్రిందట డైరీలో రాసుకున్నాడట.తన తండ్రి జీవితంపై రాసిన పుస్తకంలో ప్రణబ్ కుమార్తె శర్మిష్ఠ అంశాన్ని ప్రస్తావించారు. 'ఇన్ ప్రణబ్, మై ఫాదర్: ఏ డాటర్ రిమంబర్స్' పేరుతో శర్మిష్ఠ ఈ పుస్తకాన్ని రచించారు. బతికున్న రోజుల్లో తండ్రి చెప్పిన విషయాలు, ప్రణబ్ డైరీతో పాటు ఆయన రాజకీయ జీవితంపై అధ్యయనం చేసి ఆమె ఈ పుస్తకాన్ని రాశారు. అందులో నెహ్రూ-గాంధీ కుటుంబం పట్ల ఆయనకున్న వ్యక్తిగత ఆరాధన, రాహుల్ గాంధీ రాజకీయ భవిష్యత్తు.. ఇలా పలు ఆసక్తికరమైన అంశాలను వివరించారు. రాహుల్ గాంధీ రాజకీయ భవిష్యత్తు.. ఇలా పలు ఆసక్తికర అంశాలను వివరించారు. రాహుల్ గురించి ప్రణబ్ తన డైరీలో రాసుకున్న అభిప్రాయాలను కూడా పుస్తకంలో ప్రస్తావించారు. 'రాహుల్ చాలా మర్యాదగా ప్రవర్తిస్తారు. అనేక ప్రశ్నలు సంధిస్తారు. కానీ రాజకీయాల్లో ఆయన పరిణతి సాధించలేదు. 2013 జులైలో రాహుల్ ఓసారి మా ఇంటికి వచ్చారు. పార్టీ పునరుద్ధరణకు సంబంధించిన తన ప్రణాళికలను చెప్పారు. ఆయన సవాళ్లను ఎదర్కోగలరని అనిపించింది.

అయితే, ముందు కేబినెట్‌లో చేరి పాలనాపరమైన అంశాల్లో అనుభవం గడించాలని చెప్పా.కానీ నా సలహాను ఆయన వినిపించుకోలేదు' అని ప్రణబ్ నాటి సంగతులను తన డైరీలో రాసుకున్నారు. ఇక, 2013లో అప్పటి యూపిఎ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ ప్రతులను రాహుల్ మీడియా ముందు చించివేసిన ఘటనను కూడా శర్మిష్ఠ ఈ పుస్తకంలో ప్రస్తావించారు. ఈ విషయం తెలియగానే ప్రణబ్‌ముఖర్జీ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారట. 'రాహుల్ అసలు ఏమనుకుంటున్నారు?ఆయన కేబినెట్ సభ్యుడు కాదు. కెబినెట్ నిర్ణయాన్ని బహిరంగంగా చించివేయడానికి ఆయనెవరు? ప్రధాని విదేశాల్లో ఉన్నారు. తన చర్యలు ప్రధానిపై, ప్రభుత్వంపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆయనకు తెలుసా?'అని ఆరోజు ప్రణబ్ ఆగ్రహించినట్లు శర్మిష్ఠ తన పుస్తకంలో పేర్కొన్నారు. ఈ ఘటన తర్వాత ప్రణబ్ తన డైరీలో..గాంధీ-నెహ్రూ కుటుంబాల అహంకారము రాహుల్‌కు వచ్చింది. కానీ వారి రాజకీయ చతురత ఆయనకు అబ్బలేదు అని రాసుకున్నారట. రాహుల్ అలా ఆర్డినెన్స్ పత్రాలను చించేయడంతోనే యూపీయే కూటమి మరింత పతనమైందని ప్రణబ్ అభిప్రాయపడ్డారు.'2014 ఎన్నికల్లో యూపిఎ ఓటమికి ఇది కూడా ఓ కారణమే. ప్రధానినే గౌరవించని వారికి ఎవరైనా ఎందుకు ఓటేస్తారు' అని ఆయన అప్పట్లో పార్టీకి తెలిపినట్లు శర్మిష్ఠ తన పుస్తకంలో పేర్కొన్నారు.జైలు శిక్షపై కింద తీర్పు ఇచ్చినప్పటికీ పై కోర్టులో అప్పీల్ చేయడానికి వీలుగా 'ఆటోమెటిక్ సస్పెన్షన్'నిబంధనల 3 నెలల వరకు అమల్లోకి రాకూడదని ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఉండేది. ఈ నిబంధన 10న సుప్రీం కోర్టు కొట్టేసింది. అయితే ప్రజా ప్రతినిధులు కేసులు ఎగువ కోర్టులో పెండింగ్‌లో ఉండగా వారిపై అనర్హత వేటు వేయడానికి వీల్లేదంటూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపిఎ ప్రభుత్వం 2013 సెప్టెంబరు 24న ఆర్డినెన్స్ జారీ చేసింది.జైలుశిక్ష నేతలపై తక్షణం అనర్హత వేటు పడకుండా చూసేందుకు ఈచర్య చేపట్టింది. దీనిపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత రావడంతో 2013 సెప్టెంబర్ 27న రాహుల్ విలేకర్ల సమావేశంలో ఆ ఆర్డినెన్స్ ప్రతులను చించేశారు.



## అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేయకపోతే నేనూ చేయనేమో: బైడెన్

**వాషింగ్‌టన్,డిసెంబరు6:** 2024లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం కోసం ఇప్పటికే ప్రస్తుతం మాజీ అధ్యక్షులు బైడెన్, ట్రంప్ రంగంలోకి దిగారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ప్రస్తుత అధ్యక్షుడు జోబైడైన్ ప్రచారం కోసం నిధులు సేకరిస్తున్నారు. ఈ క్రమంలో బోస్టన్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ట్రంప్ మరోసారి అధ్యక్షపదవి కోసం పోటీలో తాను కూడా పోటీ చేయకపోవచ్చని వ్యాఖ్యానించారు.ట్రంప్ పోటీలో లేకపోతే నేను పోటీచేస్తానో లేదో కచ్చితంగా తెలియదు. కానీ ఈ దేశం కోసం మాత్రం గెలవనివ్వం' అని బైడెన్ అన్నారు. ప్రస్తుత, మాజీ అధ్యక్షుడు అయిన బైడెన్, ట్రంప్ ..తాము ఎన్నికల బరిలో ఉన్నామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే .. ఇప్పటికే అంత్యంత వృద్ధులుగా నిలిచిన బైడెన్‌కు మరోసారి అవకాశం ఇస్తారా అన్నదానిపై భిన్నాభిప్రాయాలుఉన్నాయి. బైడెన్ వయసు అంశం ప్రధానం కానుంది. 2024 అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి ట్రంప్ గెలిస్తే.. అమెరికాలో నిరంకుశ పాలనలోకి వెళ్లేప్రమాదం ఉందని ఆయన ప్రత్యర్థులు విమర్శలుచేస్తున్నారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ .. నేను మరోసారి అమెరికా అధ్యక్షుడు ఎన్నికైతే.. నియంతగా మారను. కానీ ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజు మాత్రం నియంతగా ఉంటాను అని వ్యాఖ్యానించారు.

## పాక్‌లో ఆగని ఉగ్రవాదుల హత్యలు

### హాఫీజ్ సయీద్ అనుచరుడి కాల్చివేత

**ఇస్లామాబాద్, డిసెంబరు 6:** వరుసగా జరుగుతున్న హత్యలతో పాకిస్థాన్ ఉగ్రవాదులకు కంటి మీద కునుకులేకుండా పోయింది. గత కొంత కాలంగా కీలక ఉగ్రనేతలు గుర్తుతెలియని వ్యక్తుల చేతుల్లో హతమవుతున్నారు. తాజాగా లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ అనుచరుడిని కొందరు వ్యక్తులు కాల్చిచంపారు. కరాచీలో డిసెంబరు 2వ తేదీ అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. సయీద్ అనుచరుడు హంజ్లా అద్నన్ తన ఇంటి బయట ఉండగా, కొందరు వ్యక్తులు కాల్పులు జరిపినట్లు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అద్నన్‌ను పాక్ ఆర్మీ రహస్యంగా ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. అక్కడ చికిత్స పొందుతూ అద్నన్ మంగళవారం చనిపోయినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. 2015లో జమ్మూకశ్మీర్‌లోని ఉదంపుర్‌లో బిఎస్‌ఎఫ్ సిబ్బంది కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడికి అద్నన్ సూత్రధారి. ఆ ఘటనలో ఇద్దరు బిఎస్‌ఎఫ్ జవాన్లు అమరులవ్వగా, మరో 13 మంది గాయపడ్డారు. ఇక 2016లో కశ్మీర్‌లోని పాంపోర్ ప్రాంతంలో సిఆర్పీఎఫ్ కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడిలోనూ ఇతడు కీలక పాత్ర పోషించాడు. ఈ ఘటనలో 8 మంది సిఆర్పీఎఫ్ జవాన్ల ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలపై భారత ఎన్ఐఎ దర్యాప్తు జరుపుతోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అద్నన్ తన కార్యకలాపాలు సాగించేవాడని, భారత్‌లోకి ముష్కరులను పంపిస్తూ దాడులు చేయించాడని నిఘా వర్గాల సమాచారం. ఇదిలా ఉండగా, పాక్‌లో గత కొన్ని నెలలుగా వరుసగా కీలక ఉగ్రవాదులు హతమవుతున్నారు. ఈ వరుస హత్యలతో లష్కరే తోయిబాతో పాటు జైషే మహమ్మద్‌కు కూడా భారీ దెబ్బలు తగిలాయి. ఈ ముఠా అధినేతల దగ్గరి అనుచరులు, టాప్ కమాండర్లను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపుతున్నారు. దీంతో ఈ ఉగ్రమూకలకు భయం పట్టుకుంది. చాలా మంది రహస్య ప్రదేశాల్లో దాక్కుంటున్నట్లు తెలుస్తోంది.

# దేశాన్ని ఏడిపిస్తూ..తాను కన్నీళ్లు పెట్టుకున్న కిమ్..



**ప్యాంగ్యాంగ్, డిసెంబరు 6:** ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ కర్కశత్వం గురించి ప్రపంచానికి తెలుసు. కఠినమైన ఆంక్షలతో దేశ ప్రజలను తన అదుపాజ్ఞల్లో ఉంచుకున్న నియంత ఆయన. అలాంటి వ్యక్తి ఇప్పుడు దేశ ప్రజల ముందు కంటతడి పెట్టుకున్నారు. దయచేసి ఎక్కువ మంది పిల్లల్ని కనాలని తల్లులకు చెబుతూ కన్నీళ్లు కార్చారు. ఉత్తరకొరియాలో గత కొంత కాలంగా జననాల రేటు క్షీణిస్తుండడంతో ఇటీవల దేశ రాజధాని ప్యాంగ్యాంగ్‌లో తల్లుల కోసం ప్రత్యేకంగా ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో అధ్యక్షుడు కిమ్ మాట్లాడుతూ, 'జననాల రేటు క్షీణతను నిరోధించడం, పిల్లలకు సరైన సంరక్షణ అందించడం మన బాధ్యత. ఇందుకోసం మా ప్రభుత్వం తల్లులతో కలిసి పనిచేయాలని కోరుకుంటోంది' అని తెలిపారు. దేశంలోని తల్లులంతా మరింత ఎక్కువ మంది పిల్లల్ని కనాలని చెబుతూ కిమ్ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆయనప్రసంగం వినగానే సభలో మహిళలు కూడా భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. ప్రసంగం మధ్యలో కిమ్ కన్నీళ్లు తుడుచుకుంటున్న విడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

అయితే గత కొన్నేళ్లుగా ఉత్తర కొరియా ఆర్థిక సంక్షోభంతో అల్లాడిపోతోంది. కరోనా వెలుగుచూసిన నాటి నుంచి కిమ్ తమ దేశ సరిహద్దులను మూసివేశారు. ప్రపంచంతో చాలా వరకు ఎలాంటి సంబంధాలు కొనసాగించడం లేదు. దీంతో వ్యాపార, వాణిజ్యాలు సాగక ఆర్థిక ఆర్థిక సంక్షోభం నెలకొంది. అక్కడ చాలా మంది తిండి, కనీస అవసరాలు తీరక పేదరికంలో మగ్గుతున్నట్లు గతంలో పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇలాంటి సమయంలో మరింత ఎక్కువ మంది పిల్లల్ని కనాలంటూ తల్లులకు కిమ్ సూచించడం విశేషం. ఇదిలా ఉండగా, కిమ్ పాలనతో కఠిన శిక్షల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చిన్నచిన్న కారణాలకే అక్కడ మరణ శిక్షలు విధిస్తుంటారు. గతంలో దక్షిణ కొరియాకు చెందిన విడియోలు చూశాడని ఓ వ్యక్తిని బహిరంగంగా చంపేశారు. ఇలాంటి సంఘటలెన్నో అక్కడ చోటు చేసుకున్నాయి. ఇలాంటి కఠిన ఆంక్షలతో ఉత్తరకొరియా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఓ యువకుడు తన కుటుంబంతో కలిసి రహస్యంగా ఉత్తరకొరియా నుంచి పారిపోయినట్లు కొన్ని కథనాలు వెల్లడించాయి. దీంతో ఇప్పుడా కుటుంబం కోసం కమ్ యంత్రాంగం తీవ్రంగా గాలిస్తున్నట్లు తెలుస్తోంది.

# అణిచివేతకు గురైనవారికోసమే జమ్ముకాశ్మీర్ బిల్లులు


## లోక్‌సభలో హోంమంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** జమ్ముకాశ్మీర్‌లో గడచిన 70 ఏళ్లుగా అణిచివేతకు గురయినవారి హక్కుల పరిరక్షణకోసమే ప్రభుత్వం నేడు కొత్త బిల్లులు తెచ్చిందని, వీటిద్వారా అణిచివేతకు గురయిన ప్రజలు, నిరాశ్రయులయిన వారికి చట్టసభల్లో తమ వాణి వినిపించుకునే అవకాశం కలుగుతున్నదన్నారు. జమ్ము కాశ్మీర్ రిజర్వేషన్ సవరణ బిల్లు, జమ్ముకాశ్మీర్ పునర్విభజన చట్టంపై చర్చను ప్రారంభించిన హోంమంత్రి అమిత్‌షా ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో కృషిజరుగుతున్నదన్నారు. వోటుబ్యాంకు రాజకీయాలతో నిమిత్తం లేకుండా ఉగ్రవాదం కట్టడికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. కాశ్మీరీ పండిట్లు ఇకపై కాశ్మీర్ లోయను విడిచివెళ్లే అవసరం రాబోదని అన్నారు. ఉగ్రవాదం కారణంగా కాశ్మీర్‌ను వీడి వెళ్లిపోతున్న ప్రజలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని అన్నారు. 70ఏళ్లుగా అణిచివేతకు గురయినవారి స్వేచ్ఛకోసమే ఈ బిల్లులు ప్రవేశపెట్టామని హోం మంత్రి చెప్పారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం గురించి కాంగ్రెస్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేసారు. దేశంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధిని విస్మరించిన పార్టీఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని విమర్శించారు. ప్రధానినరేంద్రమోడీ నిరుపేద కుటుంబంనుంచే వచ్చారని, ఇపుడు ప్రధాన మంత్రి అయానయరని, ఆయనకు నిరుపేదలు, వెనుకబడిన వర్గాల బాధలు క్షుణ్ణంగా తెలుసునని అన్నారు. సమగ్ర చర్చల అనంతరం ఈ రెండుబిల్లులను లోక్‌సభలో ఆమోదించారు. జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా ఇద్దరు కాశ్మీరీ వలసకుటుంబాలకు చెందిన వారిని, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌నుంచి ఒకరిని చట్టసభలకు నామినేట్‌చేసేందుకు వీలవుతుంది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, నియామకాలకోసం నిర్దిష్టమైన తెగలకు సంబంధించి భావసారూపనయతలను మార్చేందుకు జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ సవరణ బిల్లును ఆమోదించారు. ఆరుగంటలపాటు చర్చ జరిగిన తర్వాత ఈ బిల్లులు ఆమోదం పొందాయి. కాగా జమ్ముకాశ్మీర్‌లో మొత్తం 83 నియోజకవర్గాలుంటే ఈ బిల్లులో 90కి పెంచాలని నిర్ణయించారు. కాశీక్మర్ డివిజన్‌లో 46, జమ్ముడివిజన్‌లో 37స్థానాలు ఉండేవి. తాజా బిల్లులోకశ్మీర్ డివిజన్‌లో 47, జమ్ముడివిజన్‌లో 43కు పెంచినట్లు అమిత్‌షా వెల్లడించారు. ఆక్రమిత కాశ్మీర్ మనదేశంలోభాగమేనని అందుకే అక్కడ కూడా 24 స్థానాలను రిజర్వుచేసామన్నారు.

# దాడులకు ముందు భారీగా షార్ట్‌సెల్లింగ్..

## రూ.కోట్లు సంపాదించిన ఇన్వెస్టర్లు!



**హామాస్,డిసెంబరు6:** ఇజ్రాయెల్‌పై అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు చేసిన మెరుపుదాడి భీకరయుద్ధానికి దారితీసింది. ఈక్రమంలో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది.హమాస్ దాడి సమాచారం ముందే తెలిసినా కొందరు ఇన్వెస్టర్లు ఐదు రోజుల ముందు ఇజ్రాయెల్ కంపెనీ షెర్లను భారీగా కొనుగోలుచేశారట. అనంతరం వీటిద్వారా కోట్లను సంపాదించినట్లు సమాచారం. వీరిలో మిలిటెంట్లు కూడా ఉండవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి.'ట్రెండింగ్ ఆన్ టెర్రర్' పేరుతో అమెరికా నిపుణులు చేసిన పరిశోధన నివేదికతో ఇజ్రాయెల్ అధికారులు దర్యాప్తు మొదలు పెట్టారు.హమాస్‌దాడులకు ఇజ్రాయెల్ స్టాక్ మార్కెట్‌ల తీరుపై ట్రెండింగ్ ఆన్ టెర్రర్ పేరుతో అమెరికా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రాబర్ట్ జాక్సన్ జూనియర్,కొలంబియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రాబర్ట్‌జాక్సన్ జూనియర్, కొలంబియా యూనివర్సిటీకి చెందిన జోషువా మిట్సన అధ్యయనం చేశారు. వీటికిసంబంధించిన తాజా నివేదికను పరిశీలనకు ఉంచారు. ఇజ్రాయెల్ ఎక్స్ఛేంజ్ ట్రేడ్ ఫండ్ పరిశీలిస్తే సాధారణంగా రోజుకు ఏడువేల షెర్లు తగ్గిపోతాయని.. కానీ, అక్టోబర్ 2న మాత్రం ఈసంఖ్య ఏకంగా 2.27 లక్షలకు చేరినట్లు గుర్తించారు. ఈ తరహా షార్ట్ సెల్లింగ్ ఆర్థికంగా, గణాంకపరంగా అసాధారణమైనవిగా పేర్కొన్నారు. అమెరికా, టెల్ అవీవ్ స్టాక్ ఏక్స్ఛేంజీల్లో నిర్దిష్ట ఇజ్రాయెల్ కంపెనీలనుంచి ఈ కొనుగోళ్లు కనిపించాయని అమెరికా పరిశోధకులు వెల్లడించారు. ఇజ్రాయెల్‌పై దాడి జరిగే ముందు రోజుకూడా టెల్ అవీవ్ స్టాక్ మార్కెట్లో ఈ తరహా విక్రయాలు భారీగా పెరిగాయని అన్నారు.హమాస్ మిలిటెంట్లకు దీన్ని ఆపాదించడం ఊహానిజమైతే అయినప్పటికీ..అలా జరగడానికి విస్తృత అవకాశాలూ ఉన్నాయన్నారు. దాడి గురించి ముందుస్తుగా తెలిసినవారే ఇలా చేసిఉండవచ్చనే అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు నిధుల సమీకరణ విషయంలో హమాస్ మిలిటెంట్లతో పాటు పాలస్తీనా అనుకూల ఉగ్రవాద సంస్థల క్రిప్టోకరెన్సీ వాడకాన్ని తాజా నివేదిక ప్రస్తావించింది. ఆగస్టు 2021 నుంచి జూన్ 2023 మధ్యకాలంలో పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్,హెజ్‌బోల్లా కలిపి 134 మిలియన్ డాలర్లుకు పైగా విలువ క్రిప్టోకరెన్సీలను తీసుకున్నారని తెలిపింది.వీరిలో హమాస్ ఉగ్రవాదులే 41 మిలియన్ డాలర్లు విలువైన క్రిప్టో కరెన్సీ సొంతం చేసుకున్నట్లు వెల్లడించింది.



## ఫోర్బ్స్ శక్తివంతమైన మహిళల జాబితాలో నలుగురు భారతీయులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** భారత్‌కుచెందిన అత్యంత శక్తివంతమైన మహిళల జాబితాలో ఈసారి నలుగురు ప్రముఖులు చేరారు. ఒకరు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోపాటు మరో ముగ్గురు మహిళలను ఫోర్బ్స్ ఎంపికచేసింది. 64 ఏళ్ల సీతారామన్ బిజెపిలో సీనియర్‌నాయకురాలు. ఆర్థిక, కార్పొరేట్ వనయవహారాల మంత్రిగా ఉన్నారు. రక్షణమంత్రిగాకూడాపనిచేసారు. దేశంలో రెండో మహిళా కేంద్రమంత్రిగా ఆమె రికార్డుసాధించారు. ప్రస్తుతం ఆమె 32వర్యాంకులో ఉన్నారు. ఈమెతో పాటే మరో ముగ్గురు మహిళా పారిశ్రామికవేత్తలు, సిఇఒలు కూడా ఫోర్బ్స్‌కు ఎంపికయ్యారు. వీరిలో ఒకరు యువ పారిశ్రామికవేత్త హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఛైర్మన్ అయిన రోష్నీనాడార్ మల్హోత్రా. బిలియనీర్ పారిశ్రామికవేత్తగా ఉన్న రోష్నీ దేశంలో మొదటిసారి ఒక ఐటి కంపెనీని పర్యవేక్షిస్తున్న మహిళాగా వచ్చారు. ప్రపంచంలోనిశక్తివంతమైన మహిళల్లో 54వస్థాయిలో ఉన్నారు. ప్రస్తుతం ఆమె 60వ స్థానంలో ఉన్నట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రస్తుత ఛైర్‌పర్సన్ 60ఏళ్ల సోమా మండల్‌ను కూడా ఫోర్బ్స్ శక్తివంతమైన మహిళలజాబితాలో చేర్చింది. భువనేశ్వర్‌లో జన్మించిన ఆమె విద్యుత్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రురాలు. 35 ఏళ్లపాటు అనుభవం ఉంది. నాల్కోలో కెరీర్‌ప్రారంభించి ఆ తర్వాత సెయిల్‌కు వచ్చారు. సెయిల్‌లో ఉత్తమ డైరెక్టర్, ఛైర్మన్‌గా కూడా ఆమెకు గుర్తింపు లభించింది. అలాగే శక్తివంతమైన మహిళల జాబితాలో 70 ఏళ్ల కిరణ్‌మజుందార్‌షా కూడా నిలిచారు. బయోకాన్ లిమిటెడ్, బయోకాన్ బయోలాజిక్స్ అధినేతగా ఆమె సుపరిచితురాలు. బెంగళూరు ఐఐఎంకు ఛైర్‌పర్సన్‌గా కూడా వ్యవహరించారు. శాస్త్రీయ పరిశోధనలు, రసాయన శాస్త్రంలో ఆమె చేసిన కృషికిగాను ఆమెకు ఆత్మర్ గోల్డ్‌మెడల్ లభించింది. ప్రస్తుతం ఫోర్బ్స్ ఆమెను అత్యంత శక్తివంతమైన మహిళగా 70వ ర్యాంకులో ఉన్నారు.

## పార్లమెంటుపై దాడిచేస్తానన్న 'పన్నూ'

### ప్రాంగణంవద్ద భారీ భద్రతా ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ మరోసారి హద్దుదాటి వ్యాఖ్యలు చేశాడు.ఖలిస్తానీ ఉగ్రవాది,నిషేధిత 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ మరోసారి భారత్‌పై బెదిరింపులకు పాల్పడ్డాడు. పార్లమెంట్‌పై దాడి చేస్తామంటూ అతడు విడుదల చేసిన వీడియో కలకలం సృష్టిస్తోంది. దీంతో ఢిల్లీలో అలర్ట్ ప్రకటించారు. ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ నాలుగున మొదలైన ఈ సమావేశాలు డిసెంబర్22 వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో డిసెంబర్ 13 లోగా పార్లమెంట్‌పై దాడికి పాల్పడతామని పన్నూ చేసిన బెదిరింపులను.. భద్రతా సంస్థలు సీరియస్‌గా తీసుకున్నాయి. పార్లమెంట్ ప్రాంగణం భద్రతను కట్టుదిట్టం చేశాం. సమావేశాలు జరుగుతున్నప్పుడు.. మేం అత్యంత అప్రమత్తంగా ఉంటాం. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను అనుమతించం. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని భద్రతాధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు.

అలాగే ఢిల్లీవ్యాప్తంగా కూడా భద్రతను పెంచినట్లు తెలిపారు. సరిగ్గా డిసెంబర్ 13నే 2001లో పార్లమెంట్‌పై దాడి జరిగింది. ఆదాడికి సూత్రధారి అయిన పన్నూ ప్రస్తుతం విడుదల చేసిన వీడియో దర్శనమిచ్చింది. తనను చంపేందుకు భారతదేశ ఏజెన్సీయే కుట్రచేశాయని, దానికి ప్రతిస్పందనగా ఈ దాడి ఉంటుందని బెదిరించాడు.

## పార్ట్‌టైం జాబ్ మోసాలు.. 100కిపైగా వెబ్‌సైట్లపై కేంద్రం నిషేధం



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** వ్యవస్థీకృత అక్రమ పెట్టుబడులు, టాస్క్-ఆధారిత పార్ట్‌టైం జాబ్ మోసాలను అరికట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుంది. ఈ తరహా మోసాలకు కారణమవుతున్న వెబ్‌సైట్లపై కొరడా ఝుళిపించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సిఫార్సుల మేరకు దాదాపు 100కు పైగా వెబ్‌సైట్లను కేంద్ర ఐటి శాఖ బ్లాక చేసింది. ఈ మేరకు బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. వ్యవస్థీకృతంగా మోసపూరిత పెట్టుబడులు, పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో జరుగుతున్న ఆన్‌లైన్ నేరాలపై కేంద్ర హోం శాఖకు చెందిన ఇండియన్ సైబర్‌క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ విభాగం ఇటీవల పరిశీలన చేపట్టింది. ఇందులో భాగంగానే ఈ తరహా మోసాలు జరుగుతున్న కొన్ని వెబ్‌సైట్లను గుర్తించి వాటిని తక్షణమే బ్లాక్ చేయాలని ఐటి శాఖకు సిఫార్సు చేసింది. ఈ క్రమంలోనే కేంద్ర ఐటి శాఖ తమ ప్రత్యేక అధికారాలతో 100కిపైగా వెబ్‌సైట్లపై నిషేధం విధించింది. ఆర్థిక నేరాలను ప్రోత్సహిస్తున్న ఈ వెబ్‌సైట్‌లను విదేశీ వ్యక్తులు నిర్వహిస్తున్నట్లు ఐటిశాఖ తమ ప్రకటనలో వెల్లడించింది.

డిజిటల్ ప్రకటనలు, చాటన మెసెంజర్స్, రెంటెడ్ అకౌంట్లను వినియోగించి వీరు తమ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు తెలిపింది. ఇలా ఆర్థిక మోసాల నుంచి వచ్చిన సొమ్మును క్రిప్టో కరెన్సీలు, విదేశీ ఎటిఎం కార్డులు, ఇంటర్నేషనల్ ఫిన్‌టెక్ కంపెనీల సాయంతో మనీలాండరింగ్ చేస్తున్నారని తాము గుర్తించినట్లు ఐటిశాఖ పేర్కొంది. అయితే ఈ వెబ్‌సైట్ల వివరాలను కేంద్రం వెల్లడించలేదు. ఇటీవల మహాదేశ్ బెట్టింగ్ యాప్ వివాదం నేపథ్యంలో అక్రమంగా బెట్టింగ్‌కు పాల్పడే 22 యాప్‌లు, వెబ్‌సైట్లపై కేంద్రం నిషేధం విధించిన విషయం విదితమే. వాటిలో మహదేవ్, రెడ్డీ అన్న ప్రెస్టోప్రో వంటి యాప్‌లు ఉన్నాయి.



## చెన్నైలో మింగ్‌చౌ తుపానుకు 17 మంది మృతి

**చెన్నై, డిసెంబరు 6:** మింగ్‌చౌ తుపానుకారణంగా చెన్నై నగరంలో మొత్తం 17 మంది వరకూ చనిపోయారు. వీరిలో ఐదుగురిని ఇప్పటికీ గుర్తించాల్సి ఉంది. మరో ఆరుగురు కొట్టుకునిపోగా వారిలో ఒకరు ఐసిఎఫ్ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్‌గా గుర్తించారు. కిల్‌పాక్‌లో ఆతడు వరదనీటిలో కొట్టుకునిపోయాడు. రుక్మాంగధన్ పోలీస్ క్వార్టర్‌లోని తన ఇంటికి తిరిగి వస్తుండగా కిల్పాక్ వద్ద అదుపు తప్పి వరదనీటిలో పడిపోయాడు. ఆస్పిరన్ గార్డెన్ కాలనీ వద్ద పక్కనే నడుస్తుండగానే ఈసంఘటన జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని గుర్తించి స్వాధీనంచేసుకుని పోస్టుమార్టంకు పంపించారు. ఇక్కడికి ఐదు పర్లాంగులదూరంలో ఉన్న రోడ్డు జంక్షన్‌లో మరో ఇద్దరిని కూడా వెలికితీసే పనులు చేపట్టారు. ఆజంక్షన్ సమీపంలో తవ్విన రోడ్డులో వారు పడిపోయారు. అక్కడికి సమీపంలోనే కంటైనర్‌ను ఉంచారు.

నిర్మాణ రంగ కార్మికులు ఈ కంటైనర్‌లో ఉంటున్నారు. వారిలో ముగ్గురిని రక్షించారు. చెన్నై నగరంలో ఇలా కొట్టుకునిపోయినవారి ఆచూకీని గుర్తిం చేందుకు పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. సినీ నటులు ఆమీర్‌ఖాన్, విష్ణువిశాల్ వంటి వారినికూడా ఈ సహాయక చర్యల్లో రక్షించారు. మరోపక్క ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది సహాయక కార్యక్రమాలో తలమునకలయి ఉన్నారు. నగరంలో కొన్ని ప్రాంతాల్లో పడవల్లో వెళ్లి పనులు చేపడుతున్నారు.



# తూర్పుగోదావరి, కాకినాడ
# డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
07 గురువారం డిసెంబర్, 2023



# అంతర్జాతీయ తెలుగు మహా సభలకు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

-కేంద్రమంత్రి పసుపతి కుమార్ పరాస్

-ఒబిసి జాతీయ అధ్యక్షులు కె.లక్ష్మణ్

- పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య రాజు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 6 (ప్రభాతవార్త):**



ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ , చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అంధ్రమేవ జయతే అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా జనవరి 5,6,7 తేదీలలో శ్రీ రాజరాజనరేంద్రుల పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల అధినేత చైతన్యరాజు తెలిపారు.పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, మహాసభల ముఖ్య సమన్వయ కర్త కేశిరాజు రామప్రసాద్, సలహాదారు తాతా సాయిబాబా కలసి హైదరాబాద్ లో దిల్ ఖుష్ అతిధి గృహం ప్రత్యేకంగా కలసి ఆహ్వానించినట్లు తెలిపారు.జనవరి 5 వ తేదీ సాయంత్రం"పూర్ణకుంభ పురస్కారాల ప్రధానోత్సవ సభకు ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రాచీన రాజ , కవుల వంశీకులను, కీర్తి శేషులైన తెలుగు వెలుగుల కుటుంబాల వారిని, నేటి ప్రఖ్యాత సాహితీ,చలనచిత్ర ,లలిత కళల కు సేవలందించిన లబ్ద ప్రతిష్టులకు, పత్రికలకు, అంతర్జాతీయ, జాతీయ సాంస్కృతిక తెలుగు సంఘాలకు "పూర్ణకుంభ కుంభ పురస్కారాలు" ప్రదానం చేసి ఆత్మీయ సందేశాన్ని ఇవ్వనున్నారని శ్రీనివాస్ తెలిపారు.అదేవిదంగా కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి పసుపతి కుమార్ పరాస్,ఒడిసి జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యుడు,ఎంపి కె.లక్ష్మణ్ జనవరి 6 వ తేదీన జరిగే మహాసభలకు హాజరుకానున్నారని మాజీ ఎంఎల్ సి చైతన్యరాజు,రవి వర్మ తెలిపారు.






# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

## పూల మాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాంలో పలు గ్రామాల్లో బుధవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ప్రధానకార్యక్రమం స్థానిక పాతబస్టాండ్లో అంబేద్కర్ కాంస్యవిగ్రహానికి ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువతీ, యువకులు అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సిద్ధాంతాలను అనుసరించాలని కోరారు. అదేవిధంగా స్థానిక గోపాల్నగర్లో అంబేద్కర్ విజ్ఞాన్భవన్లో అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి సైతం పలువురు ఘనంగా నివాళు లర్పించారు.అంబేద్కర్నగర్, భీమ్నగర్, దరియాలతిప్ప, పరంపేట, దొమ్మేటిపేట, వికాసాకాలనీ, మెట్టకూరు తదితర ప్రాంతాల్లో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి మునిస్వామి, ఎస్సీ రఘునాయగం, మున్సిపల్ కమీషనర్ అరుళ్ ప్రకాశం, ఎస్సీ నాయకులు పండు సిద్దార్థ, గంటా మనోజ్, చెల్లి గోపి, డి అనిత తదితరులు పాల్గొన్నారు.



# మొద్దునిద్రలో వైసీపీ ప్రభుత్వం..

## అన్నదాత ఆక్రోశిస్తున్నా ఆదుకోరా?

## టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దాసరి..

**అంబాజీపేట,డిసెంబర్ 6, ప్రభాతవార్త..**

మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా చూస్తున్న భారీ వర్షాలకు చేతికొచ్చిన పంట నేల పాలవటంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను చూసేందుకు వైసిపి ప్రభుత్వం మొద్దునిద్రను వీడాలని, అన్నదాత ఆక్రోశిస్తున్నా ఆదుకోరా? అంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

మిచౌంగ్ తుఫాన్ భారీ వర్షాలకురాష్ట్రం అల్లకల్లోలంగా తయారైతే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చునిమూడు రోజులుగాలోతట్టు ప్రాంతాల్లో పూరి గుడిసెల్లో

నివసిస్తున్న ప్రజలకు కనీసం ఒక కేజీబియ్యం ఇచ్చిన పాపను పోలేదన్నారు. కనీసంఒక పూట భోజనం కూడా పెట్టలేనిపరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందంటేచాలా సిగ్గుచేటని, తక్షణమే తెల్ల రేషన్కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 25కేజీలు బియ్యం, నిత్యవసర సరుకులు,నగదు పంపిణీ చేయాలనితెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం గత ఏడాది కాలంగాకేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యాన్నిమాత్రమే రేషన్ ద్వారా ప్రజలకు ఇస్తుందని,రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సినబియ్యాన్ని ఏడాది నుంచిఇవ్వకుండా ప్రజలను మాయ చేస్తుందని ఆరోపించారు.ఏడాది నుండి ఇవ్వకుండా ఉన్న బియ్యాన్ని కూడాతక్షణమే ప్రజలకు పంపిణీ చేయాలనిడిమాండ్ చేసారు.అదేవిధంగాపంట చేతికొచ్చే సమయంలో నీటి పాలైన పంటను తక్షణమే కొనుగోలు చేసి అన్నదాతను ఆదుకోవాలని కోరారు. అంతకుముందు నీట మునిగిన వరిచేలను, లోతట్టు ప్రాంతాల్లో నీట మునిగిన ఇళ్లను పరిశీలించి రైతులకు, నివాసితులకు ధైర్యాన్ని చెప్పారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.



# పంట నష్టం నమోదు చేసి నివేదిక అందచెయ్యాలి

## రైతు లకు ఎటువంటి నష్టం లేకుండా చూడాలి

## జిల్లా ప్రత్యేక అధికారి వివేక్ యాదవ్

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ప్రభాత వార్త**

మిచౌంగ్ తుఫాను కారణంగా జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన సంభవించిన పంట నష్టాలను గుర్తించి రైతులకు పూర్తి భరోసా ఇచ్చే విధంగా సంతృప్తి పరచడం లక్ష్యంగా ఎన్యూమరేషన్ చేయాలని సీనియర్ ఐఏఎస్ అధికారి, జిల్లా ప్రత్యేక అధికారి, సి ఆర్ డి ఎ కమీషనర్ వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. కె.మాధవీలత లు అధికారులను ఆదేశించారు. బుధవారం తుఫాను అనంతరం పరిస్థితులపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ప్రత్యేక అధికారులు, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో తాడేపల్లి నుంచి ముఖ్యమంత్రి శ్రీవైయస్ జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి జిల్లా ప్రత్యేక అధికారి వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత, జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, జిల్లా ఎస్పీ పి. జగదీష్, మున్సిపల్ కమిషనర్ కే.దినేష్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తుఫాన్ వలన నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని, ఆమేరకు రైతుల్లో కలెక్టర్లు భరోసా కల్పించాలన్నారు. తేమ శాతం ఉన్న పంటను కొనుగోలు విషయంలో అధికారులు రైతుల పక్షాన నిలిచి, సానుభూతి పెంపొందించే విధంగా అండగా నిలవాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆకాల వర్షాల కారణంగా ఇబ్బందులకు గురి అయిన ప్రజలకు అవసరమైన పునరావాస కేంద్రాల ద్వారా సహాయ సహకారాలు అందజేస్తు, అందుకు అను గుణంగా కలెక్టర్లు నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. ఆమేరకు అది కారులందరూ బాధ్యత వహించాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు.అనంతరం ప్రత్యేక అధికారి వివేక్ యాదవ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. తుఫాను కారణంగా దెబ్బతిన్న రహదారులను గుర్తించి అత్యంత ప్రాధాన్యతతో వెంటనే మరమ్మతులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. ప్రతి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న డ్రైన్లు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు, శానిటేషన్ పై దృష్టి సారించాలన్నారు. ప్రజల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా అత్యంత జాగ్రత్త ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న రెండు నెలల్లో ఎదుర్కునే పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకుని ప్రణాళిక లను సిద్ధం చేసుకోవాలన్నారు. రబీ సీజన్ సాగు నీరు, ప్రజల అవసరాలకు అనుగుణంగా త్రాగునీటి కూడా అందుబాటులో ఉండే విధానం పై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. జిల్లా ప్రత్యేక అధికారి వివేక్ యాదవ్ కి జిల్లాలో చేపట్టిన తుఫాను ప్రభావం, అనంతరం గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లాలో చేపట్టిన చర్యలు పై కలెక్టర్ మాధవీలత వివరాలు తెలిపారు. వర్షాల కారణంగా పొలాల్లో నీరు నిలువ ఉండి పంటలు నష్టపోయిన ప్రాంతాలలో వ్యవసాయ శాఖ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాలు ఉన్నట్లయితే నమోదు చేసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి ఇతర ఏ నష్టాలైనా ఉన్నట్లయితే రెండు రోజులలో నివేదిక అందచేస్తామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ల ను చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 16 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందన్నారు. పొలాల్లో నీరు నిల్వ ఉన్న చోట్ల ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా బయటకు తోడించడం జరిగిందని చెప్పారు. ఉద్యానవన పంటలకు సంబంధించి జిల్లాలో బనానా, టమోటా, దోస పంటలకు నష్టం వాటిలిందని క్షేత్రస్థాయిలో ఆయా ఆర్బికె లు వారీగా




వివరాలు సహకరించడం జరుగుతున్నట్టు పేర్కొన్నారు..వివేక్ యాదవ్ విద్యుత్ శాఖ పై సమీక్షిస్తూ విద్యుత్తు ఆటంకం లేకుండా వంగిన , విరిగిన విద్యుత్ స్తంభాల స్థానంలో వెంటనే కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్దరించాలన్నారు. పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించాలి, పాఠశాల ఆవరణలో నీటితో నిండి ఉంటే అవసరం మేరకు మోటార్ల ద్వారా తోడించే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈఓ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా.కె..మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్క రైతు నష్టపోకుండా హార్వెస్టింగ్ పూర్తయిన ప్రతి రైతు నుంచి ధాన్యం ఆఫ్లైన్ ద్వారా కొనుగోలు చేసి మిల్లర్స్ పంపించడం జరిగిందన్నారు. ఇంకా 24 వేల ఎకరాలలో హార్వెస్టింగ్ చేయాల్సిందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 128 మంది గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి మందులు అందిస్తూ సురక్షిత ప్రాంతాల్లో ఉంచామని అన్నారు. ప్రజలకు సురక్షితమైన తాగునీటి అందించే దిశగా క్లోరినైజేషన్ చేసి వాటర్ ని సరఫరా చేస్తున్నా మన్నారు. ఇరిగేషన్ సంబంధించి గోదావరి నీటిమట్టం 11.75 అడుగులు ఉందని, ఎగువున వున్న భద్రాచలం నుంచి వాటర్ వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.ఎస్పీ పి జగదీష్ మాట్లాడుతూ, రక్షణ భద్రత విషయంలో సంభందిత శాఖల తో సమన్వయం సాధించడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ మాట్లాడుతూ హార్వెస్టింగ్ పూర్తయిన రైతులు నుంచి ధాన్యాన్ని సేకరించి ఆఫ్లైన్ విధానంలో మిల్లులకు తరలించడం జరిగిందన్నారు. ఏ ఒక్క రైతుకు నష్టం కార్యచరణ ప్రణాళికతో పక్కాగా అధికారులకు క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. ఇప్పటికే క్షేత్ర స్థాయి లో పర్యటించి సూచనలు చేశామన్నారు. మున్సిపల్ కే దినేష్ కుమార్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో 12 వార్డుల్లో తుఫాను కారణంగా నిలవవున్న వాటర్ ను గుర్తించి తోడించడం జరిగిందన్నారు. నిన్నటి రోజున టైఫూన్ గాలుల్లో దెబ్బతిన్న పడిపోయిన చెట్లను, విద్యుత్ స్తంబాలను తొలగించడంతో పాటు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి శానిటేషన్ చేస్తున్నామని పేర్కొన్నారు. డ్రైన్సు, అంతర్గత రహదారులు దెబ్బతిన్న వాటిని పరిశీలించి మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, నగరపాలక సంస్థ కమిషనర్ కే దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ సి జగదీష్, డిఆర్ఓ జీ నరసింహులువివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బీబత్సం.. అతలాకుతలం.. అస్తవ్యస్తం...



-భారీ వర్షంతో చెరువులుగా మారిన పంట పొలాలు

-ఈదురు గాలులతో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు చెట్లు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 6 (ప్రభాతవార్త):**

మి చౌంగ్ తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలు నీట మునిగి చెరువులుగా మారాయి. ఈదురుగాలులతో విద్యుత్ స్తంభాలు చెట్లు నేలకొరిగి అతలాకుతలమై అస్తవ్యస్తంగా మారింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలోని వరి అరటి, మునగ,శెనగ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షపు నీటికి వాగులు,కాలువలు పొంగి పొర్లడటంతో రోడ్లన్నీ నీట మునిగాయి.పలు గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో అర్ధరాత్రి కురిసిన వర్షానికి ఇళ్లలోనికి నీరు చేరి ముంపుకు గురయ్యాయి. కాకినాడ జిల్లా జగ్గంపేట, ప్రత్తిపాడు, తుని, ఏలేశ్వరం, పెద్దాపురం, గండేపల్లి మండలాలలోని పలు గ్రామాలలో నీటి ఉధృతికి వరి పనులు కొట్టుకుపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం, అంబాజీపేట, ఆలమూరు, మండపేట, రావులపాలెం మండలాలలోనూ వరి పంట నీటి ముంపుకు గురైంది. తూర్పుగోదావరి జిల్లాలోని గోకవరం, రాజానగరం, కోరుకొండ, కొవ్వూరు, సీతానగరం మండలాలలో వరి, మునగ,అరటి మొక్కజొన్న పంటలు నీట ముంపుకు గురై నీటి ఉధృతికి కొట్టుకుపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బుధవారం మధ్యాహ్నం నుండి వర్షానికి తెరిపి ఇవ్వడంతో కాకినాడ జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మాధవీలత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ప్రతీ మండలంలోని గ్రామ గ్రామాన పర్యటించి తుఫాన్ పంట నష్టం అంచనా వేయాలని అదేవిధంగా గ్రామాలలో విద్యుత్ సౌకర్యం అంతరాయం లేకుండా చేయాలని తుఫాన్ ప్రభావం వలన ఏ ఒక్కరు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని ఆదేశించారు. దీంతో ఆయా గ్రామాలలోని అధికారులు పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు. మరో ప్రక్క జనసేన, టిడిపి, బిజెపి పార్టీ నేతలు ముంపు ప్రాంతాల్లో పర్యటించి తక్షణం రైతులను ఆదుకోవాలని తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ పలుచోట్ల నిరసనలు వ్యక్తం చేశారు. భయభ్రాంతులకు గురి చేసిన టోర్నడోలు తుఫాను ప్రభావంతో కాకినాడ జిల్లాలోని అన్నవరం పంపానది తీరంలో సుడిగాలి బీబత్సం చేయడంతో భక్తులు స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.ఈ టోర్నడోలతో ఆ ప్రాంతంలోని చెట్లు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రతీ ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుని తగిన నష్టపరిహారం అందించాలని పలువురు కోరుతున్నారు.

# మి చౌంగ్ తుఫాన్ నష్టాలు అంచనాకు అధికారులు బృందాలు.

- అరటి తదితర పంటలకు తీవ్ర నష్టాలు.

- కోతకు గురైన ఆత్రేయపురం వాకింగ్ ట్రాక్.

**ఆత్రేయపురం, నవంబర్ 6( ప్రభాత వార్త )**

కోనసీమ జిల్లా వ్యాప్తంగామి చౌంగ్ తుఫాన్ ప్రభావానికి ఆత్రేయపురం మండలం వివిధ గ్రామాలలో అరటి,వరి, పువ్వులు ఉద్యానవన పంటలకు తీవ్ర నష్టాలు వాటిల్లాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో ఆత్రేయపురం జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, ఎంపీపీ కుండఅన్నపూర్ణ, ఆప్కాస్ట్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, ఎంపీడీవో నాతి బుజ్జి, వివిధ శాఖల అధికారులు, నష్టాల అంచనా బృందాలు, ర్యాలీ, ఆత్రేయపురం, వెలిచేరు, రాజవరం, నార్కెట్ మిల్లి గ్రామాలలో, పంట పొలాలలో పర్యటించి రైతులు ప్రజల నుంచి వివరాలు సేకరించారు. అలాగే ఆత్రేయపురం లో గ్రామ ప్రజల కోరిక మేరకు రుడ, ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ భారీ వర్షాలకు మొత్తం కొట్టుకుపోయింది. ఉపాధి హామీ సిబ్బంది సాయంతో పంటబోదులు పూడికతీత పనులు, గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టాల్సిందిగా స్థానిక సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. కాగా మండలం వివిధ గ్రామాలలో అరటి, వరి, పువ్వులు, పసుపు, జామ, కొబ్బరి, కంద తదితర పంటలు నేల నంటాయి. ఆరుగాలో శ్రమించి పెట్టుబడి పెట్టి పంట చేతికొస్తున్న దశలో తుఫాను కారణంగా నష్టాలు పాలు కావడంతో ఈ ప్రాంత రైతులు బోరున వినిపిస్తున్నారు. తగు రీతిలో ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.ఈ కార్యక్రమాలలో మండల వ్యవసాయ అధికారి జె పట్టాభి రామయ్య, ఇరిగేషన్ ఏ ఈ,పి. సత్యనారాయణ, ఈవోపీఆర్ఆర్ డి శ్రీనివాసరావు, సర్పంచులు వేముల శ్రీనివాస్, పాలా నాగేశ్వరరావు, గంటి విజయభారతి, ఎంపీటీసీ సభ్యులు వేముల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శులు కృష్ణమాచార్యులు, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఆయా గ్రామాల వీఆర్వోలు,సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరంలో భారీ వర్షం -ఈదురు గాలులు


### -పంపాలో హడలెత్తించిన టోర్నడో

### -రత్నగిరి సత్యగిరి కొండల కూలిన భారీ వృక్షాలు.

### -కొండ దిగువకు వాహనాలు బంద్.

**కాకినాడ కలెక్టరేట్ డిసెంబర్ 6 (ప్రభాతవార్త):**

కాకినాడ జిల్లా పత్తిపాడు,తుని నియోజవర్గ పరిధిలో అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది.అన్నవరం సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంనకు చెందిన రత్నగిరి, సత్యగిరి కొండ ప్రాంతాలలో రోడ్లపై భారీ వృక్షాలు సైతం నేలకొరిగాయి. భారీ వృక్షాలు రోడ్లపై పడటంతో కొండ దిగువకు వెళ్లే వాహనాలన్నీ కూడా బంద్ అయ్యాయి. దేవస్థానం గోశాలలో కోడిదూడను ఆవుల మంద పొడవడంతో సకాలంలో పశువైద్యులు వైద్యం అందివ్వపోవడంతో దూడ మృతి చెందిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.అన్నవరం గ్రామంలో మోకాళ్ళ లోతు నీరు రోడ్లపై ప్రవహించడంతో ప్రయాణికులు, భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.అధికారులు తక్షణమే స్పందించి రోడ్లపై పడిన వృక్షాలను వెంటనే తొలగించాలని అధికారులను కోరారు.పంపానది సుడిగాలి (టోర్నడో) వీస్తూ చక్కెరలు కొట్టడంతో భక్తులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు.ఈ సుడిగాలి కి ఆ ప్రాంతంలో చెట్లు నేలమట్టం అయ్యాయి.





# వికలాంగ ధ్రువీకరణ పత్రాలు 14, 15 తేదీల్లో జారీ

**యానాం డిసెంబర్ 6,ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాంలో వికలాంగులైనవారికివికలాంగ ధ్రువీకరణ పత్రాలు ఈనెల 14,15 తేదీల్లో జారీచేస్తున్నట్లు బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డైరెక్టర్ టి రవిశంకర్ ప్రకటనలో తెలిపారు. వికలాంగ ధ్రువీకరణ పత్రాలు జారీకోసం ఆ రెండురోజులు పుదుచ్చేరి నుంచి ఎముకలు, . మానసిక,నరాలు, కళ్లు, చెవి, ముక్కు, గొంతు సంబంధిత వైద్యులు వస్తున్నారన్నారు. దీనికి ముందస్తుగా 8,9,11 తేదీల్లో శుక్ర, శని, సోమవారం ఆయా గ్రామాల్లో ఉన్న సావిత్రిగనగర్, గిరియాంపేట, దరియాలతిప్ప, పరంపేట, మెట్టకూరు, కనకాలపేటల్లోని ఆయా ఆరోగ్య సబ్సెంటర్ తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పట్టణ ప్రజలు యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో నమోదు చేసుకోవాలని పేర్లు నమోదుకు ఆధార్, రేషన్ కార్డులు, పాతధృవీకరణ పత్రం, రెండు ఫోటోలు వెంట తీసుకురావాలని సంబంధిత దరఖాస్తులను గ్రామంలోనే పొందవచ్చునన్నారు.

# ఆదర్శనీయుడు అంబేద్కర్

### -రాజ్యాంగం ఆంధ్రాలో అమలైన రోజే ఘనమైన నివాళి

### -మాజీ ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట రూరల్ డిసెంబర్ 6 (ప్రభాతవార్త):**

అంబేద్కర్ ఆదర్శనీయుడని ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కొత్తపేట సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆంధ్రప్రదేశ్ లో అమలుకు నోచుకోవడం లేదని ఇది దేశ చరిత్రలోనే అన్యాయమని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడికి అమలయ్యేలా అందరూ కృషి చేయాలని అన్నారు.మన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు తలమానికంగా, పటిష్టంగా మనకు అందించిన అంబేద్కర్ మహనీయుని ఘనంగా నివాళులు అర్పించడం ఆయనకు మనం ఇచ్చే గౌరవమని సత్యానందరావు అన్నారు.




# రైతుల తడిసిన ధాన్యాన్ని వెంటనే కొని రైతులను ఆదుకోండి

### -తడిసిన ధాన్యాన్ని కలెక్టర్ శుక్లా కు చూపి వినతి

### -రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ

**కాకినాడ కలెక్టరేట్ డిసెంబర్ 6 (ప్రభాతవార్త):**

తుఫాన్ కారణంగా కళ్ళాల్లో ఆరబోసి బరకాలు కప్పి నిల్వ చేసిన ధాన్యం విపరీతంగా గాలి వర్షంతో ముంపుకు గురై తడిసిపోయిందని వెంటనే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆ తడిసిన ధాన్యాన్ని శాంపిల్స్ పట్టుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా కి చూపించి వినతిపత్రం అందజేశారు.రైతులను ఆన్లైన్ పద్ధతి,లో కాకుండా ఉన్నపలంగా ధాన్యం కొనుగోలు చేసి వెంటనే తరలించాలని విన్నవించుకున్నారు. ఆమె వెంటనే స్పందించి జాయింట్ కలెక్టర్ ఇలక్కియా కు సూచనలు ఇచ్చి రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ఆఫ్ లైన్ పద్ధతిలో కొనుగోలు చేయాలన్నారు.రైతుల సమస్యను వెంటనే పరిష్కరించిన కలెక్టర్ కృత్తికా శుక్లా కి నెహ్రూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆయన వెంట జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తదితరులు ఉన్నారు



# అధికారులు స్పందన పై బొమ్మూరు కాలనీవాసులు హర్షం

**రాజమండ్రి బ్యూరో డిసెంబర్ 6 (ప్రభాతవార్త):**

తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాల వలన బొమ్మూరు రాఘవేంద్ర కాలనిలో వర్షపు నీరు బయటకు పోయే మార్గం లేక ఇళ్ళలోనికి వెళ్లి పూర్తిగా ములుగుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాజమండ్రి రూరల్ టిడిపి అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, మాజీ ఎం పి టి సి. పలివేల సత్యనారాయణ జిల్లా పంచాయతీ అధికారికి, రూరల్ మండలం తహసీల్దార్ కు,రూరల్ మండలం ఎంపిడిఓ కు,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డికి సమాచారం అందించారు.దీంతో స్పందించి పంచాయతీ సిబ్బంది తో కాలువ పూడిక తీసే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో వెంటనే జెసీబీ తో జాతీయ రహదారి ఆనుకుని వున్న ప్రధాన కాలువను శుభ్రం చేయగా నీరు మొత్తం బయటికి పోయే విధంగా చేయడంతో రాఘవేంద్ర నగర్లో రోడ్లు కనిపించడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో కామిని భాస్కర్,పితాని రాజు, చికట్ల సూరిబాబు, మారయ్య, చిటికెన దుర్గా ప్రసాద్, ఆరు,సత్తార్, పిల్లి చిరంజీవి, పిల్లి శివ, పలువేల శ్రీను,రెడ్డి చంద్రరావు,వీరబాబు, కబాలి, చోల్లంగి శ్రీను,ఆటో శివ,తదితరులు పాల్గొన్నారు.



# తుఫాను భీబత్సం తడిసిన ధాన్యం

**చాగల్లు,డిసెంబర్06,ప్రభాత వార్త**

మిచాంగ్ తుఫాను వల్ల రైతాంగానికి తీవ్ర నష్టం జరిగిందనిపంటలు నష్టపోయిన రైతాంగాన్ని తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం తూర్పుగోదావరి జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా బుధవారం తూర్పు గోదావరి జిల్లా,కొవ్వూరు నియోజకవర్గంలో చాగల్లు మండలం పలు గ్రామాల్లో సందర్శించి నష్టపోయిన పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని గత రెండు రోజులుగా కురిసిన వర్షాలు కారణంగా చేతికొచ్చిన కోసిన పంట కల్లలో తడిచి మునిగిపోయి నష్టానికి గురయ్యింది..ప్రభుత్వం తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చిల్లులు లేని సంచులను సరఫరా చేయాలని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర హెూం మంత్రి గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చినప్పుడు రైతులకు తారు బల్లలు కొనుగోలు చేసి అందించాలని కోరినప్పటికీ స్పందించలేదన్నారు.ప్రధానంగా చేతికొచ్చిన అరటి నేలమట్టమయ్యాయని, కోతకొచ్చిన లోతట్టు ప్రాంతాల్లో మినప వేరుశనగ తోట ముంపునకు గురయ్యిందని తెలిపారు..





# చిరస్మరణీయుడు నున్న శేఖర్ రావు

### -తిరుమల చైర్మన్ తిరుమల రావుని పలువురు పరామర్శ

**రాజమండ్రి బ్యూరో డిసెంబర్ 6 (ప్రభాతవార్త):**

తిరుమల స్కూల్ చైర్మన్ తిరుమల రావు తండ్రి నున్న శేఖర్ రావు చిరస్మరణీయుడని శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషన్ రాజు,రాష్ట్ర పచ్చదనం,సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ రాజమండ్రిరూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వరరావు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు,శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణు గోపాలకృష్ణ లు అన్నారు.తిరుమలరావు తండ్రి నున్న శేఖర్ రావు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న వారు ఆయన కుమారులు నున్న తిరుమలరావు, నున్న కృష్ణ, నున్న సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి శేఖర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . పరామర్శించిన వారిలో కాతేరు కన్వీనర్లు కళ్యాణ్,యాజ్జు వాసు, పెనుమాక సునీల్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# రైతులకు న్యాయం చేయాలి

### - జనసేన ఇంచార్జ్ బత్తుల.

**సీతానగరం డిసెంబర్ 6 ప్రభాతవార్త.**

మిచౌంగ్ తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుని వారికి న్యాయం చేయాలని జనసేన రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల బలరామకృష్ణ అన్నారు. జనసేన ఉమ్మడి జిల్లా నా సేన నా వంతు ఇంచార్జ్ బత్తుల వెంకటలక్ష్మి, బత్తుల బలరామకృష్ణ నియోజకవర్గంలో ముంపుకు గురైన పలు కాలనీలలోనూ నీట మునిగిన పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు తక్షణమే న్యాయం చేయాలని పంట నష్టపోయిన వారికి పరిహారం అందజేయాలని తడిసిన రంగు మారిన ధాన్యాన్ని నిబంధనలు సడలించి కొనుగోలు చేయాలని అన్నారు అలాగే ముంపుకు గురైన ప్రాంతాలలో ప్రజలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసి వారిని ఆదుకోవాలని అన్నారు. మండల కన్వీనర్ వెంకటేశ్వరరావు, మద్దాల ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు.



# ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే గొల్లపల్లి పర్యటన

**యానాం డిసెంబర్ 6,ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాం లో మిచాంగ్ తుఫాను నేపధ్యంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు ముంపుకు గురైన గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ పర్యటించారు. ఈ సందర్భంగా తీర గ్రామాలైన కురసాంపేట,గురు కృష్ణాపురం తదితర ప్రాంతాల్లో వర్షపునీరు చేరిన ఇళ్లను ఆయన పరిశీలించారు. ఇళ్లల్లోకి నీరుచేరడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కురసాంపేట గ్రామాన్ని ఆనుకుని ఉన్న కల్వర్టు పూర్తిగా పాస్టిక్ తదితర వ్యర్థాలతో నిండిపోవడంతో వర్షపునీరు చివరకు ప్రవహించకపోవడంతో నీరు నిల్వ ఉండిపోతుందన్నారు. కల్వర్టు నిర్మాణ పనులు తక్షణం పూర్తిచేయాలని ఎమ్మెల్యే గొల్లపల్లి పిడబ్ల్యుడి అధికారులను ఆదేశించారు. అదేవిధఃగా 1996 తుఫానువల్ల నష్టపోయిన కుటుంబాలకు మంజూరు చేసిన గృహాలు శిధిలస్థితికి చేరుకున్నాయని వాటి స్థానంలో ఆదిద్రావిడశాఖ ద్వారా నూతన గృహాలు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి మునిస్వామి,రెవెన్యూ శాఖ డిప్యూటీ తాసిల్దార్ దండయాపాణి, పిడబ్ల్యుడి ఇంజనీర్లు జ్యోతిరాజు, భాస్కర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం పాల్గొన్నారు.



# నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటాం

### -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

**రావులపాలెం, డిసెంబర్ 06 (ప్రభాతవార్త) :**

మిచౌన్గ తూఫాన్ వలన నష్టపోయిన ప్రతీ రైతును, ఇళ్ళు దెబ్బతిన్న ప్రతీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. బుధవారం రావులపాలెం మండలం లక్ష్మీపోలవరం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే చిర్ల తూఫాన్ కారణంగా కురిసిన అధిక వర్షాల వలన మోకాళ్ళ లోతు నీటిలో మునిగిపోయిన వరి పొలాలను, ఇతర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నష్టపోయిన ప్రతీ రైతుకు అండగా ఉంటారని తెలిపారు. తడిచిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చెయ్యాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రతీ రైతుకు ప్రభుత్వం నుండి అందవలసిన నష్టపరిహారాన్ని అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క రైతు అధికారుల తప్పిదం వలన నష్టపరిహారం అందకుండా ఉండకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ కుడిపూడి శ్రీనివాస్, ఎంపిడిఓ జి రాజేంద్రప్రసాద్, ఏఓ బి. మీనా తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి...బీజేపీ నాయకులు.

**మామిడికుదురు.డిసెంబరు06 ప్రభాతవార్త.**

మిచంగ్ తుఫాన్ వల్ల కురిసిన అతి భారీ వర్షాలు కారణం గా మామిడికుదురు మండలం పరిధిలో గల వరి పంట కోతకు వచ్చే సమయంలో అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోయారని, అధికారులు వెంటనే వరి చేలను పరిశీలించి పంట నష్ట పరిహారాన్ని ఎకరాకు రూ. 25000 లు ప్రభుత్వం వెంటనే ప్రకటించి రైతులను ఆదుకోవాలని, అదేవిధంగా అరటి, పలు రకాల కూరగాయలు పంటలు రైతులు నష్టపోయిన వారికి కూడా నష్ట పరిహారాన్ని ఇవ్వాలని మామిడికుదురు మండల భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మెండా ఆదినారాయణ, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కంకిపాటి సుబ్బారావు, జిల్లా కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి వేగి వెంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ మోర్చా ఐ టీ సెల్ కన్వీనర్ కటికిరెడ్డి తమ్మయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు



**పబ్లిక్ నోటీసు**

నా క్లయింటు కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, చిత్రాడ గ్రామం, కొత్తూరు పర్తి ఎదురు వీధి కాపురస్తురాలు **శిగటాపు మంగ**, W/o. సత్యనారాయణకు సంబంధించి స్థిరాస్తి దస్తావేజులు, డాక్యుమెంటు నెం. 4621/2005 ది. 30-11-2023న పిఠాపురం, కోటగుమ్మం సెంటర్‌లో గల జిరాక్స్ షాపుకు జిరాక్స్ నిమిత్తం తీసుకుని వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎవరికైనా సదరు డాక్యుమెంటు నెం.4621/2005 గల దస్తావేజులు దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ అందించగలరు.

**Ch.S.V.S.N. ప్రసాద్ శర్మ**
అడ్వకేట్, సీతయ్యగారి తోట,
పిఠాపురం పిఠాపురం.
తేది.1-12-2023 ✆ 88852 56973

# ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్ 67వ.వర్ధంతి.

**మామిడికుదురు.డిసెంబరు06 ప్రభాతవార్త.**

మామిడికుదురులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పలు పార్టీల నాయకులు, ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మామిడి కుదురు సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అప్పన శ్రీరామ కృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి, దేశంలో సుభిక్షమైన పాలన సాగించుటకు రాజ్యాంగాన్ని తయారు చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నీతిపూడి బాల సత్యనారాయణ,గెడ్డం వెంకటేశ్వరరావు,ఎం.రత్నం,తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్,ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# పెందుర్తిని పరామర్శించిన యనమల.

**సీతానగరం డిసెంబర్ 6 ప్రభాతవార్త.**

రాజానగరం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ ను మాజీ శాసన మండలి చైర్మన్, మంత్రి యనమల రామకృష్ణుడు పరామర్శించారు. వెంకటేష్ తండ్రి రామచంద్రరావు సోమవారం మృతి చెందారు. యనమల రామచంద్ర రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన మృతికి తీవ్ర సంతాపాన్ని వెలిబుచ్చారు. భాజపా నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపీ ఆర్ చౌదరి తదితరులు పెందుర్తి వెంకటేష్ ను పరామర్శించారు.



# ఆదిత్య ప్రొఫెసర్ శ్రీధర్ రెడ్డికి డాక్టరేట్

**గండేపల్లి డిసెంబర్ 6 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల నందు హెచ్.బి.ఎస్. విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న అబ్బిరెడ్డి శ్రీధర్ రెడ్డి కు "ఆంధ్రాయూనివర్సిటీ విశాఖపట్నం " నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (డాక్టరేట్) పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు.ప్రొఫెసర్ వీవీఎస్ కేశవరావు నేతృత్వంలో శ్రీధర్ రెడ్డి సమర్పించిన శీర్షిక "వర్చువల్ అగ్రికల్చర్ ఎన్విరాన్మెంట్స్ లో రెడుండెంట్ రోబోట్ యొక్క విలోమ కైనమాటిక్స్, డైనమిక్ కంట్రోల్ పై అనుకరణ అధ్యయనానికి గాను ఈ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు.డాక్టర్ శ్రీధర్ రెడ్డి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషా రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్. డాక్టర్ ఎమ్. శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్,డీన్ అకాడమిక్స్ డాక్టర్ పుల్లెల ఎస్.వి. వి.యస్. రవి కుమార్ మెకానికల్ విభాగాధిపతి డా. వై.కె.ఎస్. సుబ్బారావు ,హెచ్. బి.ఎస్. విభాగాధిపతి డా. రాజశేఖర్ రెడ్డి, వివిధ విభాగాధిపతులు,సిబ్బంది, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ తదితరులు అభినందనలు తెలిపారు.

# అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు

## -వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురామ్

**జగ్గంపేట డిసెంబర్ 6 (ప్రభాతవార్త):**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు అని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్, రామచంద్రాపురం నియోజకవర్గ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు.అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా జగ్గంపేట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రఘురామ్ మాట్లాడుతూ డా. బి ఆర్ అంబేద్కర్ ఎన్నో వివక్షలు ఎదుర్కొని మొక్కవోని ధైర్యంతో చక్కగా చదువుకొని మహోన్నత వ్యక్తిగా ఎదిగారని కొనియాడారు. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఎదగాలన్నారు. చదువు ఒక్కటే అన్ని వివక్షలు రూపుమాపుతుందని, అందరూ చదువుకోవాలన్నారు. జగనన్న ప్రభుత్వం చదువుకు అన్ని రకాల అవకాశాలు, వసతులు కల్పించడంతో పాటు, అమ్మఒడి ఇస్తూ పేదపిల్లల చదువుకు ఎంతగానో పాటుపడుతున్నారని అన్నారు. అంబేద్కర్ బోధించిన సమీకరించు, బోధించు,పోరాడు నినాదాన్ని అందరూ అమలు పరిచి ఐక్యంగా ఉండాలని, రాజ్యాంగ ఫలాలు అందరూ అందుకోవాలని అన్నారు. చదువుకుంటే ఆయన కల్పించిన రిజర్వేషన్స్ వలన ఉద్యోగాలు సంపాదించొచ్చు అన్నారు. వ్యక్తికి అవసరమైన హక్కులు ఆయన కల్పించారని, ఆ హక్కులు మీద అవగాహన కలిగి ఆత్మగౌరవంతో బ్రతకాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు చెరుకూరి జయరాజు, గొల్లపల్లి శ్రీను, నీలపల్లి అప్పారావు, దత్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## -కాట్రావులపల్లి, సీతానగరం గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట డిసెంబర్ 6(ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలంలోని కాట్రావులపల్లి, సీతానగరం గ్రామాల్లో మిచౌంగ్ తుఫాను వల్ల మునిగిపోయిన వరి ధాన్యం రాశులను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పరిశీలించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి వరి ధాన్యాలు వెంటనే కొనుగోలు చేయాలని ఆయన కోరారు. తడిసిన ధాన్యం శాంపిల్స్ తీసుకుని కాకినాడ కలెక్టర్ ని కలవడానికి బయలుదేరి వెళ్లారు.

నెహ్రూ రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా బస్సులు రైళ్లు విమానాలు రద్దు చేసిన ప్రభుత్వానికి రైతులకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని తెలియలేదని నెహ్రూ వద్ద ఆవేదన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ వరి చేలను కోసి ధాన్యాన్ని రాసులు గా చేసుకున్నాక సమయానికి ప్రభుత్వం మిల్లులకు తలలించకుండా జాప్యం చెయ్యడం వల్ల ధాన్యం రాశులు తడిచి పోయి తీవ్రంగా నష్టం వాటిల్లిందని,కోతకు రెడీగా ఉన్నటువంటి వరి చేలు పూర్తిగా నేలకొరిగి నీట మునిగాయని, ఈ అకాల వర్షాలు వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని జ్యోతుల నెహ్రూ డిమాండ్ చేశారు. ఎకరాకు సుమారు 30వేల రూపాయలు పెట్టుబడులు అయ్యాయని పంట చేతికి వచ్చే సమయానికి ఈ తుఫాను వల్ల మొత్తం నాశనం అయిపోయామని రైతులు వాపోయారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు సొమ్మును వెంటనే చెల్లించాలని నెహ్రూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వైస్సార్ సిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రైతులు అనేక సార్లు నష్టపోయినప్పటికి ఒక్కసారి కూడా రైతులను ఆదుకోలేదని నెహ్రూ విమర్శించారు. ఈ కార్యక్రమం లో మారిశెట్టి భద్రం, ముసిరెడ్డి నాగేశ్వరరావు, సుంకర సీతారామయ్య, కంటే బుల్లబ్బులు, బిక్కిన బాబి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.





# ముంపునకు గురైన వరి చేలను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు.

**మామిడికుదురు.డిసెంబరు06 ప్రభాతవార్త.**

పి గన్నవరం నియోజకవర్గం మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామంలో ముంపునకు గురైన వరి పంట చేలను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సూచించారు. కొబ్బరి చెట్లు పడిపోయిన వారికి కొబ్బరి రైతులకు కూడా నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిశీలన చేసిన పి.గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టు మెన్ కమిటీ నామన రాంబాబు, అమలాపురం పార్లమెంట్ రైతు అధ్యక్షులు మట్టా ప్రభాకర్, మామిడికుదురు మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, బోనం బాబు,చుట్టుగుల్లకిషోర్, పెదపట్నంలంక సర్పంచ్ సుందరంనీడి రాజేష్, కొమ్ముల నందబాబు,కోలా రాంబాబు,కొల్లు ఏడుకొండలు,తాడి నరసింహారావు తదితరులు ఉన్నారు.



# రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం- ఎమ్మెల్యే జక్కంపూడి.

**సీతానగరం డిసెంబర్ 6 ప్రభాతవార్త.**

మిచౌంగ్ తుఫాన్ దాటికి దెబ్బతిన్న రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకుంటామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. తుఫాను ప్రభావం పై అధికారుల తో సమీక్ష సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టామని పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించడం జరిగిందని రైతాంగానికి ఏ ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టమన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలలో నివసించి ప్రజలకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని నాయకులకు ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పంటల వల్ల నష్టపోయిన రైతుల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు సేకరిస్తున్నారని నివేదికల అందిన వెంటనే పంట నష్టం అంచనా వేసి ప్రతిపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. తుఫాను ప్రభావం వల్ల పాడి రైతులకు, ప్రజలకు పారిశుద్ధ్యంలో గాని వ్యాధులు ప్రబలడంలో గాని నిర్లక్ష్యం వహించకుండా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ పంచాయతీ రాజ్ శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు పూర్తి అందుబాటులో ఉంటామని అన్నారు.

# రైతులు అధైర్య పడవద్దు..

## ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది.







**-అధికారులు సత్వరమే సహాయక చర్యలు చేపట్టాలి**

**-సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తుఫాన్ నష్టం సమస్యలపై దృష్టి సారించాలి.**

**-ముంపుప్రాంతాల్లో పరిశీలన**

**-ఎమ్మెల్యే చంటిబాబు**

**జగ్గంపేట/గండేపల్లి డిసెంబర్ 6 (ప్రభాతవార్త):**

తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని జగనన్న ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు రైతులకు భరోసా ఇచ్చారు.బుధవారం జగ్గంపేట నియోజక వర్గంలోని గోకవరం, జగ్గంపేట,గండేపల్లి, కిర్లంపూడి మండలాల్లోని పలు ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన పంటలను తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తుఫాన్ హెచ్చరికలు వచ్చిన వెంటనేఅధికారులను,మంత్రులను,ఎమ్మెల్యే లను ముందుగానే అప్రమత్తం చేసారని తుఫాన్ ప్రభావం తగ్గిన వెంటనే తడిసిన,రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆదేశించారని తెలిపారు.ప్రతీ గ్రామంలోను సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తుఫాన్ ప్రభావంతో గ్రామంలో సమస్యలు, నష్టం తదితర వాటిపై దృష్టి సారించాలని సూచించారు.తుఫాన్ విపత్తు లో ఆదుకోవాలని దీనిపై అధికారులు,మండల స్థాయి ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్ లు దృష్టి సారించాలని కోరారు.ప్రతీ సమస్య తన దృష్టికి తీసుకు రావాలని స్థానికంగా పరిష్కారం కాకపోతే జిల్లా అధికారులతో మాట్లాడతానని ఎమ్మెల్యే చంటిబాబు చెప్పారు.అధికారులు సత్వరమే సహాయక చర్యలు చేపట్టాలన్నారు.తుఫాన్ ప్రభావంతో ఈదురు గాలులకు భారీ వర్షాలకు విద్యుత్ స్తంభాలు విరిగిపోయి, విద్యుత్ వైర్లు తెగిపోయి భీభత్సం సృష్టించినా విద్యుత్ అధికారులు, సిబ్బంది సకాలంలో గంటల వ్యవధిలో విద్యుత్ పునరుద్ధరించిన ప్రతీ ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తుఫాను దెబ్బకు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి.

## - తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల

**రావులపాలెం, డిసెంబర్ 6, (ప్రభాతవార్త) :**



ఎటువంటి ఆంక్షలు, నిబంధనలు, తేమతో సంబంధం లేకుండా మద్దతు ధరకే వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, వాణిజ్య పంటలు నష్టపోయిన రైతులను తక్షణం ఆదుకోవాలని తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ డిమాండ్ చేసారు. రావులపాలెం మండలం ఈతకోటలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి చేలను బుధవారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు, ఈదురు గాలులకు వరి చేలు, టమాటా, మునగ, అరటి, కంద, పసుపు తదితర వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయన్నారు. కోతలు కోసి కుప్పలు వేసిన ధాన్య%శీ% మొత్తం నీట మునగడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. కోతకురాని పంట పొలాలు కూడా నీట మునిగి రైతుకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని రామకృష్ణ విమర్శించారు. ముందు నుంచి తుఫాన్ హెచ్చరికలున్నా రైతులను అప్రమత్తం చేయడంలోనూ, చేతికందిన పంటను కొనుగోలు చేయడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందని, దీంతో రైతులు నిండా మునిగిపోయారన్నారు. జగన్ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని ఉంటే ఉపయోగం ఉండేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. తుఫాను నష్టాల నేపథ్యంలో రైతులకు విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలని సూచించారు. పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతులకి నష్టపరిహారం ఇవ్వాలని, కౌలు రైతు కార్డులు లేని వ్యవసాయదారులను కూడా ఆదుకోవాలని ఆకుల డిమాండ్ చేసారు. ఆయన వెంట యర్రంశెట్టి బుజ్జి, యర్రంశెట్టి నాగేశ్వరరావు, సజ్జా వీరరాఘవులు, నాని ప్రసాద్, మాజీ ఎంపీటీసీ మానే గోవింద్, కముజు గణపతి, మోర్త వెంకటేశ్వర్లు, చెన్నంశెట్టి వెంకటేశ్వర్లు, పల్లికొండ గోవింద్, వెలుగొట్ల సత్యనారాయణ, మార్గాని రాజేష్, వారణాసి సత్యనారాయణ, చెన్నంశెట్టి రెడ్డియ్య, మానే సత్యనారాయణ, మానే వీర వెంకట సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ముంపు ప్రాంతాలలో కానరాని శానిటేషన్

## -మాజీ మేయర్ సుంకర పావని

**కాకినాడ కలెక్టరేట్ డిసెంబర్ 6 (ప్రభాతవార్త)**

తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీవర్షాలతో ముంపుకు గురైన కాకినాడ 31,34 వ డివిజన్ పలు ప్రాంతాలలో మాజీ మేయర్, కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ పర్యటించారు. మున్సిపల్ కార్పొరేషన్ నుండి శానిటేషన్ పరంగ ఎటువంటి సహాయక చర్యలు లేవని, అధికారులు వెంటనే ముంపుప్రాంతాలను పర్యటించి తక్షణం శానిటేషన్ చర్యలు చేపట్టాలని, లేనియెడల ప్రజలు, చిన్న పిల్లలు అనారోగ్యానికి గురైయే పరిస్థితి ఉందని పావని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



# ముంపు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

**రౌతులపూడి, డిసెంబర్ 6 ( ప్రభాతవార్త ):**

మిసాంగ్ తుపాను నేపథ్యంలో ముంపుకు గురైన వరి పంట పొలాలను తాసిల్దార్ జి భీమారావు, వ్యవసాయ అధికారి రెడ్డి ఈశ్వరరావు పరిశీలించారు. మండలంలోని మెరకచామవారం లో ఉన్న గురప్ప చెరువు వరద ఉధృతికి కోతకు గురైంది. అదేవిధంగా పంట పొలాలు నీటి లో మునిగాయి. వాటిని పరిశీలించారు. ప్రాథమికంగా 956 ఎకరాల్లో వరి పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. వారి వెంట డిప్యూటీ తాసిల్దార్ పివివి సత్యనారాయణ, ఏఈఓ గోపీనాథ్ పాల్గొన్నారు.



# అంగన్వాడీ వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలి..

**అంబాజీపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త..**

దీర్ఘకాలంగా ఉన్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు డిమాండ్ల ను పరిష్కరించాలంటూ అంబాజీపేట మండల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బుధవారం

అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ పనిభారం తగ్గించాలని, రెగ్యులర్ చేయాలని, వేతనం పెంచాలన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలంటూ జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు పితాని రామకృష్ణ, కొర్లపాటి ఢిల్లీ, బందారు అబ్బులు, పితాని వెంకటేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్లు ఎస్.దుర్గామల్లేశ్వరి, బి.పాపాయమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.



# మించాగ్ తుఫాన్ కు నీట మునిగిన రేషన్ బియ్యం

## జలదిగ్బంధంలో సీతంపేట

**శంఖవరం డిసెంబర్ 6 ప్రభాతవార్త**

మించాగ్ తుఫాను రైతులకు తీవ్ర నష్టాన్ని చేకూర్చింది. పలు గ్రామాలు జలదిగ్బంధం ఉండగా రహదారులపై నీరు ప్రవహించడంతో రవాణా సౌకర్యానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. శంఖవరం మండలంలోని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న సీతయ్యమ్మ పేట గ్రామంలోకి రెండు రోజుల కురుస్తున్న వర్షం కారణంగా నీరు గ్రామంలోనీ గృహాల్లోకి చేరుకోగా గృహస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు పంపిణీకై అందించే రేషన్ బియ్యం నీట మునిగింది. 12 నెంబర్ రేషన్ షాపులో ప్రజా పంపిణీకై నవంబర్ 26 న సరుకును అందించారు. సరుకు నిల్వచేసిన గృహంలోకి వర్షం నీరు చేరడంతో 55 క్వింటాళ్ల బియ్యం 94 కేజీలు పంచదార 200 కేజీలు గోధుమ పిండి నీట మునిగేయని డీలర్ వెంకటలక్ష్మి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు ఈ మేరకు వీఆర్వో నీట మునిగిన రేషన్ బియ్యాన్ని పరిశీలించారు. గ్రామంలోకి భారీగా వర్షం నీరు చేరడంతో పంచాయతీ కార్యదర్శి స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన మిషన్లతో నీరు బయటకు పోయేలా రహదారి వెంబడి కాల్వ ఏర్పాటు చేశారు. వర్షం నీరు కారణంగా ఆర్థికంగా నష్టపోయామని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు



# ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతి..

**అంబాజీపేట,డిసెంబర్ 6 ప్రభాతవార్త..**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతిని అంబాజీపేట మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. మాచవరం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, స్థానిక బస్టాండ్ వద్ద జనసేన నాయకులు శిరిగినీడి వెంకటేశ్వరరావు,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అర్పించారు. పుల్లేటికుర్రులో సర్పంచ్ జల్లి బాలరాజు, నూకపెయ్యి చిన్నా తదితరులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఇరుసుమండలో చిన్నం లక్ష్మి బాల విజయరావు, అంబాజీపేటలో పులిదిండి వెంకట సత్యనారాయణ,పెదపూడి శ్రీనివాసరావు, నాగవరపు అన్నవరం తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గణపతి వీరరాఘవులు, బొంతు పెదబాబు,నాగాబత్తుల వెంకట సుబ్బారావు, సుంకర పేరయ్య నాయుడు, రవణం రాము, పితాని రామకృష్ణ, నాగాబత్తుల నరసింహమూర్తి, కత్తుల బాబులు,ములపర్తి రమేష్, కుసుమ శ్రీకాంత్, కొప్పినీడి సాయి సూర్య తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితా పరిశీలకులు యువరాజ్..

## -పోలింగ్ కేంద్రం ఆకస్మిక తనిఖీ

**కాకినాడ కలెక్టరేట్ డిసెంబర్ 6 (ప్రభాతవార్త):**

జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్.యువరాజ్ బుధవారం కాకినాడ పట్టణ నియోజకవర్గానికి సంబంధించి గాంధీనగర్ మున్సిపల్ పాఠశాలలో ఉన్న 55వ పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల, రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా చేపట్టిన మార్పులు,చేర్పులు, తొలగింపు వంటి అంశాలపై నమోదైన దరఖాస్తులును, రిజిస్ట్రలను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్, ఈఆర్వో, సీహెచ్ నాగనరసింహారావు, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, పరిశ్రమలు శాఖ జీఎం టీ.మురళీ, కాకినాడ అర్బన్ తహశీల్దార్, ఏఈఆర్ఓ పీవీ.సీతాపతి రావు, బిఎల్ఓ ఎం గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సొంత గ్రామంలోనే ఇళ్ల స్థలాల ఇవ్వాలి

## ఎంపీపీ పోరాటానికి జనసేన మద్దతు

**గోకవరం డిసెంబర్ 6 ప్రభాత వార్త**

వైఎస్ఆర్సిపి నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో ముఖ్యమైన హామీ ప్రతి పేదవాడికి ఇంటి స్థలం కేటాయించి, ఇల్లు నిర్మించి ఇస్తానన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్లు గడిచిపోయినా గోకవరం గ్రామంలో ఇళ్ల స్థలాలనే గుర్తించలేదని గోకవరం జనసేన పార్టీ నాయకులు అన్నారు. ఈ ఇళ్ల స్థలాల సమస్యపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో అనేకమార్లు పలు గ్రామాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం కూడా జరిగిందని అన్నారు. కానీ ఇప్పటివరకు అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని ఈ సమస్యపై స్పందించలేదని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు అదే సమస్యపై అధికార పార్టీ గోకవరం మండల ఎంపీపీ సుంకర శ్రీవల్లి, వీరబాబులు మీడియా ముఖంగా అధికారులను ప్రశ్నించడం అభినందనీయమని జనసేన నాయకులు బుధవారం వైఎస్ఆర్సిపి ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబుని గృహంలో జన సైనికులు పదిలం మురళి దోసపాటి సుబ్బారావు ప్రగడ ప్రభ ఉంగరాల శివ మర్యాదపూర్వకంగా కలిసి ఎంపీపీ అభినందించారు. ప్రజా సమస్యలపై ఎవరు పోరాడిన జనసేన పార్టీ వారికి అండగా ఉంటుందని, ఇళ్ల స్థలాలపై గళం విప్పిన ఎంపీపీ సుంకర శ్రీవల్లి, వీరబాబులకు జనసేన పార్టీ మద్దతు ఎప్పుడు ఉంటుందని. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు ఈ సమస్యపై స్పందించి పేద ప్రజలకు ఇళ్ల స్థలాలను అందించాలని జనసేన పార్టీ తరఫున కోరుతున్నట్టు గోకవరం జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు పదిలం మురళి జిల్లా కార్యదర్శి దోసపాటి సుబ్బారావు రైతు అధ్యక్షుడు ప్రగడ ప్రభ ఉంగరాల శివ పడాల చిన్న జన సైనికులు ఎంపీపీ కీ మద్దతి తెలిపారు.



# మండలంలో తుఫాన్ పంటనష్టం పై పరిశీలన

## -వ్యవసాయాధికారి సద్గురు మూర్తి

**గండేపల్లి డిసెంబర్ 6 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో తుఫాన్ ప్రభావం వలన నష్టపోయిన పంటలను పరిశీలించగా యర్రంపాలెం, సూరంపాలెం నాయకంపల్లి, యల్లమిల్లి, సింగరం పాలెం గ్రామాల్లో నేలకొరిగిన వరిపంట- 265 ఎకరాలు,నీట మునిగినది - 421 ఎకరాలు గుర్తించామని మండల వ్యవసాయ శాఖాధికారి సద్గురు మూర్తి తెలిపారు. ప్రస్తుతం వర్షం నీటితో ముంపుకు గురైన పొలాల్లో నీరు పోయేందుకు కాలువలు పూడికలు ఉపాధి హామీ పథకం కూలీలతో తీయించడం జరుగుతుందన్నారు. వరి పనలు మీద 5కేజీలు ఉప్పు వంద లీటరు నీటికి కలిపి పిచికారి చేయడం ద్వారా మొలక, రంగు మారకుండా ధాన్యం కాపాడుకోవచ్చున్నారు. కుప్పలు మధ్య కల్లి ఉప్పు ఉంచడం ద్వారా ధాన్యాన్ని మొలక, రంగు మారకుండా కాపాడుకోవచ్చని. శనగ పంట 778 ఎకరాలు లో మొలక శాతం దెబ్బతిన్నదని తెలిపారు.



# ఎడతెరిపిలేని వర్షంతో నీట మునిగిన వరి చేలు..

**అంబాజీపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త..**

మిచౌంగ్ తుపాను ప్రభావంతో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసినభారీ వర్షాలకు వరి చేలు నీట మునిగాయి. పలు గ్రామాల్లో వృక్షాలు నేలకొరిగాయి. మండలంలో కురిసిన భారీ వర్షానికి 1900 ఎకరాల్లో వరి పంట నేలకు వరిగి, నీటిమునిగిందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. ఇసుకపూడి,కె. పెదపూడి, మాచవరంలో ఉన్న డ్రైనేజీలు,పంట బోదెల ద్వారా వర్షపు నీరుబయటకు వెళ్లేందుకు జెసీబీతో శుభ్రం చేయించారు. నీట మునిగిన వరి పంటనుసంరక్షించేందుకు వర్షపు నీటిని బయటకు తరలించాలన్నారు. తడిచిన ధాన్యంపై ఒకలీటరు నీటిలో 50 గ్రాముల ఉప్పును పిచికారి చేయాలన్నారు. భారీ వర్షానికిగంగలకుర్ర సిద్దానగర్ కాలనీ, మాచవరం క్రాపవారిపేటలు నీట మునిగాయి. ఇసుకపుడిలో నీట మునిగిన ధాన్యపు రాశులను, వరి చేలను టిడిపి నియోజకవర్గ నాయకులు మందపాటి కిరణ్ కుమార్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన నీటి సంఘాల ద్వారా ముగ్గ నీరు పారే డ్రైనేజీలను శుభ్రం చేయడం వల్ల ప్రాంతాలు జలమయం కాకుండా చూసేవారన్నారు. వైసిపి ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందని, తక్షణమే తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసి అన్నదాతను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయన వెంట యనమదల సాయిబాబు, గూటం వెంకటేశ్వరరావు, యనమదల వీర వెంకట సత్యనారాయణ, కొత్తలంక సుబ్బారావు, పొదలాడ శ్రీనివాసరావు, గుబ్బల ప్రసాద్, గుబ్బల దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.



# భారీ వర్షాలతో నష్టపోయిన రైతులు, ఇటుక వ్యాపారులు

**యు.కొత్తపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :**

మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో మూడు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు రైతులు, ఇటుక బట్టీ వ్యాపారులు భారీగా నష్టపోయారు. వ్యవసాయ శాఖ అధికారి జోగిరాజు అంచనా ప్రకారం మండలంలోని 690 ఎకరాలలో వరిపంట నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఇటుక తయారీ బట్టీలకు కూడా భారీగా నష్టం వాటిల్లినట్లు యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. కొండెవరం శివారు ఇందిరా కోలనీలో మంగళవారం భీభత్సం సృష్టించిన సుడిగాలి కారణంగా ఇంటి పైకప్పు కూలి దెబ్బతిన్న సుమారు 50 పెంకుటిళ్ళు బాధితులకు తహశీల్దారు జీవిఎస్ ప్రసాద్, రెవెన్యూ అధికారులు ఆధ్వర్యంలో భోజన వసతులు కల్పించారు. బుధవారం ఉదయం వరకూ కురిసిన భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో జనజీవనం స్తంభించింది. ఉప్పాడ - కాకినాడ బీచ్ రోడ్డులో భారీ వాహనాల మినహా మిగిలిన వాహనాల రాకపోకలు అనుమతించారు.



# తేమ శాతం పేరుతో రైతును మోసం చేయొద్దు

## జ్యోతుల నెహ్రూ

**గోకవరం డిసెంబర్ 6 ప్రభాత వార్త**

మిచౌంగ్ తుఫాను వలన గోకవరం మండలంలో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ.. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ.ధాన్యాన్ని బయట అమ్ముకోకుండా రైతుకు నిబంధన పెట్టి, ప్రభుత్వం సకాలంలో ధాన్యాన్ని కొనక పోవడం వల్లే భారీగా రైతుకు నష్టం జరిగిందని అన్నారు. మండలంలోని గోకవరం, తంటికొండ గ్రామాలలో నీట మునిగిన ఆయన పంటను పరిశీలించారు. రైతులకు జరిగిన పంట నష్టం పై స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్ కు వివరించిన జ్యోతుల నెహ్రూ. ఆరుగాలం రైతు కష్టించి పండించిన ధాన్యం చేతికి అందే సమయానికి నీటి పాలైయిందని , ఎకరాకు 40 వేల రూపాయల నష్టపరిహారాన్ని రైతుకు చెల్లించాలని నెహ్రూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల టీడీపీ నాయకులు మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు బదిరెడ్డి అచ్చన్న దొర నాగ వెంకటపతి ద్వారపూడి శ్రీనివాసరావు మండి గా గంగాధర్ కాంగ్రెస్ నాయకులు, రైతులుపాల్గొనడం జరిగింది.



# ఆర్టీసీ డిపో లో భారత రత్న డా" బి.ఆర్.అంబేడ్కర్ 67 వ వర్ధంతి వేడుకలు

**గోకవరం డిసెంబర్ 6 ప్రభాత వార్త**

గోకవరం ఏపీఎస్ఆర్టీసీ డిపో ఆవరణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ ఎస్టీ పైడమల లక్ష్మణరావు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో డిపో అకౌంటెంట్ అడపా ప్రసాద్, చార్టు ఏడిసి దొండపాటి సత్యం డిపో సిబ్బంది తో కలసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ,బడుగు బలహీవర్గాలకు చేసిన మేలులను గుర్తు చేసుకుని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిపో అసోసియేషన్ అధ్యక్షుడు వీరవత్తుల లక్ష్మణరావు, అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కె. బేబీ రావు, సి సి ఎస్ డెలిగేట్ దాలె అప్పాజీ, యూనియన్ నాయకులు అక్కిరెడ్డి కృష్ణ, మేడా మురళి,పదిలం శ్రీను, పి కె వి కుమార్ , భూలక్ష్మి, కె వి రత్నం,కిషోర్ మరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేశారు



## పాలకొల్లులో 50 సెంటీమీటర్ల వర్షం

# 20 వేల మెట్రిక్ టన్నులు తడిసిన ధాన్యం కొనుగోలు



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పంటల పరిశీలన.

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ.** మిచౌంగ్ తుఫాను ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాను గజగజలాడించింది. కుండపోతగా కురిసిన వర్షం ప్రతి ఒక్కరిలోను భయాన్ని నింపింది. డెల్టా ప్రజలకు వరదలు, తుఫానులు సర్వసాధారణం. అయితే ఈసారి కురిసిన వర్షం మాత్రం దఢ పుట్టించింది. పాలకొల్లు మండలంలో 24 గంటల్లో 50 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. వర్షానికి తోడు టోర్నడోలు కూడా జనం మీద పడ్డాయి. ఎక్కడో అమెరికాలో టోర్నడో

ప్రళయం సృష్టించిందని యూట్యూబ్‌లో చూసిన వారికి తమ కళ్ళముందే కొబ్బరి చెట్లు, ఇళ్ళు, రొయ్యల చెరువులను కబలించడం చూసి నివ్వెరపోయారు. టోర్నడో ఎఫెక్ట్‌తో భారీ వృక్షాలు నేలకొరిగాయి. లిఃతపూడి, వీరవాసరం గ్రామాల్లో టోర్నడో భీభత్సం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. కాగా బుధవారం తెల్లవారు జాము నుంచి వర్షం నెమ్మదించింది. పొడి వాతావరణం నెలకొంది. వర్షం వల్ల

నష్టపోయిన ప్రాంతాలలో మంత్రులు కొట్టు సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించి రైతులకు ధైర్యం చెప్పారు. పశ్చిమ లో ఆర్‌బికె ల ద్వారా 1.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనడం జరిగిందని ఇందులో 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా వుందని కొట్టు సత్యనారాయణ స్పష్టంచేసారు. మెట్ట ప్రాంతంలో మురుగు కాలువల వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. రాబోయే రోజులలో పంట కాలువులు, మురుగు కాలువులు మరమ్మతు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆయన కడియద్ద గ్రామంలో రైతులతో మాట్లాడారు. పంటలను పరిశీలించారు. మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పాలకొల్లు, నరసాపురం, మొగల్తూరు మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతు 22 తేమ శాతం వున్నా మిల్లర్లు రైతుల నుండి ధాన్యం తీసుకోవాలని స్పష్టంచేసారు. భారీ వర్షాలు కారణంగా ఎన్నడూ లేని విధంగా సార్వపంట దిగుబడి సమయంలో

నష్టపోవడం జరిగిందన్నారు. టోర్నడో వచ్చిన లిఃతపూడి గ్రామంలో ఆయన పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. పటు చోట్ల మునిగిన చేలను ఆయన చూసారు. పశ్చిమలో 15 వేల హెక్టారులలో పంట

నష్టం వాటిల్లిందన్నారు. అయితే చివరి గింజ వరకు కొనడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. రైతులకు రూ. 1300 కోట్ల రూపాయలకు గాను రూ. 1080 కోట్లు ఇంతవరకు చెల్లించడం జరిగిందన్నారు. మంత్రి వెంట రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ ముదునూరి ప్రసాదరాజు, టిటిడి పాలకవర్గ సభ్యులు మేకా శేషుబాబు , ఆర్డీఓ. అంబరీష్ పాల్గొన్నారు.

# భారీ వర్షంతో చెరువులుగా మారిన పంట పొలాలు

## - ఈదురు గాలులతో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలు నీట మునిగి చెరువులుగా మారాయి. ఈదురుగాలులతో విద్యుత్ స్తంభాలు చెట్లు నేలకొరిగి అతలాకుతలమై అస్తవ్యస్తంగా మారింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలోని వరి అరటి, మునగ, శెనగ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షపు నీటికి వాగులు, కాలువలు పొంగి పొర్లడంతో రోడ్లన్నీ నీట మునిగాయి. పలు గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో అర్థరాత్రి కురిసిన వర్షానికి ఇళ్ల లోనికి నీరు చేరి ముంపుకు గురయ్యాయి. కాకినాడ జిల్లా జగ్గంపేట, ప్రత్తిపాడు, తుని, ఏలేశ్వరం, పెద్దాపురం, గండేపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో నీటి ఉధృతికి వరి పనలు కొట్టుకుపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం, అంబాజీపేట, ఆలమూరు, మండపేట, రావులపాలెం మండలాల్లోనూ వరి పంట నీట ముంపుకు గురైంది. తూర్పుగోదావరి జిల్లాలోని గోకవరం, రాజానగరం, కోరుకొండ, కొవ్వూరు, సీతానగరం మండలాల్లో వరి, మునగ, అరటి మొక్కజొన్న పంటలు నీట ముంపుకు గురై నీటి ఉధృతికి కొట్టుకుపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం నుండి వర్షం తెరిపి ఇవ్వడంతో కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మాధవీలత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ప్రతీ మండలంలోని గ్రామ గ్రామాన పర్యటించి తుఫాన్ పంట నష్టం అంచనా వేయాలని , అదేవిధంగా గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం అంతరాయం లేకుండా చేయాలని తుఫాన్ ప్రభావం వలన ఏ ఒక్కరూ నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని ఆదేశించారు. దీంతో ఆయా గ్రామాల్లోని అధికారులు పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు. మరో ప్రక్క జనసేన, టిడిపి, బిజెపి పార్టీ నేతలు ముంపు ప్రాంతాల్లో పర్యటించి తక్షణం రైతులను ఆదుకోవాలని, తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ పలుచోట్ల నిరసనలు వ్యక్తం చేశారు.

భయాభ్రాంతులకు గురిచేసిన టోర్నడోలు

తుఫాను ప్రభావంతో కాకినాడ జిల్లాలోని అన్నవరం పంపానది తీరంలో సుడిగాలి భీభత్సం చేయడంతో భక్తులు స్థానికులు భయ భ్రాంతులకు గురయ్యారు. ఈ టోర్నడోలతో ఆ ప్రాంతంలోని చెట్లు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. తుఫాన్ ప్రభావ

ంతో నష్టపోయిన రైతులను ప్రతీ ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుని తగిన నష్ట పరిహారం అందించాలని పలువురు కోరుతున్నారు.

## యుద్ధప్రాతిపదికన తుఫాన్ సహాయకచర్యలు : కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లాలో తుఫాన్ సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టినట్లు జిల్లాకలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. బుధవారం జోరువానలో ఆయన విజయవాడ నగరంలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి సహాయ పునరావస ఏర్పాట్లను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారి ఇబ్బందులు అడిగి తెలుసుకుని సహాయక చర్యలపై అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. విజయవాడలోని పలుప్రాంతాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేసారు. ఏపిఐఐసి కాలనీ, కామినేనినగర్, ప్రాంతాల్లో గుడిసెలు వేసుకుని ఉంటున్న వారిని ఆదుకునేందుకు వారిని సమీపంలోని కళ్యాణమండపంలోకి తరలించి ఆశ్రయం కల్పించారు. వీరికి ఆహారం, తాగునీరు, మందులు అందచేయాలని అధికారులను ఆదేశించారు. నీటమునిగిన కాలనీల్లోని వరద నీటిని మోటార్ల సాయంతో తొలగించాలని తాహసీల్దార్‌లను ఆదేశించారు. పరిస్థితిని సమీక్షిస్తూ వరదనీరు ఇళ్ళలోకి వచ్చే ప్రమాదం ఉన్న చోట్ల నిర్వాసితులను ప్రభుత్వ పాఠశాలల్లో ఆశ్రయం కల్పించి వారికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చూడాలని, మురుగునీరు ప్రవాహానికి అడ్డంకులు ఉంటే వెంటనే వాటిని తొలగించి మురుగునీరు పారుదల సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి తుఫాన్ బాధితులకు అండగా ఉండాలని, ఏఅవసరం వచ్చినా వెంటనే స్పందిచాలని సూచించారు. కలెక్టర్ వెంట తాహసీల్దార్ వెంకటరామయ్య, ఆర్ఐ నాగమల్లేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

## - రైల్వేలో ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతి



రైల్వేలో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న రైల్వే డిఆర్ఎంఎ మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 6 ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తి అని నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్ఎం మనీష్ అగర్వాల్ పేర్కొన్నారు. దక్షిణ మ ధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్ పర్యవేక్షణలో, పర్సనల్ బ్రాంచి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రైల్వే ఇన్స్‌ట్యూట్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ 67వ వరద ంతి సందర్భంగా దేశ ప్రజలు పరస్పర గౌరవంతో, స్వేచ్ఛ, స్వాతంత్రాలతో పరోపకారం పరిడేవిల్లేలా కలిసి మెలిసి జీవనం సాగించాలని, వసుదైక కుటుంబ దృక్పథాన్ని తన రాజ్యాంగం ద్వారా సమాజానికి అందించిన గొప్ప మహానీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని వక్తలు పేర్కొన్నారు. తడాక్టర్ అంబేద్కర్ వర్ధంతిని రైల్వే శాఖ, గౌరవ ప్రదంగా మహా పరినిర్వాన్ దివస్ పేరిట ఏటా ఘనంగా నిర్వహిస్తుందన్నారు. అదనపు డిఆర్ఎం సుధాకర్, గతీ-శక్తి చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ రామకృష్ణ, కార్మిక సంఘాల నాయకులు సాయిబాబా, యాస్ విజయకుమార్, అప్పారావు ఆయాబ్రాంచిల ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినెట్లు తదితరులు పాల్గొన్నారు. డీజిల్ షెడ్ ఆధ్వర్యంలో.. అలాగే స్థానిక రైల్వే డీజిల్ షెడ్డు ఆధ్వర్యంలో అంబేద్కర్ పార్కులో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో సీనియర్ డిఎంఇ మంగాచార్యులు, డిఇఇఆర్.నాగేశ్వర్‌రావు, ఎండిఎంఇ నవీన్‌కుమార్, జనరల్ ఫోర్ మెన్ యస్.మహబూబ్‌బాషా, ఎస్‌సిఎస్‌టి రైల్వే ఉద్యోగుల సంఘం డివిజనల్ అధ్యక్షులు సాయిబాబా, బ్రాంచి కార్యదర్శి తిక్కస్వామి, సహాయ కార్యదర్శి ఓబుళపతి, రైల్వే సహకార సొసైటీ డైరెక్టర్ వై.సుధాకర్, వివిధ కార్మిక సంఘాల నాయకులు శ్రీనివాస్ శర్మ, గౌస్, రమణ, రమేష్, శివ, అప్పారావు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో రైల్వే ఉన్నతాధికారులు కూడా ప్రదీప్‌బాబు, మనోజ్, శ్రావణ్‌కుమార్, అక్కిరెడ్డి, రామస్వామినాయక్, సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, గంగరాజు, వెంకటేష్‌నాయక్, వెంకటేశ్వర్లు నందగోపాల్, రైల్వే కార్మిక సంఘాల ప్రతినిధులు సాయిబాబా, మురళీ కృష , కిషోర్‌కుమార్, డివిజనల్, కేంద్రంలోని ఆయా కార్మిక సంఘాల బ్రాంచిల ప్రతినిధులు, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైల్వే ఎస్పీ చౌడేశ్వరి డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌ఆర్‌పి షేక్ అబ్దుల్ అజీజ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఐఆర్‌పి.నాగేష్‌బాబు, ఆర్ఐ రామాంజినేయులు, జిఆర్‌పి కార్యాలయం సిబ ్బంది చిన్నరాయుడు, రంగాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే రైతుల ఇబ్బందికి కారణం

## - యుద్ధప్రాతిపదికన ఉపశమన చర్యలు చేపట్టాలి

## - తెనాలి సబ్‌కలెక్టర్‌కు టిడిపి నేతల వినతి



**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మిగ్ జామ్ తుఫాన్ కారణంగా వ్యవసాయం అతలాకుతలం అయిపోయిందని, ప్రభుత్వం రైతుల కష్టాలను గ్రహించి యుద్ధప్రాతిపదికన ఉపశమన చర్యలు చేపట్టాలని జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగానే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విపత్తు వచ్చినపుడు ప్రభుత్వం నుంచి సకాలంలో స్పందన లేకపోతే రైతు కుటుంబాలు చితికిపోతాయన్నారు.. పంట పొలాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాని కోరారు.. బుధవారం టిడిపి ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మను కలివారు.. మిగ్‌జాం తుఫాన్ కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, పంట పూర్తిగా నీటిలో మునిగి ఉన్నందున రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారని సబ్‌కలెక్టర్‌కు తెలిపారు.. ఇందుకు సంబంధించి వినతిపత్రం అందజేశారు.. డ్రెయిన్లకుమరమనమతులు చేపట్టి నీరు వెంటనే తొలగించే ఏర్పాటుచేయాలని, పంట నష్టం మీద అంచనాలు వేసే ప్రక్రియను తక్షణం చేపట్టాలని కోరారు.. ఓటరు జాబితాలో అవకతవకలు సరిచేసేందుకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.. ఈసందర్భంగా ఓటరు జాబితాను అవకతవకలను తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, విపత్తు సమయంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. యంత్రాంగం స్పందించి, పంట పొలాల్లో ఉన్న నీటిని తొలగించే ఏర్పాటు చేయాలన్నారు.. అందుకు అవసరమైన నిధులు వెంటనే కేటాయించి పనులు చేయిస్తే కొంత వరకు ఉపయోగం ఉంటుందన్నారు.. ఈ ఏడాది వ్యవసాయం మొదలుపెట్టిన దగ్గర నుంచి రైతు పడినకష్టం వర్ణనాతీతం అన్నారు. నీరు ఆలస్యంగా రావటం కారణంగానే ఇపుడు ఈ కష్టాలకు కారణం అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మూలంగా రైతులు నష్టాల పాలవుతున్నారన్నారు.

ఓటరు జాబితాపై ప్రజల్లో అనుమానాలు:

ఓటరు జాబితాలో అవకతవకలపై కూడ జనసేన-టిడిపి తరపున వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. తప్పుడు తడకగా మారిన ఓటరు జాబితాపై ప్రజల్లోకూడ ఎన్నో అనుమానాలు ఉన్నాయని, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగేలా జనసేన-టిడిపి కృషిచేస్తాయన్నారు. ఈ అంశంపై సబ్‌కలెక్టర్ కూడ సానుకూలంగా స్పందించారని మనోహర్ తెలిపారు.

నీటిపారుదల వ్యవవస్థను నిర్లక్ష్యం చేశారు: ఆలపాటి రాజా

నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఆలపాటి రాజా మాట్లాడుతూ, తుఫాన్ కారణంగా 80శాతం పంటకు నష్టం వాటిల్లిందన్నారు.. చేతికి అందే సమయలో పంటలు నష్టపోవటం ఇది పదోసారి అని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకుని ప్రతి గింజ కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నీరుపారుదల వ్యవస్థను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంచేసిందని, రూ.20 కోట్ల నిధులు తినేశారన్నారు.. రైతుల ఇబ్బందులకు ప్రభుత్వమే కారణమన్నారు.. ఓటరు జాబతా అవకతవకలపై కూడ ఇరుపార్టీల తరుపున వినతిపత్రం అందజేశామన్నారు.. క్లస్టర్లుగా ఏర్పాటు చేసి పరిశీలన చేయాలన్న మనోహర్ చేసినసూచనకు సబ్‌కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు.. కార్యక్రమంలో నియోజకవర్గ ఇరు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రూ.1237 కోట్ల నిధుల కేటాయింపుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## - మీడియా సమావేశంలో టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్



**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం విభాగం లేనిబడ్జెట్‌ను ఉన్నట్టుచూపుతూ ..వందల కోట్ల కేటాయింపులతో కాంట్రాక్టుల బాగోతం నడుపుతోందని టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ ధ్వజమెత్తారు. టిటిడిలో అదనపునిధులు లేకుండా, బడ్జెట్ ఆమోదం లేకుండా అడిషనల్ ఇఓ ధర్మారెడ్డి దాదాపు రూ.1300 కోట్లు ఎలా కేటాయించారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. టిటిడి చైర్మన్ కరుణాకర్‌రెడ్డి తన కొడుకు ఎన్నికల ప్రచారానికి భక్తుల సొమ్ము (టిటిడి సొమ్ము)ను దుర్వినియోగం చేస్తుంటే,. ధర్మారెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు..టిటిడిలో ఇంత జరుగుతుంటే దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్, సంబంధిత శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఏంచేస్తున్నారంటూ ఆయన నిలదీశారు. భూమన అభినయ్‌రెడ్డి ఎన్నికల ఖర్చుకోసం వెచ్చించిన టిటిడి నిదులు రూ.1237 కోట్లను ఎన్నికల ఖర్చులో చూపాలని ఎన్నికల కమిషన్‌ను డిమాండ్‌చేస్తామని విజయ్‌కుమార్ పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో టిటిడి బడ్జెట్ రూ.4,411 కోట్లు అని, ఆ మొత్తంలో ఇంజనీరింగ్ పనులకు కేవలం రూ.300 కోట్లు కేటాయించారన్నారు.. ఏప్రిల్‌లో ప్రారంభమైన బడ్జెట్‌లో మాజీ చైరనమన్ వైవి సుబ్బారెడ్డి పదవీకాలం ముగిసే నాటికి ఇంజనీరింగ్ పనుల కేటాయింపుల వ్యయం రూ.542 కోట్లకు చేరిందని తెలిపారు.. తర్వాత సెప్టెంబర్‌లో భూమన కరుణాకర్‌రెడ్డి చైర్మన్‌అవ్వగానే, కేవలం మూడు నెలల్లోనే మరో రూ.1233 కోట్లు కేటాయించారని తలిఎఆపరు. ఈ విధంగా ప్రారంభంలో కేటాయించిన రూ.300 కోట్ల నిధులకు బదులు రూ.1777 కోట్ల మొత్తం పనులకు కాంట్రాక్టులు ఇవ్వటం జరిగిందన్నారు.. సాధారణంగా టిటిడి బడ్జెట్‌ను ప్రభుత్వానికి పంపాకే, అదనపు నిధుల కేటాయింపు జరగాల్సి ఉంటుందని, అలా చేయకుండానే కొత్త చైరనమన్ మూడునెలల్లోనే ఇంజనీరింగ్ పనులకు అదనంగా రూ.1237 కోట్లు కేటాయించారని అన్నారు. ఇదంతా తన కళ్లముందే జరుగుతున్నా.. అడిషనల్ ఈవోగా ఉన్న ధర్మారెడ్డి ఏమీ సంబంధం లేనట్టే వ్యవహరించటం ఏమిటని ప్రశ్నించారు.. టిటిడి కస్టోడియన్‌గా ఉన్న ధర్మారెడ్డి ..ఇష్టానుసారం బడ్జెట్‌ను మించి కేటాయింపులు చేస్తున్నా, ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు.

టిటిడి నిధులు పారిశుద్ధ్యం పేరుతో తిరుపతి మునిసిపాలిటీకి కేటాయించటం ఏంటి? మంత్రి ఏం సమాధానం చెబుతారని అన్నారు.

బడ్జెట్ కేటాయింపుల ప్రకారం టిటిడి సిబ్బంది, ఇతరత్రా ఉద్యోగుల జీతభత్యాలకు ఏడాదికి రూ.1533 కోట్లు, లడ్డూ ప్రసాదం, ఇతర పదార్థాల కొనుగోలుకు రూ.690 కోట్లు, కార్పస్‌కి రూ.600 కోట్లు, ఇంజనీరింగ్ పనరులకు రూ.300 కోట్లు కలిపి మొత్తం 17 పద్దులకు నిధులుకేటాయించారని అన్నారు. ఇలా ఇచ్చిన నిధుల్లో అదనపు కేటాయింపులకు టిటిడి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకుందా? అని ప్రశ్నించారు..

రూ.1233 కోట్లను ఇష్టానుసారం పనులు పేరుతో కాంట్రాక్టర్లకు ఇవ్వటానికి ప్రభుత్వ అనుమతి ఉందా? అని ప్రశ్నించారు. టిటిడి బడ్జెట్ కేటాయింపులకు సంబంధించి ఈ 5 నెలల్లో ఇంజనీరింగ్ పనులకు కేటాయించిన మొత్తం సొమ్ము, జరిగిన పనుల వివరాలు తెలియజేస్తూ తక్షణమే ధర్మారెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.

# సికిందరాబాద్ రైల్వే సర్కిల్ తొలి మహిళా భద్రతా కమిషనర్‌గా మాధవి



**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 6 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ సర్కిల్ తొలి రైల్వే మహిళ భద్రత కమిషనర్‌గా బాధ్యతలు మాధవి బుధవారం బాధ్యతలు చేపట్టారు. కేంద్ర పౌర విమానయ శాఖ కార్యదర్శి జార్జ్ డిటోప్పో అక్టోబర్ 26న భారతీయ రైల్వేలో ఖాళీగా ఉన్న వివిధ జోన్‌లకు భద్రతా కమిషనర్లను నియమిస్తూ పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సికింద్రాబాద్ సర్కిల్‌లో పని చేస్తున్న రంజీ సక్సేనాను ఈశాన్య రైల్వే లక్నో సిఆర్‌ఎస్‌గా నియమించగా ఆయన స్థానంలో ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నల్ ఇన్‌చార్జ్‌కు ఐఆర్‌ఎస్‌ఎస్‌ఎఫ్ క్యాడర్‌కు చెందిన మాధవిని నియమించారు. దీంతో ఆమె ఇటీవల దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ సర్కిల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ (సిఆర్‌ఎస్)గా బాధ్యతలు చేపట్టారు.

మాధవి నేపథ్యం :

ఐ ఆర్ ఎస్ ఎస్ ఇ 1990 బ్యాచ్‌కి చెందిన అధికారిణి అయిన మాధవి.. ఆలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలోని జాకీర్ హుస్సేన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నుంచి బిఎస్సీ ఇంజినీరింగ్‌లో (ఎలక్ట్రానిక్స్) డిగ్రీ పొందారు. బెంగుళూరులోని ఐఐఎం నుంచి పబ్లిక్ పాలసీ అండ్ మేనేజ్ మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా(పిజి పిపిఎం) పూర్తి చేశారు. ఆమే రైల్వేలో ఎక్కువగా నిర్మాణాలు, పిఎస్‌యు( ఆర్‌విఎన్‌ఎల్), ఓపెన్ లైన్ విభాగాలలో వివిధ హోదాల్లో పనిచేశారు. దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం గల ఆమే, భారీ రైల్వే నిర్మాణ ప్రాజెక్టుల ప్రణాళిక, నిర్వహణ తూర్పు, దక్షిణ, నైరుతీ రైల్వేలలో చేపట్టిన ఆటో మేటిక్ సిగ్నలింగ్, డబ్లింగ్, ఎంఆర్‌టిఎస్ గేజ్ మార్పిడి, రైల్వే విద్యుదీకరణ, సిగ్నలింగ్, టె లికాం పనులను వేగవంతంగా పూర్తి చేశారు. దక్షిణ మధ్య రైల్వేలోని నిర్వహణ, ఆర్‌విఎన్‌ఎల్ సంస్థలలో పని చేసే సమయంలో ఎగ్మోర్-తాంబరం సెక్షన్‌లో సబర్బన్ గేజ్ మార్పిడి ప్రాజెక్టులో ఆటో మేటిక్ సిగ్నలింగ్, పట్టాబిరాం-తిరువళ్లూరు సెక్షన్‌లో 4వ లైన్ ప్రాజెక్ట్, తిరుమలై-వేళచేరి, ఎమ్‌ఆర్‌టిఎస్.ఎలిమేటెడ్ బ్యాలస్ట్ లెస్ ట్రక్ సెక్షన్‌లో ఆమె ఎస్ అండ్ టి పనులను విజయవంతంగా పూర్తి చేశారు. నైరుతి రైల్వేలోని బెంగుళూరు-మైసూర్, అర్సి కెర-బిరూర్ అండ్ హాస్పేట్-తినైఘాట్ విభాగాలలో డబ్లింగ్ పనులను పర్తి చేసి ప్రారంభించారు.

ఖరగ్‌పూర్‌లో ఆర్ఏఎంఎస్ (విశ్వసనీయత లభ్యత నిర్వహణ, భద్రత) శిక్షణ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్, బెంగుళూరులో టన్నెలింగ్ టెక్నాలజీలో శిక్షణ పొందారు. నైరుతీ రైల్వే చీఫ్ సిగ్నల్ ఇంజినీర్, చీఫ్ కమ్యునికేషన్స్, ఇంజినీర్‌గా కూడా పని చేశారు. రైల్వే సేఫ్టీ కమిషన్‌లో చేరడానికి ముందు మాధవి దక్షిణ రైల్వే, చెన్నైలో చీఫ్ కమ్యునికేషన్స్ ఇంజినీర్‌గా పనిచేసేవారు. 2010లో రైల్వే వారోత్సవాల్లో జనరల్ మేనేజర్ అవార్డును అందుకున్నారు. 2016, 2021లో ఆర్‌విఎస్‌ఎల్ ఫౌండర్స్ డే అవార్డును కూడా అందుకున్నారు.

# రాయదుర్గంలో దళితులతో కలిసి తెలుగుదేశం ర్యాలీ

## - వైఎస్సార్సీ బస్సు యాత్రలకు పోటీగా టిడిపి జన సమీకరణ

**అనంతపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా రాయదుర్గం వైఎస్ఆర్‌సిపి, తెలుగుదేశం పోటాపోటీగా కార్యక్రమాలు చేపట్టాయి. తమ ప్రభుత్వ హయాంలోనే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు మేలు జరిగిందని, ఆయా వర్గాలను టిడిపి ఓటు బ్యాంకుగా వినియోగించుకుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం రోజు సామాజిక సాధికారత బస్సు యాత్ర పేరుతో మంగళవారం రోజు రాయదుర్గంలో భారీ ర్యాలీలు సభ పెట్ట తెలుగుదేశంపై నిప్పులు జరిగారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభలో మంత్రులు ఎంపి , ఎమ్మెల్యేలు, నేతలు హాజరై బడుగు బలహీన వర్గాలకు చేసిన మేళ్లను వివరించారు. దీనికి పోటీగా మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలో బుధవారం భారతరత్న అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని పెద్ద ఎత్తున దళితులు సమీకరించి భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ మండలాలకు చెందిన భారీ ఎత్తున ఎస్సీలను తరలించి పట్టణంలోని ములక్కాలమ్మరు రోడ్డు నుంచి శాంతినగర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి కాలువతో పాటు టిడిపి ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలను ఆదరించే అభివృద్ధికి కృషి చేస్తోందని, సీఎం జగన్ దళిత వ్యతిరేకని ధ్వజమెత్తారు..

సామాజిక సాధికారత బస్సు యాత్రలో వైసీపీ నేతలు ప్రసంగాల్లో చంద్ర బాబు,

పవన్ కళ్యాణ్‌పై విమర్శలు గుప్పిస్తే రాయదుర్గంలో టిడిపి నేతలు నిర్వహించిన ర్యాలీలో సీఎం జగన్ వ్యవహార శైలిపై ధ్వజమెత్తారు. దీంతో రాయదుర్గం లో ఎన్నికల వేడి రాసుకున్నట్లు అయ్యింది.

# యువగళం పాదయాత్ర ముగింపునకు సభా ప్రాంగణ ఎంపిక

## -మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం డిసెంబర్ 6, ప్రభాతవార్త** నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభ నిర్వహించడం జరిగింది. పాదయాత్ర విశాఖ నుంచి విజయనగరం శ్రీకాకుళం మీదుగా నిర్వహించి ముగింపు సభ విజయనగరం శ్రీకాకుళం దగ్గరలో ఏర్పాటు చేయుటకు పార్టీ ప్రాథమికంగా నిర్ణయించింది అందులో భాగంగా 5, 6 స్థలాలు పరిశీలిచడం జరిగింది. సుమారు 5లక్షల మంది జనాభాతో సభ నిర్వహించుటకు కావాలస్సిన స్థలం పార్కింగ్ కి కావాల్సిన స్థలం సరిపడిగా ఉందని ఈ లేఅవుట్ ని నిర్ణయచడం జరిగింది. ఎల్లుండి ఈనెల 8 న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఇన్చార్జి దామచర్ల సత్య మరియు ఇతర పెద్దలు రాబోతున్నారు. వారితో చర్చించి మిగతా వివరాల్నీ వెల్లడించడం జరుగుతుంది. లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసిన యువగళం పాదయాత్ర పూర్తి చేసుకుంటున్నా తరుణంలో ముగింపు సభ అత్యంత భారీ గా నిర్వహించాలని నిర్ణయించారు ఈసభకు లోకేష్ తో పాటు చంద్రబాబు నాయుడు అలాగే జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ సీనియర్ నాయకులు, సినీ దిగ్గజం నందమూరి నందమూరి బాలకృష్ణ ఈ నలుగురే కాక రాష్ట్రంలో ఇతర అతిరధ మహారధులు అందరూ పాల్గొంటున్న ఈసభ విజయవంతం చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం ఈసభ రాబోయే ఎన్నికలకు సమర శంఖారావం ఈసభ నుండే పూరించబోతున్నాం ఈసభకు ఈనెల 22వ తారీఖు లోగా వైకుంఠ ఏకాదశికి ముందే నిర్వహించాలని ప్రయత్నం చేస్తున్నాం త్వరలోనే సభకు సంబంధించిన పూర్తి వివరాలు సభ తేదీ స్థలం ఎవరెవరు వచ్చేది ఎంతమంది అనే మిగిలిని వివరాల్నీ కూడా త్వరలో తెలుపుతామని అన్నారు. తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర విశాఖ జిల్లా లో ముగింపు జరుగుతున్న నేపథ్యంలో సభా ప్రాంగణం ఎంపిక చేయడానికి బుధవారం మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, మాజీ మంరతి బండారు సత్య నారాయణమూర్తి శాసన సభ మాజీ సభ్యులు జిల్లా టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడా రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవీ రావు, దువ్వారపు రామారావు, శాసనసభ మాజీ సభ్యులు ఇన్చార్జి గండి బాబ్జి,కర్రోతో బంగారు రాజు ఉన్నారు.

# మీ కాళ్లపై మీరు నిలబడాలి ..



భర్త మరణిస్తే.. పిల్లల కోసం ఆ బాధను దిగమింగుకున్నారు. వాళ్లే ప్రాణంగా బతుకుతున్న ఆ తల్లి.. కూతురూ దూరమయ్యేసరికి కుంగిపోయారు. దాన్నుంచి బయటపడటానికి ధ్యాసను వంటపైకి మళ్లించిన ఆమె. పొరుగు రాష్ట్రాల్లో తెలుగు రుచులను పరిచయం చేశారు. ప్రముఖ హోటళ్లతో కలిసి పనిచేశారు. సుమిత్ర కలపటపు ప్రయాణం గూర్చి తెలుసుకుందాం...

పదేళ్ల వయసు నుంచే వంటలు చేయడమంటే సరదా. ఆ ఆసక్తే డిగ్రీలో హోమ్‌సైన్స్ తీసుకునేలా చేసింది. వంటల పుస్తకాలను కొని మరీ ప్రయత్నించేదాన్ని మాది విశాఖపట్నం. పెళ్లయ్యాక మావారి ప్రోత్సాహం తోడైంది. ఆయన మెరైన్ ఇంజినీర్. హాయిగా సాగుతున్న నా జీవితంలో ఆయన అనారోగ్యంతో కుదుపొచ్చింది. ఎన్ని ఆసుపత్రులు తిప్పినా సమస్యేంటో తెలియలేదు. చివరకు క్యాన్సర్‌గా తేలినా.. ఆలస్యమైపోయింది. ఇద్దరుచిన్న పిల్లలు. బాధ దిగమింగుకొని వాళ్ల భవిష్యత్తు గురించి ఆలోచించి వస్త్ర వ్యాపారం మొదలుపెట్టా. ఆదాయం బాగుంటుందని బెంగళూరుకి మారితే.. అక్కడ ఎవరూ సరిగా డబ్బులే ఇచ్చేవారు కాదు. దీంతో వ్యాపారం మాని ఉద్యోగాలెన్నో చేశా. పెద్ద సిటీ, పిల్లల చదువులు. ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నా.

**అలా అనుకునేంతలో...** చదువు పూర్తవుతూనే అమ్మాయికి ఉద్యోగం వచ్చింది. నేనూ ఇంట్లోనే పేయింగ్ గెస్ట్‌గా కొందరు అమ్మాయిల్ని చేర్చుకొని వండి పెట్టేదాన్ని. అమ్మాయికి పెళ్లైంది, అబ్బాయి నేవీ ఆఫీసర్ అయ్యాడు. అంతా బాగుంది అనుకునేంతలో అమ్మాయి న్యుమోనియాతో చనిపోయింది. ఆ బాధను తట్టుకోవడం నా వల్ల కాలేదు. దీనికితోడు బాబూ ఉద్యోగరీత్యా దగ్గరుండేవాడు కాదు. ఒంటరితనం మరింత కుంగదీసింది. అప్పుడు ఓ అమ్మాయి ' మీ వంట చాలా బాగుంటుంది. ముంబయిలో ఒకామె హోమ్ చెఫ్‌గా అతిథులకు వండిపెడుతోంది. మన దగ్గర అలాంటి వారెవరూ లేరు. మీరూ ప్రయత్నించొచ్చుగా. నలుగురి మధ్యా ఉంటే మీకూ ప్రశాంతంగా ఉంటుంది అంది. ఫేస్‌బుక్‌లో 'సుమీస్ కిచెన్' ప్రారంభించి, వారాంతాల్లో, సెలవుల్లో భోజనానికి ఆహ్వానించేదాన్ని. అయితే శాకాహారమే! 15 రకాల వంటలు చేసిపెట్టేదాన్ని. తొలిరోజుల్లో ఉద్యోగం కోసం ఇక్కడికొచ్చిన తెలుగువాళ్లు వచ్చేవారు. తర్వాత ఇతరులూ రావడం మొదలుపెట్టారు.

**మూడు వారాల ముందే...** అప్పట్లో ఫుడ్ బ్లాగర్లకు చాలా డిమాండ్ కొంతమందిని ఇంటికి ఆహ్వానించి వండిపెట్టా. నచ్చి మంచి రివ్యూలు పెట్టారు. దాంతో ఫోన్ కాల్స్ వెల్లువలా వచ్చేవి. రెండు మూడు వారాల ముందే బుకింగ్స్ నిండిపోయేవి. కొందరు వేడుకలకు ఆర్డర్లు ఇచ్చేవారు. వైజాగ్ వచ్చినపుడు ఆవకాయలూ పట్టిచ్చేదాన్ని. నా వంటలను మెచ్చి విదేశీయులను తీసుకొచ్చేవారు. వంటలన్నీ నేనే స్వయంగా చేసేదాన్ని. అచ్చం మా అమ్మలా చేశారు. ఇంటి భోజనం గుర్తొచ్చింది అంటోంటే చాలా ఆనందమేసేది. వారాంతాల కోసం ఎదురు చూసేదాన్ని. వచ్చినవాళ్లూ సాయంత్రం వరకూ గడిపి వెళ్లేవారు. అలా గుర్తింపు రావడంతో ఐటిసి సహా పలు స్టార్ హోటళ్ల ఫుడ్ ఫెస్టివల్స్ కోసం ఆహ్వానించేవి. 3-7 రోజులు నా వంటలే ఉంటాయి. టికెట్లు, వసతి సౌకర్యాలన్నీ వాళ్లే చూసుకుంటారు. ఢిల్లీ, ముంబయి.. ఇలా చాలా నగరాలే తిరిగా. తాజాగా ముంబయిలో ప్రముఖ హోటల్‌లోనూ నిర్వహించా. 2015 నుంచి హోమ్ చెఫ్‌గా నా ప్రయాణం మొదలైంది. రెస్టారెంట్స్ ఇండియా నుంచి 'బెస్ట్ హోమ్ చెఫ్' సహా ఎన్నో పురస్కారాలు అందుకున్నా దక్షిణ భారతదేశంలో ఇప్పుడు నాకు 61 ఏళ్లు అయినా ఇంకా ఏదో ప్రయత్నించాలన్న తపనే. మా అబ్బాయీ నీకేది చేయాలనిపించినా చేయమని ప్రోత్సహిస్తాడు. అందుకే ఇటీవలే మాస్టర్ చెఫ్ ప్రయత్నించి, ఎంపికయ్యా, ఎవరి జీవితమూ ఒకలా ఉండదు. ఒకరిపై ఆధారపడకుండా మీ కాళ్లపై మీరు నిలవండి. అదే మీ గుర్తింపు.. నేను అనుభవపూర్వకంగా తెలుసుకున్న పాఠమిది. ❑

# జుట్టుకు వంట సోడా..



ఆయా సీజన్లకు తగ్గట్లు శరీరం మెలా స్పందిస్తుందో, జుట్టు ఆరోగ్యం కూడా మారుతూ ఉంటుంది. చలి కాలంలో చుండ్రు సమస్య వేధిస్తుంది. దీన్ని దూరంగా ఉంచాలంటే కొన్ని చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు.

- చలికాలంలో మాడుపై చర్మం పొడారి, చుండ్రు ఎక్కువగా పెరగ డానికి కారణమవుతుంది. దీనివల్ల దురద, ఇన్ఫెక్షన్లూ వస్తాయి. నిర్లక్ష్యం చేస్తే శిరోజాలు రాలే ప్రమాదాన్ని ఆపలేం. అందుకే, ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి. అలాగని గాఢత ఎక్కువగా ఉన్న షాంపూల వినియోగం సమస్యను రెట్టింపు చేస్తుంది.
- వంటసోడాలో తగినన్ని నీళ్లు కలిపి మాడుకి రాసి అయిదు నిమిషాలుంచాలి. ఆ తర్వాత మృదువుగా చేతులతో రుద్దుతూ గోరువెచ్చని నీటితో శుభ్రపరిస్తే మృతకణాలు దూరమవుతాయి. చుండ్రు సమస్య వదిలిపోవడంతో దురద, శిరోజాలు రాలడం వంటివాటికీ చెక్ పెట్టొచ్చు.
- తలస్నానానికి ముందు తాజా కలబంద గుజ్జును మాడు నుంచి చివర్ల వరకే రాసి అరగంట ఆరనివ్వాలి. తరువాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండు సార్లైనా చేస్తే.. చుండ్రు దూరమవుతుంది. రక్తప్రసరణ బాగా జరిగి జుట్టు రాలడాన్ని అరికడుతుంది. కలబంద గుజ్జులోని యాంటీ ఫంగల్ గుణాలు పొడారడం, దురద వంటివన్నీ దూరం చేస్తాయి.
- తలస్నానానికి పది నిమిషాల ముందు నిమ్మరసాన్ని రాసి తర్వాత శుభ్రపరిస్తే చాలు. ఇందులోని ఎసిడిటీ మాడుపై పిహెచ్ స్థాయులను సమన్వయం చేస్తుంది. చుండ్రు పోవడానికి దోహదపడుతుంది.
- పెరుగును తలకు పట్టించి అరగంట ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉన్న షాంపుతో తలస్నానం చేస్తే చాలు. పెరుగులోని లాక్టిక్ యాసిడ్ చుండ్రును తరిమికొడుతుంది. జుట్టుకు మాయిశ్చరైజర్‌లా పనిచేసి మృదుత్వాన్నిస్తుంది. ❑

# వెచ్చని ఫ్యాషన్



వాతావరణం చల్లగా ఉంటే వెచ్చదనం కోసం ఏ జర్కినో, స్వెట్టరో వేసుకుంటాం. చేతులకీ, కాళ్లకీ గ్లౌజులు ధరిస్తాం. మరి ఇవి సాధాసీదాగా ఉంటే ఎలా? అందుకే చల్లని వాతావరణంలో వెచ్చగా, ఫ్యాషన్‌గా ఉండాలంటే ఈ నయా క్రోషెట్ షూలు, బ్యాగులు ట్రై చేయాల్సిందే. మన అభిరుచులకి దగ్గట్టుగా, ఫ్యాషన్ ప్రియులు మెచ్చేట్టుగా చేతులతో తయారు చేశారు వీటిని. వివిధ రంగులు, డిజైన్లతో వీటిని తయారు చేస్తున్నారు. భలే అందంగా ఉన్నాయి కదూ.. మీరూ ఓ లుక్ వేసేయండి మరి.













# బ్లూ టీ తాగితే అందం, ఆరోగ్యం..



చాలా మందికి పొద్దున లేవగానే టీ తాగనిదే రోజు గడవదు. గ్రీన్ టీ, జింజర్ టీ, బ్లాక్‌టీ, మసాలా టీ వంటి ఎన్నో వెరైటీలు ఇప్పుడు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు ఈ మధ్య కాలంలో బాగా ట్రెండ్ అవుతున్నటీ బ్లూ టీ.అపరాజిత పూలతో ఈ టీని తయారు చేస్తారు.


❖ బ్లూ టీనే బటర్‌ఫ్లై పీ ఫ్లవర్ టీ, శంఖు పువ్వు అని కూడా పిలుస్తారు. ఇది నీలం రంగులో ఉంటుంది.
❖ బ్లూ బటర్ ఫ్లై పీ ఫ్లవర్స్‌ను నీటిలో మరిగించి ఈ హెర్బల్ టిని ప్రిపేర్ చేస్తారు.
❖ .ఇందులోని ఆంథోసైనిన్ సమృద్ధిగా ఉండటం వల్ల ఈ టీ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.
❖ యాంటీ మాక్సిడెంట్లు బ్లూ టీలో ఎక్కువగా ఉంటాయి. ప్రతిరోజూ ఈ టీని తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
❖ బ్లూ టీ తాగడం వలన వాంతులు, వికారం నుంచి ఉపశమనం పొందవచ్చు.
❖. బ్లూ టీలో ఉంటే యాంటీ గ్లైసటీన్‌ప్రార్టీస్ వలన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ముడతలు రాకుండా యవ్వనంగా కనిపిస్తారు.
❖ బ్లూ టీలో ఆంథోసైనిన్ కారణంగా జుట్టు రాలడం సమస్య తగ్గుతుంది.
❖. షుగర్ పేషెంట్స్ రెగ్యులర్ టీ కాకుండా బ్లూ తాగితే మంచిదని డాక్టర్లు సూచిస్తున్నారు.
❖ అలసట, చికాకుగా ఉన్నప్పుడు ఈ బ్లూ టీ తాగితే వెంటనే ఉపశమనం లభిస్తుంది.
❖ బ్లూ టీలో కెఫిన్ ఉండదు. కాబట్టి రోజుకు రెండుసార్లు అయినా హ్యాపీగా ఈ టీని తీసుకోవచ్చు. ❖. ఈ టీ బరువు తగ్గడానికి సహాయపడుతుందని అధ్యయానాల్లో తేలింది. ❖డిప్రెషన్, యాంక్సైటీగా అనిపించినప్పుడు బ్లూ టీ ఓ కప్పు తాగితే వెంటనే మూడ్ ఛేంజ్ అయ్యి యాక్టివ్ అవుతారట. ❑

## చెలి చిట్కా



ఇంగువను శుభ్రమైన వస్త్రంలో మూటకట్టి.. వడియాల డబ్బాలో వేయాలి. ఇలా చేస్తే వేయించినప్పుడు అవి మంచి వాసన వస్తాయి.

# జీవనశైలి, ఆలోచనలు మార్చుకోండి..



**ప్రశ్న** : నాకు చిన్న వయస్సులోనే వృద్ధాప్యం ఛాయలు కనిపిస్తున్నాయి. 35 ఏళ్ళ వయస్సులోనే 65 ఏళ్ళ వృద్ధురాలిలాగా కనిపిస్తున్నాను. ఐదు అడుగుల రెండు అంగుళాలు ఉన్నా నేను 80 కిలోల బరువు ఉన్నాను. ఒక కిలో మీటరు దూరం నడిచినా, ఒక అంతస్తు మెట్లు ఎక్కినా ఆయాసం వస్తుంది. తినక పోతే నీరసం, తింటే అజీర్తి అన్నట్టుగా ఉంటుంది. గ్యాస్ట్రిక్ ట్రబుల్ బాధిస్తోంది. ఒక్కోసారి పడుకున్నప్పుడు ఊపిరి అడని పరిస్థితి వస్తుంది నెల రోజుల నుంచి ఎడమ చేయి, ఎడమకాలు సచ్చుపడినట్టు అనిపిస్తోంది. చేయి పూర్తిగా పైకి లేపలేకపోతున్నాను. డాక్టరుకు చూపిస్తే అన్ని పరీక్షలు చేసి శారీరక సమస్యలు ఏవీ లేవని చెప్పారు. థైరాయిడ్ సమస్య కూడ లేదన్నరు. శరీర బరువు, మానసిక ఒత్తిడి తగ్గించుకోమని సలహా ఇచ్చారు. నడిస్తే ఆయాసం వస్తోంది. చిన్న చిన్న వ్యాయామాలు కూడా చేయలేక పోతున్నాను. డైటింగ్ చేద్దామంటే మరింత నీరసంగా ఉంటోంది. ఈ పరిస్థితిలో బరువు తగ్గడం ఎలాగో అర్థం కావడం లేదు. ఇక నా జీవితమే సమస్యల వలయం కుటుంబ వ్యక్తిగత, ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒత్తిడి ఎలా తగ్గించుకోవాలో అర్థం కావడం లేదు. నాకు 18 ఏళ్ళ వయస్సులోనే పెళ్లయింది. రెండేళ్ల తరువాత ఒక బాబు పుట్టాడు. మావారికి మరొక ఆమెతో వివాహేతర సంబంధం ఉండేది నేను మొదట్లో గొడవపడినా తరువాత సర్దుకున్నాను. అయితే అటు వైపు సమస్యలు ఎక్కువ అయ్యాయి. ఆమె భర్తకు విషయం తెలిసి చాలా రాద్ధాంతం చేశారు. ఏమయ్యిందో తెలియదుకాని మావారు హఠాత్తుగా ఆత్మహత్య చేసుకున్నారు. ఇద్దరం బాబుతో కలిసి సినిమాకు వెళ్ళాము మధ్యలో ఆయన లేచి బయటికి వెళ్ళి టీ తాగి వస్తానని చెప్పి వెళ్ళారు. ఎంతసేపైనా రాకపోయే సరికి ఇంటికి వెళ్ళిపోయి ఉంటారని భావించాను. సినిమా పూర్తికాగానే బయటికివచ్చి చూశాను. ఆయన కనిపించకపోవడంతో ఆటోలో ఇంటికి చేరుకున్నాను. బయటి తాళంతీసి లోపల గొంల్లెం పెట్టి ఉంది. మావారి వద్దకూడా తాళం చేయి ఉంటుంది, కాబట్టి తాళం తీసుకుని లోపల గడిపెట్టుకుని పడుకున్నారని భావించి తలుపు తట్టాను ఎంతకూ తీయకపోయేసరికి బెడ్‌రూం వైపు వెళ్ళి కిటికీ సదులో చూశాను. ఆయన ఉరివేసుకుని చనిపోయారు గుండెలు అవిసేల ఏడుస్తూ ఇరుగు పొరుగు వారి సాయంతో తలుపు బద్దలు కొట్టిలోనికి వెళ్ళాను తరువాత బతుకు తెరువు కోసం ఒక షాపులో సేల్స్‌గర్ల్‌గా చేరాను. అక్కడ షాపు యజమాని నుంచి లైంగిక వేధింపు ఎదురుఅయ్యాయి. జీవనసమరంలో మరోమార్గం లేక లొంగిపోయాను. ఆయన సాయంతో నా కడుకుని మంచి పేరున్న స్కూల్లో చదివిస్తున్నాను. మూడు నెలల క్రితం తనతో పాటు పదవతరగతి చదువుతున్న అమ్మాయితో పాటు ఎక్కడికో వెళ్ళిపోయాడు. పోలీసులు వెదికి పట్టుకొచ్చారు కౌన్సెలింగ్ చేసి ఇద్దరిని విడదీశారు. అయినా మావాడు చదువుమానేసి ఆ అమ్మాయే లోకంగా ఉన్నాడు. ఈ పరిస్థితులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదు. దీంతో మనసు మరింత ఒత్తిడికి లోనవుతున్నది. ఆత్మహత్య చేసుకుంటే కొడుకు అనాథ అవుతాడన్న భయంతో బతుకుతున్నాను నాకు సరైన మార్గదర్శనం చేయండి.

- ఒక సోదరి, నెల్లూరు.



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**జవాబు:** అమ్మా! మీ సమస్యను మానవీయ కోణంలో అర్థం చేసుకున్నాను. జీవితం సముద్ర ప్రయాణం లాంటిది ఎన్నో ఆటుపోట్లు ఎదురవుతుంటాయి. అయితే ఆత్మవిశ్వాసం, జీవన నైపుణ్యాలతో అన్నింటిని అధిగమించాలి. మీరు శారీరకంగా బాధపడటానికి కారణం అధిక బరువు, అధిక బరువుకు మూలం జీవనశైలి మానసిక ఒత్తిడి రోజంతా మీరు షాపులో పనిచేయడం వల్ల సరైన వ్యాయామం ఉండదు. పైగా ఒత్తిడి పెరుగుతుంది. దీనికి తోడు భర్తలేక పోవడం, మనసు చంపుకుని వ్యవహరించవలసిరావడం వల్ల మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఒత్తిడి, డిప్రెషన్ ఉన్నవారు కొందరు బరువు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఒత్తిడి వల్ల కొందరు అధికంగా ఆహారం తీసుకుంటుంటారు. మీకున్న ఆయాసం గ్యాస్టిక్‌ట్రబుల్ చేయి, కాలు సమస్యకు అధిక బరువు ఒత్తిడి మూలం ఇక మీ అబ్బాయి ప్రవర్తన వల్ల మరింత కృంగు బాటుకు గురయ్యారు. ఈ పరిస్థితులను పూర్తి అర్థం చేసుకుని, కారణాలు పరిష్కార మార్గాలను అన్వేషించండి. చాల సులభంగా బయటపడుతారు. మొదట మీ అబ్బాయికి కౌన్సెలింగ్ చేయించి అతనిలో పరివర్తన తీసుకుని రావడానికి ప్రయత్నం చేయండి. ఒకసారి న్యూరాలజిస్టును సంప్రదించి నాడీ సంబంధ సమస్యలు ఉన్నాయోమో తెలుసుకోండి. ప్రతి రోజు కనీసం అర్థగంట అయినా వ్యాయామం చేయండి. మొదటలో కొంత కష్టంగా ఉంటుంది. నెమ్మది నెమ్మదిగా అలవాటు చేసుకోండి. న్యూట్రిషినస్టు సలహామేరకు ఆహార అలవాట్లు మార్చుకోండి సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ చేయించుకోండి. మీ వ్యక్తిగత విషయాలను విశ్లేషించి నచ్చిన నిర్ణయం తీసుకోండి రోజు చక్కగా ఆలోచించడం అంటే వాస్తవికంగా ఆలోచించడం అలవాటు చేసుకోండి. ధ్యానం చేయడం వల్ల కూడ మంచి ప్రయోజనం ఉంటుంది. మొత్తం మీద జీవనశైలి ఆలోచనలను మార్చుకోండి. అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి. ❑

వ్యథ

# ముగ్గులకు ఆహ్వానం



ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది... **సూచనలు**

☛ మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి. ☛ పేపర్‌కు ఒకవైపు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి. ☛ ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గులు కలర్‌తోపాటు క్వాలిటీ కూడా బాగా వుండాలి.. ☛ ముగ్గులతో పాటు మీ పాస్‌ఫోటోలను పంపాలి. ☛ మీ అడ్రసును స్పష్టంగా రాయాలి. ☛ ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులను కాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.. ☛ కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును. గతంలో పంపించిన ముగ్గులను మళ్లీమళ్లీ పంపవద్దు.

**మా చిరునామా: మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.**

**మెయిల్ : cheli@vaartha.com**

# ఓం శ్రీ సాయి హనుమాన్

ఆధ్యాత్మికం



అది ఏప్రిల్ 1, 1918, సోమవారం, రంగ పంచమి పండుగ దినం, అటు షిరిడీలోను, ఇటు విల్లీపార్లేలోను పూజలు, అదే విశేషం. ఎందుకంటే సాయిబాబా తన తత్వాన్ని గ్రహించిన భక్తులనుఎంతగానో ప్రోత్సహిస్తాడు. నీవు నడిచే మార్గమే సరైనది అని తెలియ చేస్తాడు. ఆ భక్తులకు ప్రత్యేక్షంగా గాని, పరోక్షంగా గాని సాయితెలిపిన ఆమెదం, అందరకూ అనుసరణీయమే. శ్రీ నారాయణ మహాదేవ్ తోసర్ విల్లీపార్లే నివాసి. బాల్యము నుండి ఆధ్యాత్మిక తృష్ణ కలిగిన వ్యక్తి. 1910లో దాసగణు హరికథలను విన్న తోసర్‌కు సాయి గొప్పదనం తెలిసింది. 'సాయి జీవించే ఉన్నారా?' అని ప్రశించాడు తోసర్. అవును అన్నాడు దాసగణు. 5 రోజుల తర్వాత షిరిడీకి వెళ్ళి సాయిని దర్శించాడు. 1895లోనే ఆయన మెదటిసారిగా తన గురువును స్వప్నంలో దర్శించాడు. తనను గురు మార్గంలో ప్రభావితం చేసింది సాయిబాబాయేనని తెలుసుకున్నాడు. అటు తరువాత 6 నెలల్లో తొమ్మిది సార్లు షిరిడీకి వెళ్ళాడాయన. ఆయనే స్వయంగా సాయిబాబా తనకు ఎంతగా ఆధ్యాత్మిక పురోగతిని కల్పించాడో మాటలలో తెలుపలేనన్నాడు. సమస్త జీవులలోని తేడాలన్నీ మిధ్యయే అని, వాటిలో అంతర్లీనంగా ఉండే సత్యాన్ని గ్రహిస్తే, అంతా ఒకటిగానే ఉంటుందని సాయి ఆయనకు బోధించలేదు కాని తెలియచేశారు. అంతా ఏకమే అని సాయి ద్వారా గ్రహించాడు. ఆయన మొదటి నుండి హనుమంతుని భక్తుడు. 1918 విల్లీపార్లేలో ఎంతో ఖర్చుపెట్టి పెద్ద మందిరం కటించి అందులో హనుమతుని ప్రతిష్టించాడు. హనుమాన్ విగ్రహానికి పైన 'శ్రీ' అని, ఎడమ వైపు 'శ్రీ సాయి' అని, కుడి వైపు 'హను మాన్' అని చెక్కించాడు. అక్కడ వీలీఈ్ల పార్లేలో విగ్రహ ప్రతిష్ఠ జరుగు తుండ గా, అదే సమ యంలో షిరిడీలో సామయి తన స్వహ స్తాలతో మిఠాయిలు, బర్ఫీలు పంచిె ఎట్టారు. అంతేకాక ద్వాం ్కామాయి మసీదులో సత్య నారాయణ పూజ కూడా వజే అను బ్రహ్మణు నిచే చేయిం చారు. 25 రూపా యలు వజేకు ఇవ్వమని అదేశిం చారు సాయి. ఆ మందిరమే 'శ్రీ సాయి హనుమాన్' మ ందిరమైంది. హనుమలో సాం యిని దర్శించటం ఏకత్వానికి గుర్తు అటులనే మనమూ గుర్తింతుము గాక !

- యం.పి.సాయినాథ్




# ప్రొటీస్ గడ్డపై గెలవడం అంత సులువేమీ కాదు!

## టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా గడ్డమీద టెస్టు సిరీస్ గెలవడం అంత సులువేమీ కాదని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ అన్నాడు. సఫారీ పిచ్‌లపై బ్యాటింగ్‌చేయడం భారత బ్యాటర్లకు సవాలుతో కూడుకున్నదని అన్నాడు. ఐసిసిర్యాంకింగ్స్‌లో టెస్టు, వన్డే, టి20 ఇలా మూడు ఫార్మాట్లలో నంబర్‌వన్‌గా కొనసాగుతున్న టీమిండియా ఇప్పటివరకూ దక్షిణాఫ్రికాతో ఒక్క టెస్టు సిరీస్‌కూడా గెలవలేదు. పటిష్టమైన జట్టుగా పేరొందిన భారత్ ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్‌లో రెండుసార్లువరుసగా ఫైనల్ చేరినప్పటికీ ప్రొటీస్ గడ్డమీద జెండా పాతలేకపోతోంది. అయితే తాజా పర్యటననేపథ్యంలో ఆ అపవాదు తొలగించాలని రోహిత్‌సేన పట్టుదలగా ఉంది. దక్షిణాఫ్రికా టూర్‌లోతాము ప్రతి ఒక్క ఆటగాడు ఒకే రీతిలో ఆడాలని తాము కోరుకోవడంలేదన్న ద్రవిడ్ ప్రతి ఒకనకరికోసం ప్రత్యేకప్రణాళికలు సిద్ధంచేస్తున్నట్లు తెలిపాడు. ముఖ్యంగా యువ ఆటగాళ్లు ఒత్తిడికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఆడేలా చూడటమే లక్ష్యమని అన్నాడు. అలాంటప్పుడే వారినుంచి మానయచ్ విన్నింగ్స్ రావాలని ఆకాంక్షిసానతమన్నాడు. కాగా ఈనెల 10ఉంచి ప్రారంభం అవుతున్న దక్షిణాఫ్రికా టైర్‌లో టీమిండియా తొలుత టి20, వనేనడ సిరీస్‌లు ఆడుతుంది. ఆ తర్వాత 26వ తేదీనుంచిసెంచూరియన్, కేప్‌టౌన్ వేదికగా రెండు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌లో పాల్గొంటుంది.


# ఐసిసి ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపిన బిష్ణోయ్




**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి విడుదలచేసిన టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా యువబౌలర్ రవిబిష్ణోయ్ సతానత చాటాడు. ఆస్ట్రేలియాతోజరిగిన ఐదు మానయచ్‌ల సిరీస్‌ను 4-1తో సొంతంచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో తొమ్మిది వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్‌దిసిరీస్‌గా బిష్ణోయ్‌నిలిచి ఏకంగా టి20 బౌలర్ల ర్యాంకింగ్‌లో అగ్రస్థానానికి చేరాడు. గతవారం 664 పాయింట్లతో ఐదోస్థానంలో ఉన్న బిష్ణోయ్ ఐదు మ్యాచ్‌ల్లో సత్తాచాటి ఏకంగా టాప్‌లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం బిష్ణోయ్‌ఖాతాలో 699 పాయింట్లు ఉన్నాయి. ఆ తర్వాతరషీద్‌ఖాన్ 6982 పాయింట్లతో రెండోస్థానంలో ఉన్నాడు. 679 పాయింట్లతో వనిందు హసరంగ ఆదిల్‌రషీద్ సంయుక్తంగా మూడో ప్లేస్‌లో ఉన్నారు. ఇక టి20 బౌలర్ల రానయంకింగ్స్‌లో భారత్‌నుంచి టాప్ పదిలో ఉన్న ఏకైక బౌలర్ బిష్ణోయ్ కావడం గమనార్హం. అక్షర్‌పటేల్ 11వ స్థానంలో ఉన్నాడు. ఇక టి20 బ్యాటర్ల పరంగాచూస్తే టీమిండియా టి20 కెప్టెన్ సూర్యకుమార్‌యాదవ్ అగ్రస్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం 855 పాయింట్లతో టాప్‌వన్ ప్లేస్‌లో ఉన్నాడు. తర్వాత స్థానంలో మహ్మద్‌రిజ్వాన్ ఉన్నాడు. ఆతడి ఖాతాలో 787 పాయింట్లు ఉన్నాయి. తర్వాత ఎయిడెన్ మార్క్రమ్(756), బాబర్ ఆజమ్ 734లు ఉన్నారు. ఇక భారత్‌ఋంచి టాప్ పదిలో రుతురాజ్ గైక్వాడ్ 688 పాయింట్లతో ఏడోస్థానంలో నిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో షకీబ్ అల్ హసన్ అగ్రస్థానంలో ఉంటే టీమిండియా ప్లేయర్ హార్థిక్ పాండ్యా మూడోస్థానంలో ఉన్నాడు. ఇక జట్ల ర్యాంకింగ్ విషయానికి వస్తే 265 రేటింగ్ పాయింట్లతో టీమిండియా అంతర్జాతీయ టి20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉంది. రెండోస్థానంలో ఇంగ్లండ్ 259 పాయింట్లతో ఉంది.

# బంగ్లాబ్యాటర్ ముష్ఫికర్ చెత్తరికార్డు!

**మీర్పూర్:** బంగ్లాదేశ్ వికెట్‌కీపర్ బ్యాటర్ ముష్ఫికర్ రహీమ్ చెత్తరికార్డు సాధించాడు. కివీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో అనూహ్యరీతిలో ఔట్ అయిన రహీమ్ బానయటింగ్‌చేస్తున్న సమయంలో డిఫెన్స్ ఆడిన బంతి వికెట్లమీదకు రావడంతో చేతితో ముష్ఫికర్ వెంటనే అడ్డుకున్నాడు. దీనితో అంపైర్లు అబ్‌స్ట్రక్టింగ్‌ద ఫీల్డ్‌ప్రకారం ఔట్‌గాప్రకటించారు. దీనితో ఆతడు నిరాశతో పెవిలియన్ చేరాడు. తొలిటెస్టులో విజయం సాధించిన బంగ్లాజట్టు మీర్పూర్ వేదికగా కివీస్‌తో రెండో టెస్టులో తలపడుతోంది. బంగ్లా తొలి ఇన్నింగ్స్ సందర్భంగా 41వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. కైల్ జేమిసన్ బౌలింగ్‌లోముష్ఫికర్ రహీమ్ డిఫెన్స్ ఆడిన బంతి బౌన్స్ అయి వికెట్లమీదకు దూసుకొచ్చింది. దీనితో వికెట్లను తాకుతుందనే భయంతో ముష్ఫికర్ ఆబాల్‌ను చేత్తో పక్కకు నెట్టేసాడు.బంతిని అడ్డుకున్నాడనే కారణంతో న్యూజిలాండ్‌ప్లేయర్లు ఔట్‌కోసం అప్పీలుచేసారు. కివీస్ అప్పీలుపై సంప్రదింపులు జరిపిన ఆన్‌ఫీల్డ్ అంపైర్లు థర్డ్ అంపైర్‌కు నివేదించారు. రీప్లేలో బంతినిముష్ఫికర్ రహీమ్ ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకున్నట్లు తేలడంతో అబ్‌స్ట్రక్టింగ్‌ద ఫీల్డ్ నిబంధన కింద రహీమ్‌ను ఔట్ అయినట్లుప్రకటించారు. దీనితో 35పరుగులు చేసిన రహీమ్ నిరాశతో పెవిలియన్‌కు చేరాడు. 18 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉంది క్రికెట్‌రూల్స్ పూర్తిగా తెలిసిన ఆటగాడు ఇలా ఔట్‌కావడంపై నెటిజన్లు చెడుగుడు ఆడేస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకూ పదిమంది ఆటగాళ్లు ఈ రకంగా ఔట్ కాగా 11వ ప్లేయర్‌గా రహీమ్‌చేరాడు. ఈజాబితాలో భారత మాజీఆటగాడు మొహిందర్ అమర్‌నాథ్‌కూడా ఉన్నాడు. ముష్ఫికర్ బంగ్లాతరఫున ఇప్పటివరకూ 37 టెస్టుమ్యాచ్‌లు ఆడాడు. 265 వన్డేలు, 102 టి20లు ఆడిన అనుభవం ఆతడి సొంతం.




# పాండ్యా బాటలోనే మహ్మద్‌షమీ

## టైటాన్స్ మరో షాక్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2024సీజన్ సమీపిస్తుండటంతో గుజరాత్ టైటాన్స్‌కు మరో షాక్ తగిలింది. జట్టు కెప్టెన్ హార్ధిక్ పాండ్యా జట్టును వీడి తన పాత ఫ్రాంచైజీ ముంబయి ఇండియన్స్‌లోకి వెళ్లిన సంగతి తెలిసిందే. క్యాష్‌డీల్‌ట్రేడింగ్ ద్వారా పాండ్యాను ముంబయి ఇండియన్స్ తమ జట్టులోకి తెచ్చుకుంది. హార్ధిక్ పాండ్యా కాంట్రాక్టు ధర రూ.15 కోట్లతోపాటు భారీ మొత్తంలో బదలీఫీజును కూడా గుజరాత్ టైటాన్స్‌కు చెల్లించి ట్రేడ్‌చేసింది. అయితే స్టార్‌పేసర్ మహ్మద్‌షమీ కూడా హార్ధిక్ బాటలోనే వెళుతుండటంతో టైటాన్స్‌కు మళ్లీ షాక్ తగిలింది. షమీని ట్రేడింగ్ చేసానతమని ఒకఫ్రాంచైజీ కోరిందని టైటాన్స్ సిఇఒ కల్నల్ అర్విందర్‌సింగ్ తెలిపారు. అయితే టైటాన్స్ మేనేజ్‌మెంట్‌ను కాకుండా సపోర్టింగ్ స్టాఫ్‌ను కలిసారన్నాడు. బిసిసిఐ,ఐపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని అన్నాడు. అయితే మహ్మద్ షమీ ఆసక్తితోనే ఆ ఫ్రాంచైజీ సంప్రదించిందని ప్రచారం. ఆ ఫ్రాంచైజీ ఆర్సీబీ అయి ఉంటుందని ఫానయన్స్ చెపుతున్నారు. రిటెన్షన్‌ప్రక్రియ ముగిసిని ట్రేడింగ్‌కు 12వరకూ ఛాన్స్ ఇచ్చారు. దీనితో పక్కజట్లలోని ఆటగాళ్లకు ఫ్రాంచైజీలు గ్యాలం వేస్తున్నాయి. ఈనెల 19న ఐపిఎల్ మినీ వేలం జరుగనున్నది.

# లియోనల్ మెస్సీకి టైమ్స్ అవార్డు!




**బుడాపెస్ట్:** అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ మరో అరుదైన గౌరవం సాధించాడు. టైమ్ మ్యాగజైన్ అథ్లెట్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికయ్యాడు. మెస్సీ ఈ ఏడాది జులైలో మియామి క్లబ్‌లో చేరాడు. మొఇత్తం 14 గేమ్స్ ఆడి 11 గోల్స్‌కొట్టి జట్టును తొలిసారి లీగ్ విజేతగా నిలిపాడు. గతంలో అసాధ్యంగా కనిపించినవాటిని ఈఏడాది మెస్సీ సుసాధ్యం చేసాడు. ఆతడు ఇంటర్ మియామి జట్టుకు సంతకంచేసి అమెరికాను ఏకంగా సాకర్‌దేశంగా మార్చేశాడని టైమ్స్ పత్రిక ప్రశంసించింది.మెస్సీ రాకతో ఎంఎల్ఎస్ టోర్నీ వీక్షకుల సంఖ్య భారీగాపెరిగిందని టైమ్ వెల్లడించింది. టికెట్‌ధరలు, విక్రయాలు కూడా బాగాపెరిగాయని వివరించింది. టైమ్‌నుంచి గతంలో ఈ అవార్డు అందుకున్న మైకెల్ ఫెల్ప్స్ (స్విమ్మింగ్), సిమోన్ బైల్స్(జిమ్నాస్టిక్స్) వంటి వారి సరసన మెస్సీచేరాడు. ప్యారిస్ సెయింట్ జర్మన్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహించిన మెస్సీ కాంట్రాక్టు ముగియగానే తన పుట్టిల్లు వంటి బార్సిలోనా క్లబ్‌లో తిరిగి చేరాలనుకున్నాడు. కానీ మియామీ లేదా సౌదీ లీగ్‌లో ఆడాలనిభావించాడు. ఈనేపథ్యంలోనే 20 మిలియన్ డాలర్లకు మియామి ఒప్పందం చేసుకుంది. ఎనిమిదోసారి బాలన్ డి ఓర్ అవార్డును మెస్సీ సాధించాడు. ఈ అవార్డుపొందినవారిలో క్రిస్టియానో రొనాల్డో ఐదుసార్లు పొందిన రికార్డు ఆతనిపేరిట ఉంది.

# దక్షిణాఫ్రికా టూర్‌కు దీపక్‌చాహార్ దూరం!

**ముంబయి:** గాయంతో చాలారోజులు గ్రౌండ్‌కు దూరం అయిన టీమిండియా బౌలర్ దీపక్ చాహార్ ఆస్ట్రేలియాతో జరిగిన టి20 సిరీస్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. ఈనరకమంలోనే పదినుంచి దక్షిణాఫ్రికాతోజరిగే వన్డే, టి20 సిరీస్‌లకు కూడా ఎంపికయ్యాడు. నాలుగో టి20 ఆడిన చాహార్ ఆసీస్‌తో ఐదో టి20కి మెడికల్ ఎమర్జన్సీ కారణంగా ఇంటికి వెళ్లిపోయాడు. దీపక్ చాహార్ తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రికి వెళ్లాల్సి వచినచంది. అయితే ట్రటీస్‌తో టి20, వన్డేసిరీస్‌లు ఆడేందుకు మొదటి విడతలో భారత ఆటగాళ్లు దక్షిణాఫ్రికాకువెళ్లారు.

కానీ దీపక్ చాహార్ మాత్రం విమానం ఎకనకలేదు. దీనితో ఆతడు ఈపర్యటనకు అందుబాటులో ఉండకపోవచ్చన్న ప్రచారం పెరిగింది. చాహార్ తండ్రి లోకేంద్రసింగ్ బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురికాగా ప్రస్తుతం యుపిలోని ఆలీఘర్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. తన తండ్రి ఆరోగ్యం విషమించడంతోనే తాను జట్టును వదిలి ఆసుపత్రికి వెళ్లినట్లు దీపక్ చాహార్ వెల్లడించాడు. సరైన సమయానికి ఆసుపత్రిలో చేర్చామని, పరిస్థితి ప్రమాదకరంగా మారేదన్నారు. నాన్న ఆరోగ్యం లేనందువల్ల మనసుపెట్టి ఆడలేనని అందుకే జట్టును వదిలి వచ్చేసానని అన్నాడు. నాన్న ఆసుపత్రినుంచి బయటపడ్డాకనే దక్షిణాఫ్రికాకువెళతానని, ఇప్పటికే హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్, సెలక్టర్లతో మాట్లాడానని చెప్పాడు.

# ఫోర్బ్స్ జాబితాలో నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ మహిళలకు సముచిత స్థానం అందిస్తుందని నిర్మలా సీతారామన్ ప్రయాణం నిరూపిస్తోంది. ఈ క్రమంలో ఆమె డిఫెన్స్, ఫైనాన్స్ శాఖలను నడిపి రికార్డు సృష్టించారు. ఈ క్రమంలోనే తాజాగా ఫోర్బ్స్ విడుదల చేసిన శక్తివంతమైన మహిళల జాబితా 2023లో ప్రపంచ వ్యాప్తంగా 100 మందిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చోటు దక్కించుకున్నారు. ఈ యేడాది ఆమె 32వ స్థానంలో నిలిచారు. ఈ జాబితాలో రాజకీయాలు, వ్యాపారం, ఆర్థికం, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ సహా వివిధ రంగాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళలు ఉన్నారు. రాజకీయాలు, విధానాల్లో చేసిన కృషికి 64యేళ్ల నిర్మలా సీతారామన్ ఫోర్బ్స్ జాబితాలో నిలిచారు. ఫోర్బ్స్‌లో తమదైన ముద్రవేసిన ఇతర ప్రముఖ భారతీయ మహిళల్లో టెక్‌కి చెందిన రోష్నీ నాదర్ 60వ స్థానంలో, సోమ మండల్ 70వ స్థానంలో, కిరణ్ మజుందార్ షా 70వ స్థానంలో ఉన్నారు. ఈ సంవత్సరం ఫోర్బ్స్ జాబితా ప్రధానంగా ఉక్రెయిన్, గాజా వంటి సంఘర్షణ ప్రాంతాల్లో బాలికలకు విద్య, వారి హక్కులు, భద్రత, ఆరోగ్య రక్షణ, లింగ ఆధారిత హింస, వాతావరణ విధానం కోసం జరుగుతున్న ప్రపంచ యుద్ధంపై దృష్టి పెట్టింది. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్ 2023లో అగ్రస్థానంలో ఉన్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంట్ క్రిస్టీన్ లగార్డ్ రెండో స్థానంలో ఉన్నారు. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మూడో స్థానంలో ఉండగా, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ తర్వాతి స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో టేలర్ స్విఫ్ట్ 5వ స్థానంలో నిలిచింది. భారత్‌లో తొలి, పూర్తిస్థాయి ఆర్థిక మంత్రి అయిన నిర్మలా సీతారామన్, రాజకీయాల్లోకి రాక ముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్, బిబిసి వరల్డ్ సర్వీస్‌లలో కీలక పదవులు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆర్థిక శాఖతో పాటు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిగా కూడా వ్యవహరిస్తున్నారు. జాతీయ మహిళా కమిషన్‌లో సభ్యురాలిగా ఉన్నారు.



# వాణిజ్యం

# ఐఫోన్ల తయారీకి ఫాక్స్‌కాన్ గుడ్‌బై

**వాషింగ్టన్, డిసెంబరు 6:** ప్రపంచ దిగ్గజ సంస్థ ఆపిల్ తన ఐఫోన్ ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని చైనా నుంచి ఇండియాకు మార్చిన విషయం విదితమే. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో ఇండియా వేగంగా అభివృద్ధి చెందుతోంది. దాంతో చైనా తర్వాత ఇతర దేశాల్లో పెట్టుబడి పెట్టాలనుకుంటున్న గ్లోబల్ కంపెనీలకు భారత్ ఆకర్షణీయంగా కనిపిస్తోంది. అందువల్లే ఆపిల్ సంస్థ దేశంలోని చెన్నైలో తైవాన్ కంపెనీ ఫాక్స్‌కాన్ ద్వారా ఐఫోన్‌లు తయారుచేస్తోంది. కానీ ప్రస్తుతం అది నిలిచి పోయింది. తైవాన్ టెక్ కంపెనీ ఫాక్స్‌కాన్ ఆపిలన ఐఫోన్లను మన దేశంలోని చెన్నైలో తయారుచేస్తోంది. అయితే తమిళనాడులో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కంపెనీ తాత్కాలికంగా ఉత్పత్తిని నిలిపివేస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది. అక్కడి పరిస్థితులు




ఇంకా కొలిక్కి రాకపోవడంతో ఐఫోన్‌ల నిలిపివేత ఇంకా కొనసాగుతోంది. వాతావరణ పరిస్థితులు అనుకూలించాక ఉత్పత్తి తిరిగి ప్రారంభిస్తామని సంస్థ వర్గాలు తెలిపాయి. తమిళనాడు వ్యాప్తంగా మిచౌంగ్ తుపాను వల్ల కురుస్తోన్న కుండపోత వర్షాలతో చెన్నైలోని ఫాక్స్‌కాన్ ప్లాంట్ వరదల్లో మునిగిపోయింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఫాక్స్‌కాన్, పెగాట్రాన్ చెన్నై సమీపంలోని తమ ఫ్యాక్టరీల్లో ఐఫోన్ ఉత్పత్తిని నిలిపివేశాయి. నగరంలోని అనేక ప్రాంతాల్లో మోకాళ్ల లోతు నీట్లు చేరుకోవడంతో రవాణాకు తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయి. చైనా నుంచి ఐఫోన్ తయారీని మార్చాలనే క్రమంలో ఆపిల్ తన ఉత్పత్తిని 2020లో ఇండియాకు షిఫ్ట్ చేసింది. ఇప్పుడు భారతదేశం ఐఫోన్ ఉత్పత్తిలో సుమారు 7శాతం వాటాను కలిగి ఉంది. అయితే 2025 నాటికి కంపెనీ తన ఉత్పత్తిని 25శాతానికి పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ లక్ష్యాన్ని అందుకునే దిశగా కంపెనీ తన ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ప్రస్తుతం కంపెనీలో దాదాపు 35వేల ఉద్యోగులు పని చేస్తున్నారు. గడచిన రెండో త్రైమాసికంలో 25 లక్షల యూనిట్లను తయారుచేసినట్లు తెలిసింది.

# సిమ్‌కార్డుల జారీకి కొత్త రూల్స్


**ముంబై, డిసెంబరు 6:** సిమ్ కార్డుల జారీకి సంబంధించి కొత్త రూల్ అమల్లోకి రానుంది. ఇప్పటి వరకు అనుసరిస్తున్న పేపర్ ఆధారిత కెవైసి వెరిఫికేషన్ విధానాన్ని టెలికం విభాగం నిలిపివేసింది. దీని స్థానే జనవరి 1 నుంచి డిజిటల్ వెరిఫికేషన్‌ను తీసుకొస్తోంది. దీనిపట్ల ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా కంపెనీలు సంతోషం వ్యక్తంచేస్తున్నాయి. దీని వల్ల సిమ్‌కార్డుల మోసాలను కూడా అరికట్టొచ్చని కేంద్రం భావిస్తోంది. ప్రస్తుతం సిమ్ కార్డుల జారీకి ఫారం నింపాల్సి ఉంటుంది. దీనికి గుర్తింపు పత్రాలు, ఫొటోలు జతచేయాలి. కొన్ని కంపెనీలు మాత్రం ఇప్పటికే డిజిటల్ విధానాన్ని అవలంబిస్తున్నాయి. ఇకపై పూర్తి స్థాయిలో డిజిటల్‌గా మార్చనున్నారు. ఎప్పటికప్పుడు మారుతున్నకెవైసి నిబంధనల్లో భాగంగా ఈ మార్పులు చేపట్టినట్లు టెలికం విభాగం ఈ నోటిఫికేషన్‌లో తెలిపింది. 2012 నుంచి అనుసరిస్తున్న పేపర్ విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు అందులో పేర్కొంది. డాట్ తీసుకున్న తాజా నిర్ణయం వల్ల టెలికం కంపెనీలకు మేలు జరగనుంది.



పేపర్ లెస్ విధానం వల్ల కస్టమర్‌ను చేర్చుకునేందుకు ఆయా కంపెనీలకు అయ్యే ఖర్చు తగ్గుతుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఇకపై ఆయా కంపెనీలు ఇకపై పూర్తిమొబైల్ ద్వారానే ఈ ప్రక్రియను పూరినత చేయనున్నారు. అలాగే సిమ్ కార్డు మోసాలు కూడా అరికట్టొచ్చని కేంద్రం భావిస్తోంది. సిమ్ కార్డుల ద్వారా జరిగే మోసాలను అరికట్టేందుకు కేంద్రం ఇటీవల తీసుకున్న కొన్ని చర్యల్లో భాగంగా కొత్తగా ఈ డిజిటల్ విధానాన్ని తీసుకొచ్చింది.

# బిఎన్‌పిఎల్ స్టార్టప్ జెస్ట్‌మనీ క్లోజ్..

**ముంబై, డిసెంబరు 6:** గోల్డ్‌మన్ శాక్స్ మద్దతు గల ప్రముఖ ఫిన్‌టెక్ అంకుర సంస్థ జెస్ట్‌మనీ తమ కార్యకలాపాలను నిలిపివేసింది. వ్యాపారం పునరుద్ధరించడానికి చేసిన యత్నాలు ఫలించకపోవడంతో కంపెనీని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో తమ వద్ద పనిచేస్తున్న 150 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు వెల్లడించింది. మూసివేతకు సంబంధించిన ప్రక్రియలను పూర్తిచేసే వరకు కొంత మంది కంపెనీతోనే ఉండనున్నట్లు తెలిపింది. జెస్ట్‌మనీ ప్రధానంగా 'ఇప్పుడు కొనండి తర్వాత చెల్లించండి' అధారిత సంస్థ. తొలగించిన ఉద్యోగులకు డిసెంబర్ నెల వేతనం ఇస్తామని జెస్ట్‌మనీ హామీ ఇచ్చినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తి ఒకరుతెలిపారు. అలాగే కొత్త ఉద్యోగం వెతుక్కోవడంలోనూ వారికి సహాయం చేస్తామని చెప్పినట్లు




పేర్కొన్నారు. జెస్ట్‌మనీ కొనుగోలు ప్రతిపాదనను విరమించుకుంటున్నట్లు ఫోన్‌పే ప్రకటించిన విషయం విదితమే. ఈపరిణామం తర్వాత కంపెనీ ముగ్గురు సహ వ్యవస్థాపకులు రాజీనామా చేశారు. దీంతో సంస్థ కొత్త నాయకత్వ బృందాన్ని నియమించింది. అయినా మూలధన అవసరాల నిమిత్తం నిధులను సమీకరించడం కష్టంగా మారింది. దీంతో కంపెనీ మూసివేత అనివార్యమైనట్లు స్పష్టమవుతోంది.

# టాప్‌గేర్‌లో ఆటోమొబైల్ సేల్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** దేశీయ వాహన పరిశ్రమలో ఉద్గార నిబంధనలు బిఎస్4 నుంచి బిఎస్6కి మారిన నేపథ్యంలో నవంబర్‌లో చారిత్రాత్మక రిటైల్ అమ్మకాలు జరిగాయని పరిశ్రమల సంఘం ఫాడా తెలిపింది. బుధవారం ఆటోమొబైల్స్ డీలర్స్ అసోసియేషన్స్ ఫెడరేషన్ (ఫాడా) విడుదల చేసిన నివేదిక ప్రకారం, గత నెలలో మొత్తం 28.54 లక్షల వాహనాలు అమ్ముడయ్యాయి. గతేడాది కంటే అమ్మకాలు 18శాతం పెరిగాయి. 2020 మార్చిలో నమోదైన 25.69 లక్షల అమ్మకాల తర్వాత ఇదే అత్యధికం కావడం విశేషం. 'సమీక్షించిన నెలలో విక్రయాలు అత్యధికంగా ప్యాసింజర్ వాహనాల విభాగంలో కనిపించింది. దీపావళి పండుగ సమయంతో పాటు సరఫరా మెరుగ్గా ఉండడం, కొత్త మోడళ్లు మార్కెట్లో అందుబాటులోకి రావడం వల్లే అమ్మకాలు రికార్డుస్థాయిలో నమోదైనట్లు ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా పేర్కొన్నారు. ఫాడా డేటా ప్రకారం, నవంబర్‌లో మొత్తం 22.47 లక్షల ద్విచక్ర వాహనాలు, 3.6 లక్షల ప్యాసింజర్ కార్ల అమ్మకాలు నమోదయ్యాయి. దీపావళి పండుగ, గ్రామీణ మార్కెట్ సెంటిమెంట్, పెరుగుతున్న వ్యవసాయ ఆదాయం కారణంగా ద్విచక్ర వాహనాలు రికార్డు స్థాయిలో అమ్ముడయ్యాయి.



# నిఫ్టీ కొత్త రికార్డు


**ముంబై, డిసెంబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కొత్త రికార్డును అందుకున్నాయి. బెంచ్‌మార్క్ సూచి నిఫ్టీ ఏకంగా 21వేల పాయింట్ల మార్క్‌కు చేరుకుని జీవితకాల గరిష్టాన్ని నమోదుచేసింది. స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 358 పాయింట్లు లాభపడి.. నిఫ్టీ 83 పాయింట్లు పుంజుకుని, ఇదేక్రమంలో నిఫ్టీబ్యాంకు సూచి మాత్రం 178 పాయింట్ల నష్టాన్ని నమోదు చేసింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 110 పాయింట్ల లాభాన్ని నమోదు చేసింది. ప్రధానంగా ఐటి, పవర్ రంగాలకు చెందిన షేర్లు భారీగా లాభాలను నమోదు చేశాయి. ఎన్ఎస్ఇలో విప్రో, ఎల్‌టిఐఎం, ఐటిసి, ఎల్‌టి, టిసిఎస్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, యుపిఎల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బ్రిటానియా, బజాజ్‌ఫైనాన్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఏసియన్ పెయింట్స్,



అదానీ పోర్ట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిండాల్కో, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, ఒఎన్‌జిసితో పాటు మరిన్ని కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐషర్ మోటార్స్, సిప్లా, ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హీరోమోటోకార్ప్, బజాజ్ ఆటో, మారుతి సుజుకి, కోల్ ఇండియా, ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ లైఫ్, డాక్టర్ రెడ్డీస్, గ్రాసిమ్ ఇండియా, అపోలో హాస్పిటల్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్‌ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ, టైటాన్, దివీస్ ల్యాబ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# రియల్ ఎస్టేట్‌పై కేంద్రం నజర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** కేంద్రంలోని బిజెపి సర్కారు ముందు నుంచి నల్లధనం కట్టడిపై కఠినవైఖరి అనుసరిస్తూ వస్తోంది. పన్ను ఎగవేతలకు అడ్డుకట్ట వేసేందుకు వివిధ రకాలుగా ప్రయత్నిస్తోంది. అయితే ఈ తరహా కార్యకలాపాలకు స్వర్గధామంగా వెలుగొందుతున్న రియల్ ఎస్టేట్ రంగంపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమవుతోంది. రియల్ ఎస్టేట్ రంగంలో లెక్కల్లో చూపని నల్లధనం ప్రవాహాన్ని అడ్డుకునేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి ప్రకటించారు. ఇందుకోసం వివిధ కీలక చట్టాలకు ఇప్పటికే సవరణలు చేసినట్లు పార్లమెంట్‌లో లేవనెత్తిన ప్రశ్నలకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అవసరాలకు అనుగుణంగా మరింత దూకుడు పెంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ తరహా లావాదేవీల్లో నగదు చెల్లింపులను నివారించడానికి బ్యాంకింగ్ ఛానల్స్ ద్వారా



పేమెంట్స్ చేసేందుకు నిబంధనల్లో మార్పులు చేసినట్లు వెల్లడించారు. 20వేల కంటే ఎక్కువ విలువైన రసీదులను నిషేధించే విధంగా సెక్షన్ 269 ఎస్ఎస్‌ను సవరించినట్లు స్పష్టం చేశారు. పారదర్శకతను పెంచేందుకు సెక్షన్ 269టి కింద ఇదే తరహా పరిమితి విధించినట్లు తెలిపారు., పాన్ సమర్పణ, అధిక విలువ కలిగిన లావాదేవీల నివేదన తప్పనిసరి చేసినట్లు వివరించారు. బినామీ లావాదేవీలను నిషేధించడం కోసం 1989లో తీసుకొచ్చిన చట్టానికి 2016లో సవరణలు జరిపినట్లు మంత్రి గుర్తు చేశారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ విధమైన ట్రాన్సాక్షన్స్ ఎక్కువగా జరిగే అవకాశం ఉండడంతో ఆదాయపు పన్ను చట్టం 1961 నిబంధన ప్రకారం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సోదాలు, సర్వేలు నిర్వహించడంతో పాటు ఆదాయ అంచనాలు, పన్ను మరియు జరిమానా విధింపులు, అవసరమైతే విచారణ ప్రారంభించడం వంటి పద్ధతులను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.